సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సంపుటి 18 | సంచిక 244
బుధవారం | 25 జూన్ 2025 | హైదరాబాద్
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ బహుళ అమావాస్య సా.4.34 వరకు, మృగశిర ఉ.11.31 వరకు వర్జ్యం రా.7.32 నుంచి 9.04 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.31 నుంచి 12.23 వరకు

## ఉగ్రవాదంపై భారత్
# కఠిన విధానం

● 'ఆపరేషన్ సిందూర్'తో ప్రపంచానికి స్పష్టం ● పాక్‌పై దాడిలో ఇండియన్ మేడ్ ఆయుధాలు తమ ప్రభావం ● 11 ఏళ్లుగా ఆర్థిక, రక్షణ రంగాల్లో బలోపేతం ● 22 నిమిషాల్లో శత్రువులు మోకరిల్లేలా చేశాం ● మహాత్మా గాంధీ, ఆధ్యాత్మికవేత్త, సామాజిక సంస్కర్త శ్రీ నారాయణ గురు శతాబ్ది ఉత్సవాలలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగం






6 లో

## లాభాల్లో స్టాక్
# మార్కెట్‌లు



5 లో

● ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణతో మార్కెట్లలో ఉత్సాహం ● ఆటో, ఐటీ, పీఎస్‌యూ బ్యాంకింగ్ రంగాల్లో కొనుగోళ్ల సందడి ● కలిసొచ్చిన ప్రపంచ మార్కెట్ల సానుకూలం

## తక్షణమే పైలట్లను
# వెనక్కి రప్పించండి



6 లో

● ఇజ్రాయెల్‌కు ట్రంప్ వార్నింగ్ ● కాల్పుల విరమణ కుదిరినప్పటికీ ఇజ్రాయెల్-ఇరాన్‌ల పరస్పర దాడులు

ఇజ్రాయెల్- ఇరాన్ల మధ్య కొనసాగుతున్న దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 'సిందూర్'లో పనిచేస్తే
# హత్య కేసులో రక్షణ ఇవ్వాలా?

భార్య హత్య కేసులో కమాండోపై సుప్రీం ఆగ్రహం

వరకట్నం కోసం భార్యను హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో ఓ ఎన్ఎస్జీ కమాండో చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. తాను 'ఆపరేషన్ సిందూర్ 'లో పనిచేసినందుకు.. ఈ కేసులో మినహాయింపు కల్పించాలని ఆ కమాండో అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.



6 లో

## రైతుకు వెన్నుదన్నుగా
# కాంగ్రెస్



3 లో

● వ్యవసాయం అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం ● రైతుబంధు పేరుతో బిఆర్ఎస్ అరకొర డబ్బులు వేసింది, మిగిలినవన్నీ ఎత్తేసింది ● సెక్రటేరియట్ వద్ద జరిగిన సభలో డిప్యూటీ సీఎం భట్టి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఇందిరమ్మ ఇండ్లకు
# గ్రౌండింగ్

● లక్షకుపైగా ఇండ్ల గ్రౌండింగ్ ● చురుకుగా సాగుతున్న నిర్మాణ పనులు ● ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుక ఉచితం ● రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ శరవేగంగా సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇప్పటి వరకు దాదాపు 3 లక్షల ఇండ్లు మంజూరు చేయగా ఇందులో 2.37 లక్షల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను కూడా అందజేయడం జరిగిందన్నారు. 1.03 లక్షల ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని వివిధ దశల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.



2 లో

## హక్కులను హరించే
# అధికారం లేదు



2 లో

● 2021 హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో నా ఫోన్ టాప్ చేశారు ● నన్ను ఓడగొట్టాలని ప్రయత్నాలు చేశారు ● నేను ఎవ్వరితో మాట్లాడుతున్నానో తెలుసుకున్నారు ● బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు

## స్థానిక సంస్థల ఎన్నికల
# బాధ్యత మీదే

ఇన్‌చార్జి మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి సూచన

● నిధులు... బాధ్యతలు అన్నీ వాళ్ల దగ్గరే ఉన్నాయన్న సీఎం ● జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు దృష్టిపెట్టడం లేదని సీఎం అసంతృప్తి ● నామినేటెడ్ పోస్టులు భర్తీని ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్న



2 లో

## అంతా ఇంతే!




కడుపులో పెట్టుకుంటే నీ కడుపు నిండిపోతుందా మావా

## బడుగుల అభివృద్ధి
# గాలికేనా?

● ప్రజాపాలనలో సంక్షేమం అంటే ఇదేనా..? ● స్కాలర్‌షిప్, మెస్ చార్జీలు చెల్లించారా? ● హాస్టల్ల అద్దెలు చెల్లించరా? ● కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంపి కృష్ణయ్య ధ్వజం

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో బడుగుల అభివృద్ధిని గాలికి వదిలేశారా అని జాతీయ బీసీ సంక్షేమ సంగం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య ద్వాజమెత్తారు. మంగళవారం బీసీ భవన్ వద్ద ఆయన మీడియతో మాట్లాడారు.ప[్ర]భుత్వ కాలేజీ బిసి హాస్టల్స్ లకు స్వంత భవనాలకు స్థలాలు సేకరించాలి.



2 లో

## రైల్ రోకోకు మద్దతు కోరిన
# ఎమ్మెల్సీ కవిత



2 లో

● సీపీఎం, న్యూడెమోక్రసీ నేతలతో సమావేశం ● ఎమ్మెల్సీ కవిత ఉద్యమానికి మద్దతు ప్రకటించిన వామపక్ష పార్టీలు ● 50 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం ఒక్కసారి కూడా బీసీ రిజర్వేషన్లపై మాట్లాడలేదు ● ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య రవాణాను స్తంభింపజేసేలా రైల్ రోకో ● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

## శ్రీ ఉజ్జయిని మహాంకాళి
# బోనాలకు ఏర్పాట్లు

● తెలంగాణ బోనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది ● బోనాల జాతర ఏర్పాట్లలో అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలి ● శ్రీ ఉజ్జయిని మహాంకాళి బోనాల జాతర నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్ష ● రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో

శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆషాడం బోనాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు ఉండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి( హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి ) పొన్నం ప్రభాకర్ జిల్లా అధికారులను ఆదేశించారు.




# అమేయ దాబ్లీ పాన్-ఇండియా కృష్ణా టూర్ ఘనంగా ప్రారంభం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేస్టోన్ ఉత్సవ్ ద్వారా అమేయ దాబ్లీ యొక్క ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్-ఇండియా టూర్ కృష్ణా: మ్యూజిక్, బ్లిస్ అండ్ బియాండ్ జూన్ 28, 2025న శిల్పకళా వేదిక హాల్లో ప్రత్యేక కచేరీకి ముందు, హైదరాబాద్లో ప్రెస్ కాన్ఫరెన్స్తో అధికారికంగా ప్రారంభమైంది. ఈ ఆధ్యాత్మిక సంగీత యాత్రకు ముందు అమేయ దాబ్లీ మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. తాను కార్పొరేట్ బ్యాంకింగ్ కెరీర్ను వదిలిపెట్టి, దేశానికి సేవ చేయాలనే పిలుపుతో సంగీతాన్ని నా మార్గంగా ఎంచుకున్నాను, అని అమేయ చెప్పారు. మన ఏకం ఫౌండేషన్ ద్వారా నేను భారత సైనికుల కోసం సరిహద్దుల పరంగా కచేరీలు ఇచ్చే అవకాశాన్ని పొందాను. సంగీతం ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తేవడమే నా ధ్యేయం. గత 14 సంవత్సరాల్లో, అమేయ 4000కి పైగా సంగీత ప్రదర్శనలు, థియేట్రికల్స్ మరియు మ్యూజికల్స్ ప్రపంచవ్యాప్తంగా అందించారు. ఆయన ప్రైవేట్ కచేరీలు కపూర్ ఖాందాన్, రాణి ముఖర్జీ ఆదిత్య చోప్రా, జిందాల్ కుటుంబం, ఎమామీ గ్రూప్లోని అగర్వాల్ కుటుంబం లాంటి ప్రముఖుల కోసం కూడా నిర్వహించారు. అంతేకాకుండా, ఇషా అంబానీ ఆనంద్ పిరామల్, రానా దగ్గుబాటి మిహీకా బజాజ్ వంటి వివాహ వేడుకల్లో కూడా ఆయన సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కానీ ఈ టూర్ ఓ కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది భిన్న జీవనశైలుల్లోని ప్రజలందరికీ ఆయన ఆధ్యాత్మిక సంగీతాన్ని చేరవేస్తుంది. దేశవ్యాప్తంగా 11 నగరాల్లో జరగనున్న ఈ సంగీతయాత్రలో హైదరాబాద్ కీలకమైన మైలురాయిగా నిలుస్తోంది. కృష్ణా మ్యూజిక్, బ్లిస్ అండ్ బియాండ్ ఒక సాధారణ సంగీత కార్యక్రమం కాదు అది ఒక ఆధ్యాత్మిక అనుభూతి. హైదరాబాద్ షో టికెట్లు ఇప్పుడు బుక్మైషోలో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్, మీరు సిద్ధంగా ఉన్నారా? అమేయ దాబ్లీతో కలిసి ఒక మానసిక, సంగీతాత్మక మాయాజాలాన్ని అనుభవించండి అని స్పష్టం చేశారు.

# లక్షకు పైగా ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్

- చురుకుగా సాగుతున్న నిర్మాణ పనులు
- ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుక ఉచితం
- రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ శరవేగంగా సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇప్పటి వరకు దాదావు 3 లక్షల ఇండ్లు మంజూరు చేయగా ఇందులో 2.37 లక్షల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను కూడా అందజేయడం జరిగిందన్నారు. 1.03 లక్షల ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని వివిధ దశల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్ల రూపాయలతో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు గ్రేటర్ హైదరాబాద్ (జిహెచ్ఎంసి) మినహా రాష్ట్రంలోని 95 నియోజకవర్గాలకుగాను 88 నియోజకవర్గాలలో లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ పూర్తయిందని, వర్షాకాలం సీజన్ ను దృష్టిలో పెట్టుకొని గ్రౌండింగైన ఇండ్లను వీలైనంత త్వరగా బేస్మెంట్ పనులు పూర్తి చేసుకునేలా నిరంతరం మానిటరింగ్ చేయాలని అధికారులకు సూచించారు. ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ లో సూర్యాపేట, పెద్దపల్లి, భూపాలపల్లి, హనుమకొండ, వికారాబాద్, సిద్దిపేట, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల పనితీరు మరింత మెరుగు పడాలని, తక్షణమే ఆయా జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం ఒక్కో ఇంటి కోసం 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తోందని ఈ ప్రయోజనాన్ని పూర్తిస్థాయిలో లబ్ధిదారులు పొందే విధంగా క్షేత్ర స్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని బట్టి లబ్దిదారులకు ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడుతల్లో ఇందిరమ్మ లబ్దిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోని జమ చేస్తున్నామని తెలిపారు. బేస్మెంట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1.25 లక్షలు, స్లాబ్ పూర్తయిన తర్వాత 1.75 లక్షలు, మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నామని తెలిపారు. ఇంటి స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని, అలాగే మొండి గోడలతో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్ధిదారులే పూర్తి చేసుకోవడానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ప్రధానంగా డబుల్ బెడ్ రూమ్ అసంపూర్తిగా ఉన్న జీహెచ్ఎంసి, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్, వరంగల్ జిల్లాలపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యత

# అంతా ఇన్చార్జి మంత్రులదే

- నిధులు... బాధ్యతలు అన్నీ వాళ్ల దగ్గరే ఉన్నాయన్న సీఎం
- జిల్లాల ఇన్చార్జి మంత్రులు దృష్టిపెట్టడం లేదని సీఎం అసంతృప్తి
- నామినేటెడ్ పోస్టులు భర్తీని ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్న




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మంత్రుల తీరుపై సీఎం రేవంతడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యత అంతా ఇన్చార్జి మంత్రులదే అని స్పష్టం చేశారు. నిధులు, బాధ్యతలు అన్నీ మీ దగ్గరే ఉన్నాయని వెల్లడించారు. జిల్లాలపై ఇన్చార్జి మంత్రులు దృష్టిపెట్టడం లేదని.. ఇది కరెక్ట్ కాదన్నారు. నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయండి అంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే జిల్లాలో పదవులు భర్తీ చేయాలని సూచించారు. కార్యకర్తలను నారాజ్ చేయకండని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై ఫోకస్ పెట్టినట్లు సీఎం రేవంతడ్డి తెలిపారు. అభ్యర్థి ఎవరనేది అధిష్టానం ప్రకటిస్తుందని.. ఎవరికి వారు నేనే అభ్యర్థిని చెప్పుకోకండన్నారు. పార్టీ క్రమశిక్షణ రాహిత్యంగా చూడాల్సి వస్తుందని.. పార్టీలో క్రమశిక్షణ ముఖ్యమన్నారు. మంత్రి పదవులు కోసం ధర్నాలు చేయించడం ఏంటి? అని ప్రశ్నించారు. పదవులు అడగడం తప్పు లేదు.. కానీ ఇవాళ ఒకరు ధర్నా చేశారు అని రేవు ఇంకొకరు చేస్తారు అని తెలిపారు. పీసీసీ కమిటీలో పదవులు వచ్చిన వారికి నియామకం పత్రాలు అందించే కార్యక్రమం ప్రారంభమైంది. పీసీసీ కార్యవర్గంలో ఉన్న వారిని రెండుగా జాబితా సిద్ధం చేయండని సీఎం పిలుపునిచ్చారు. ముందు అందరికీ పని అప్పగించాలని స్పష్టం చేశారు. పని చేసిన వాళ్ళు ఒక జాబితా.. పని చేయని వాళ్ళది మరో జాబితా సిద్ధం చేయాలన్నారు. పని చేయకపోతే డిమోషన్.. పని చేస్తే ప్రమోషన్ ఇద్దామన్నారు. మొహమాటం అవసరం లేదని స్పష్టం చేశారు.

# రైల్ రోకోకు లెఫ్ట్ పార్టీల మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత

- సీపీఎం, న్యూడెమోక్రసీ నేతలతో సమావేశం
- ఎమ్మెల్సీ కవిత ఉద్యమానికి మద్దతు ప్రకటించిన వామపక్ష పార్టీలు
- 50 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం ఒక్కసారి కూడా బీసీ రిజర్వేషన్లపై మాట్లాడలేదు
- కలెక్టరేట్లలో పెట్టేవి తెలంగాణ తల్లి విగ్రహాలు కాదు.. కాంగ్రెస్ తల్లి విగ్రహాలు
- ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య రవాణాను స్తంభింపజేసేలా రైల్ రోకో
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జూలై 17న నిర్వహించనున్న రైల్ రోకోకు మద్దతునివ్వాలని వామపక్ష పార్టీలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. సీపీఎం రాష్ట్ర కార్యాలయంలో ఎంబీ భవన్ లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, అడిక్ మెట్ లోని న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యాలయం మార్క్స్ భవన్ లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వర రావు, జేవీ చలపతి రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె. గోవర్ధన్ తో ఎమ్మెల్సీ కవిత వేర్వేరుగా భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల పెంపు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏడాదిగా అనేక ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్వహించామన్నారు. తమతో పాటు బీసీ సంఘాలు చేసిన ఆందోళనలకు దిగివచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్ లో విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపునకు మరో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింపజేసిందన్నారు. ఈ బిల్లును కేంద్రానికి పంపి మూడు నెలలవుతున్నా అమలు చేయడానికి కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి ఒత్తిడి చేయడం లేదన్నారు. అందుకే జూలై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చామని.. ఈ ఆందోళనకు మద్దతునివ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం తాము రెండేళ్లుగా ఉద్యమిస్తున్నామని అన్నారు. తమ ఉద్యమాలకు తలొగ్గి అసెంబ్లీ, కౌన్సిల్ లో బిల్లులు ఆమోదించినా వాటికి చట్టబద్ధత కల్పించడానికి ఏమాత్రం ప్రయత్నించడం లేదన్నారు. ఢిల్లీకి అప్ అండ్ డౌన్ చేయడంలో హాఫ్ సెంచరీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీతో ఒక్కసారి కూడా బీసీ బిల్లుల ఆమోదం కోసం ఒత్తిడి తేలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. కేంద్రం బీసీ బిల్లు కు ఆమోదముద్ర వేయాలంటే ఉద్యమబాట ఒక్కటే మార్గమన్నారు. అందుకే రైల్ రోకోకు పిలుపునిచ్చామని తెలిపారు. తమతో కలిసి వచ్చే భావసారూప్యత ఉన్న పార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి రైల్ రోకో నిర్వహిస్తామన్నారు. బీసీ బిల్లు ఆమోదానికి ఎంత ఆలస్యమైతే బీసీలకు అంత అన్యాయం జరుగుతుందన్నారు. అధికారంలో ఉన్నామని ప్రభుత్వం జిల్లా కలెక్టరేట్లలో కాంగ్రెస్ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తుందని తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విగ్రహాలను మర్యాదలతో గాంధీ భవన్ కు పంపిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రతీకగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చేయడం సరికాదని.. అది కాంగ్రెస్ తల్లి అని తాము మొదటి నుంచి చెప్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వం మార్చుతోన్న తెలంగాణ తల్లి విగ్రహాలకు ప్రజామోదం లేదన్నారు.

**బీసీ రిజర్వేషన్ల అమలు కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి : జాన్ వెస్లీ**

బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిపైనే ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి అన్నారు. బీసీల కోసం ఎమ్మెల్సీ కవిత చేస్తోన్న ఉద్యమాలకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం న్యాయమైన డిమాండ్ అన్నారు. సామాజిక న్యాయం కోసం కవిత చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రిజర్వేషన్లను పెంచి అసమానతలను తొలగించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ఆరోపణలు కాదు..

**రిజర్వేషన్ల పెంపు బాధ్యత తీసుకోండి : బొల్ల శివశంకర్**

బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం చిత్తశుద్ధితో ఉద్యమిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఆరోపణలు చేయడం కాదు .. పెంచిన రిజర్వేషన్లు అమలు చేయడానికి బాధ్యత తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ సూచించారు. రాజకీయ విమర్శలతో పబ్బం గడపాలనే ప్రయత్నాలతో బీసీలకు ఒరిగేదేమి లేదన్నారు. పదవి కాపాడుకునేందుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో ఆర్డినేటర్ ఆలకుంట హరి, తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, సీపీఎం, న్యూ డెమోక్రసీ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం హక్కులను హరించే అధికారం ఎవ్వరికీ లేదు

- 2021 హుజరాబాద్ ఉప ఎన్నికల్లో నా ఫోన్ టాప్ చేశారు
- నన్ను ఓడగొట్టాలని ప్రయత్నలు చేశారు
- నేను ఎవ్వరితో మాట్లాడుతున్నానో తెలుసుకున్నారు
- బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించే అధికారం ఎవ్వరికి లేదని 2021 హుజరాబాద్ ఉప ఎన్నికల్లో నా ఫోన్ టాప్ చేశారని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా విచారణకు హాజరయ్యారైన ఆయన సిట్ అధికారులకు వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తనను ఓడగొట్టాలని ప్రయత్నలు చేశారని.. తాను ఎవ్వరితో మాట్లాడుతున్నానో తెలుసుకున్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కూడా తన ఫోన్ టాప్ చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ తో లాలూచి పడక పోతే నిష్పక్ష పాతంగా విచారణ చేపట్టాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పనిచేసిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రిటైర్డ్ అయ్యాక కూడా ప్రభాకర్ రావు కు పదవి కట్టబెట్టారని.. ప్రభాకర్ రావు ను అక్రమంగా ఎస్ఐబీలో నియమించారన్నారు. ప్రణీత్ రావు, బుజంగారావు, రాదా కిషన్ రావు తిరుపతన్న వీళ్ళందరూ పైన ఉన్న అధికారులు ప్రమేయంతో పాటు నేతల ప్రమేయం కూడా ఉందని ఆరోపించారు. ప్రణీత్రావు, ప్రభాకర్ రావు, రాధా కిష్రనావు, శ్రవణ్ రావు వీళ్లంతా కూడా ప్రైవేటు వ్యక్తుల ఫోన్ నంబర్లను కూడా ఫోన్ లను రికార్డ్ చేశారు. మరో రాష్ట్రానికి గవర్నర్ గా పనిచేసిన ఇంద్రాసేనారెడ్డి ఫోన్ కూడా టాప్ చేశారు.. ఎమ్మెల్యేల ఫోన్స్, మంత్రుల ఫోన్స్ సినిమా రంగానికి చెందిన వాళ్ళ ఫోన్స్ జడ్జ్ ల ఫోన్ టాప్ చేశారు. రాజ్యాంగం హక్కులను కాపాడాలంటే ఇలాంటి వాళ్ళను కఠినంగా శిక్షించాలి. చట్ట ప్రకారం వారిని శిక్షించాలి. లేకపోతే ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ తో కుమ్మక్కు అయినట్టే భావించాలి. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే దర్యాప్తు సక్రమంగా జరిపించాలి. లేదంటే ఫోన్ టాపింగ్ కేసును సీబీఐకి ఇవ్వాలి. ఎంతటి కేసునైనా సీబీఐ పరిష్కరిస్తుంది.. అని ఎంపీ ఈటల వ్యాఖ్యానించారు.

# కోర్టు పేరుతో బీసీలను ముంచితే సహించేది లేదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు 50 శాతం సుప్రీం పరిమితి సదుపాయాన్ని వినియోగించుకొని గతంలోని అన్ని పార్టీలు, ప్రభుత్వాల భలే 42% బీసీ రిజర్వేషన్ల ఎన్నికల హామీని తుంగలో తొక్కి ప్రయత్నాలను తక్షణమే మానుకోవాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యకులు ఎర్ర సత్యనారాయణ హెచ్చరించారు. ఈ విషయం ఎన్నికల హామీ ఇచ్చేటప్పుడు ఆ పార్టీకి తెలియదా? అని ఆయన ప్రశ్నించారు. కోర్టు ఆదేశాల స్ఫూర్తితో కులగనన చేపట్టి అసెంబ్లీ, క్యాబినెట్, గవర్నర్, రాష్ట్రపతి వంటి సాంకేతిక పద్ధతులు పాటించి అసలైన రాజకీయ ఒత్తిడి పద్ధతుల వద్ద గాలికొదిలి బీసీలను నట్టేట ముంచే ప్రయత్నంలో మీ దుర్బుద్ధిని విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిడికై ఈమధ్య బనకచర్ల అంశంలో చేపట్టినట్లు అఖిలపక్షాలను, ప్రజా ప్రతినిధులను ఎందుకు తీసుకొని పోలేదని ఆయన ప్రశ్నించారు. 2010, 50 శాతం సుప్రీం పరిమితి అనేది అశ్వద్ధామ హతః వంటిదని, కేంద్రంలో బిజెపీ ప్రభుత్వం మిగతా కుంజర పదం వాడుకొని 10 శాతం అగ్రకుల రిజర్వేషన్లు ఇచ్చి 60 శాతం కు పెంచాయని ఆయన గుర్తు చేశారు.

**50 శాతం సుప్రీం పరిమితి అశ్వద్ధామ హత : వంటిదే**

అదే దశలో పనిచేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ఆ పద్ధతులకై ప్రయత్నించకపోవడం దుర్మార్గమని ఆయన తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై ఏ పద్ధతులు అందుబాటులో లేకున్నా యుద్ధ ప్రాతిపదికన చూపించిన చొరవ బీసీ రిజర్వేషన్లపై ఎందుకు చూపడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆర్టికల్ 42 ప్రకారం రాష్ట్ర జాబితాలో ఉన్న అంశాన్ని, అది కూడా బీసీల స్థితి గతులను సమూలంగా మార్చే అవకాశం ఉన్న అంశాన్ని కేవలం ఆమోదముద్ర వేస్తే కూడా సరిపోయే అవకాశం ఉన్న అంశాన్ని కూడా ఎందుకు గాలికి వదిలేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో అత్యధిక ఓట్లు పొందిన మీకు ఈ బాధ్యత లేదా? ఇది కూడా చేయడం ఈ రాష్ట్రంలో రాజకీయ బతుకుతెరువు కొనసాగుతాయని భ్రమలు విడనాడాలని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వంలోని రెడ్డి వర్గం, కేంద్రంలోని అగ్రకుల బీజేపీ ప్రభుత్వం ఆలోచనలతో అవగాహన పెంచుకొని, 42 శాతం బీసీ రిజర్వేషన్ల కాంగ్రెస్ పార్టీ హామీని ముందుతున్నారని అనుమానాలను వ్యక్తం చేశారు. ఇది జరిగి బీసీలను ముంచితే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇవే ఆఖరి అవకాశమవుతుందని, సహకరించని బిజెపికి కూడా ఉనికికే ప్రమాదమని ఆయన హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో 5 సంవత్సరాల వరకు స్థానిక ఎన్నికలు జరగని అనుభవాలు ఉన్నాయని గుర్తు చేస్తూ ఎటువంటి కాల పరిమితులకు పోకుండా బీసీ రిజర్వేషన్లపై నిబద్దత చూపాలని, పార్లమెంటరీ సవరణ చేసిన తర్వాతనే ఎన్నికలకు పోవాలని ఆయన తెలిపారు.



# శ్రీ ఉజ్జయిని మహాంకాళి జాతర ఏర్పాట్లు

- తెలంగాణ బోనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది
- బోనాల జాతర ఏర్పాట్లలో అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలి
- శ్రీ ఉజ్జయిని మహాంకాళి బోనాల జాతర నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్ష
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : శీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆషాడం బోనాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు ఉండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి( హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి ) పొన్నం ప్రభాకర్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహకాళి దేవస్థానం నందు ఆషాడ జాతర బోనాలు ఉత్సవాలు జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అధ్యక్షతన చేపట్టాగా స్థానిక శాసనసభ్యులు శ్రీనివాస్ యాదవ్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్ వెంకట్రావు, అడిషనల్ సి పి విక్రం సింగ్ మాన్ అలాగే ఆలయ కమిటీ సభ్యులు తో కలసి మంత్రి పాల్గొని ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చరిత్ర కలిగిన ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆషాడ జాతర బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని దానికి తగ్గట్టుగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పని చేస్తూ బోనాల జాతరను విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఉజ్జయిని మహాకాళి దేవస్థానం సికింద్రాబాద్ నందు జూలై 13న అమ్మవారికి బోనాలు సమర్పణ, 14 న రంగం ( భవిష్యవాణి) అమ్మవారిని అంబారిపై ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని, రెండు రోజులలో భక్తులు, ప్రజలు లక్షల్లో తరలి వస్తారని ఆ దిశగా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. ముఖ్యంగా 13వ తేదీన దేవాలయంలో భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించాలని దేవాలయ, పోలీస్ అధికారులను మంత్రి ఆదేశించారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అధికారులందరూ సేవా భావం అలాగే బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సూచించారు. అదేవిధంగా రెవిన్యూ దేవాదాయ, పోలీస్, జిహెచ్ఎంసి అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని ముఖ్యంగా 14వ తేదీన అంబారీ ఊరేగింపులో భక్తులు, ప్రజలకు తొక్కిసలాటలు కాకుండా పోలీస్ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ బోనాల ఉత్సవాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఇప్పటికే నిధులు మంజూరు చేసిందని అలాగే గోల్కొండ బోనాలు, బల్కంపేట ఎల్లమ్మ బోనాలు, శ్రీ ఉజ్జయిని మహాకాళి బోనాలు, లాల్ దర్వాజా బోనాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. బోనాలు నిర్వహించే దేవాలయాల్లో ఎక్కడ కూడా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను మంత్రి సూచించారు. రాష్ట్రం తో పాటు దేశం నలుమూలల నుండి తెలంగాణ బోనాల ఉత్సవాలకు భక్తులు తరలి వస్తారని నిరంతర విద్యుత్, త్రాగునీరు, వాహనాల పార్కింగ్, వాహనాల మళ్లింపు, ట్రాఫిక్ నియంత్రణ, భారీ కేటింగ్ ఏర్పాట్లు, నిరంతరం నీటి నిల్వలు పరిశీలన, పారిశుద్ధ్య పనులు అలాగే మొబైల్ టాయిలెట్స్, సిసి కెమెరాల నిర్వహణ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సంబంధిత శాఖల అధికారులు మంత్రి ఆదేశించారు.

స్థానిక శాసనసభ్యులు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఉజ్జయిని మహంకాళి బోనాలు అంటేనే తెలంగాణకు ఒక ప్రత్యేకమని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమిష్టితో ఏసి పనిచేయాలని, వివిధ శాఖల అధికారులు పోలీసు అధికారుల సర్వీసును ఈ జాతరలో ఉపయోగించుకోవాలని అన్నారు. అమ్మవారికి బోనాలు సమర్పణ, ఊరేగింపులో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఏర్పాట్లు ఘనంగా ఉండాలని పేర్కొన్నారు. తదుపరి విద్యుత్ శాఖ, రోడ్డు భవనాలు శాఖ, దేవాదాయశాఖ, రెవిన్యూ శాఖ, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ, పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖ, ఆరోగ్యశాఖ లతో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి సమీక్షించారు. ముందుగా మంత్రితో పాటు దేవాదాయ కమిషనర్, జిల్లా కలెక్టర్ మహాకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఎస్. కామేశ్వర్, ఆదనవు సి. పి విక్రమ్ సింగ్ మాన్, జాయింట్ కమిషనర్ రామకృష్ణా రావు, టెంపుల్ ఈ. ఓ మనోహర్ రెడ్డి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, ఎస్. సి విద్యుత్ శాఖ చక్రపాణి, ఈ ఈ ఆర్ అండ్ బి మనోహర్, ౖా . వెంకటి, జి హెచ్ ఎం సి, హెచ్. ౖా, మెడికల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కాంగ్రెస్ అవినీతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో, అవినీతి అక్రమాలు జరిగాయని, అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వకుండా, లంచం ఇచ్చిన వారికే ప్రాధాన్యత ఇచ్చారని బిఆర్ఎస్ నాయకులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. అధికారులు గ్రామ స్థాయిలో సర్వే చేయకుండానే లబ్దిదారులను ఎంపిక చేస్తున్నారని, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సి ఆధారంగా సెలెక్ట్ చేశామని చెప్పడం దారుణమన్నారు. ఇవుడు పేదల సమస్యలు కాంగ్రెస్ నాయకులు, అధికారులు తీరుస్తారా? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తీరుస్తుందా? అని ప్రశ్నించారు. ప్రజలు ఓట్లు టెక్నాలజీకి వేయలేదని, రేవంత్ రెడ్డికి వేశామని అందుకే కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాగజ్ నగర్ పట్టణంలోని వార్డు నెం. 1లో గుంటూరు కాలనీ, ఎఫ్ కాలనీ మరియు డి కాలనీలో ఆయన పర్యటించారు. ఇళ్లు లేని పేద కుటుంబాలను కలిశారు. అర్హులైనా ఇల్లు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కందుల పుష్పలీల మరియు ఉషాదేవి ల పేర్లు మొదటి లిస్టులో వచ్చినప్పటికీ ఒంటరి మహిళ/ వృఎద్ధ మహిళ అనే కారణంతో చివరకు ఇల్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లేదా విధివిధానాల్లో ఎక్కడా ఒంటరి/ వృఎద్ధ మహిళలు అనర్హులని చెప్పలేదని స్పష్టం చేశారు. కానీ అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ నాయకులు అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడి అర్హులైన పేదలకు ఇళ్ల ఇవ్వడంలో ఫెయిల్ అయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజాపాలన అని చెప్పి, ప్రజలను దోచుకొనే పాలనగా మారిందన్నారు. తక్షణమే అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరుంచారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు బాధితులను పరామర్శించారు. వారికి పండ్లు పంపిణీ చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కోలుకున్న బాలస్వామి కుటుంబాన్ని కలిశారు.

# బడుగుల అభివృద్ధి గాలికేనా?

- ప్రజా పాలనలో సంక్షేమం అంటే ఇదేనా..?
- స్కాలర్షిప్, మెస్ చార్జీలు చెల్లించారా?
- హాస్టల్ల అద్దెలు చెల్లించరా?
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కృష్ణయ్య ధ్వజం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో బడుగుల అభివృఎద్ధిని గాలికి వదిలేశారా అని జాతీయ బీసీ సంక్షేమ సంగం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృఎష్ణయ్య ధ్వజమెత్తారు. మంగళవారం బీసీ భవన్ వద్ద ఆయన మీడియతో మాట్లాడారు. ప్రభుత్వ కాలేజీ బిసి హాస్టల్స్ లకు స్వంత భవనాలకు స్థలాలు సేకరించాలి. స్వంత భవనాలు స్థలాలు కేటాయిస్తే కేంద్రం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా యుంది.. జాతీయ బి.సి సంక్షేమ సంఘం చేసిన వేలాది ఉద్యమాల వలన మన రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 325 బి.సి కాలేజీ హాస్టళ్ళు నిర్వహిస్తున్నారు. కానీ ఒక హాస్టల్ కి కూడా స్వంత భవనం లేదు. హాస్టళ్ళు ప్రారంభించి 50 సంవత్సరాలు అవుతున్న ఒక దానికి కూడా స్వంత భవనాలు లేకపోవడం అన్యాయం. అన్నీ ప్రభుత్వ ఆఫీసులకు స్వంత భవనాలు యున్నవి. అన్నీ పాఠశాలలకు, హాస్టళ్లకు స్వంత భవనాలు యున్నవి. కానీ కేవలం ప్రభుత్వ బి.సి హాస్టళ్ళకు ఒక్క స్వంత భవనం లేకపోవడంతో ఏమైన న్యాయం యుందా! చివరకు వందల కోట్ల రూ. పెట్టి ఫ్లై ఓవర్స్, స్కై ఓవర్స్ అండర్ వేవర్స్ నిర్మిస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకొనే బి.సి విద్యార్థులకు స్వంత భవనాలు నిర్మించాలనే ఆలోచన ఎందుకు రావడం లేదు. పైగా ఏటా అద్దె కింద కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. స్వంత భవనాలు లేకపోవడం వలన అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాలలో దాలీ-చాలని వసతులతో విద్యార్థులు కిక్కిరిసి యున్నారు. దీని వలన విద్యార్థులు ఆరోగ్యం దెబ్బతింటుంది. చదువు దెబ్బతింటుంది. దీని మూలంగా మానవ వనరులను తీర్చిదిద్దవలసిన హాస్టళ్ళు సౌకర్యాలు లేక విద్యార్థులు సంపూర్ణంగా జ్ఞాన వికాసం పొందలేక పోతున్నాడు. ఇది ఎదుగుతున్న సమాజానికి తీరని నష్టం. ఇది బిసి విద్యార్థులకు నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. అంటే కాదు భారత దేశాన్ని అగ్రా దేశంగా తీర్చి దిద్దడానికి ఉపయోగ పడవల్సిన మానవ వనరులను తీర్చి దిద్దా లేకపోతున్నాం. కావున అన్ని వసతులతో స్వంత భవనాలు నిర్మాణం చేయవలసియుంది. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కాలేజీ హాస్టళ్ళ నిర్మాణానికి స్థలాలు సేకరించి ప్రతి పాదనలు పంపితే, బాలికల హాస్టళ్ళకు 80శాతం, బాలుర హాస్టళ్ళకు 60 శాతం గ్రాంటు ఇస్తామని చెప్పారు. కావున తమరు వెంటనే స్పందించి స్థలాలు సేకరించడానికి ప్రతిపాదనలు పంపాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మేము కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి చేసి నిధులు స్తాము అని కృఎష్ణయ్య పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో బీసీ నేతలు, విద్యార్థి సంగం నేతలు పాల్గొన్నారు.





## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక...

# అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడొద్దు..

### సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాల్సిందే అని మీనాక్షీ నటరాజన్ స్పష్టం చేశారు. అలాగే అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని సీఎం ఆదేశించారు. గాంధీభవన్లో జరిగిన పీఏసీ సమావేశంలో పలు కీలకమైన అంశాలపై చర్చించారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చ జరిగింది. ఈ ఉప ఎన్నికలో గెలవాల్సిందే అని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నిక కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందరినీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్కు బాధ్యతలు అప్పజెప్పారు. ఇక.. అభ్యర్థి ఎంపికకు సంబంధించి గత కొన్ని రోజులుగా చర్చ నడుస్తోంది. తామే అభ్యర్థులమంటూ కొంతమంది తేల్చిచెబుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పష్టత ఇచ్చారు. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని చెప్పారు. అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని సీఎం ఆదేశించారు. ఏ ఎన్నిక జరిగినా ఒకే ప్రక్రియ ప్రకారం అభ్యర్థి ఎంపిక ఉంటుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి కూడా అదే ప్రక్రియ ఉంటుందని స్పష్టం చేశారు. పదవులు వచ్చిన వాళ్ళు రాష్ట్రమంతా తిరిగి పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఇక.. పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతోందని స్పష్టం చేశారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతోందని వారు చెప్పుకొచ్చారు. మరోవైపు నిన్న గాంధీ భవన్లో గొర్రెలతో నిరసన చేయడంపై సీఎం చాలా సీరియస్ అయ్యారు. గాంధీ భవన్లో ఇలాంటివి ఎంటర్ టైన్ చేయొద్దని ఆదేశించారు. నిరసనకు ఓ పరిమితి ఉంటుందన్నారు. కాంగ్రెస్ అందరి అభిప్రాయం తీసుకుంటుందని.. అందరినీ గౌరవిస్తుందన్నారు. ఇది పార్టీ ఆఫీసా ఇంకా ఏమైనానా అని గాంధీభవన్ ఆఫీస్ బేరర్ను ప్రశ్నించారు. ఇష్టా రీతిలో నిరసనలు చేస్తుంటే ఏం చేస్తున్నారు అని సీఎం ప్రశ్నించారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని సీఎం హెచ్చరించారు.

# రోజా ఇంటికి వెళ్లి కోడిపులుసు తిన్నదెవరు

- రాగి సంగటి ఆరగించిందెవరు
- కేసీఆర్పై సీఎం రేవంత్ సెటైర్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రైతుభరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 70 లక్షల కుటుంబాలకు రైతు భరోసా పథకం ఇచ్చామని చెప్పారు. 9 రోజుల్లోనే రైతు భరోసా నగదు రైతుల ఖాతాల్లో జమచేశామని సీఎం అన్నారు. రైతుభరోసా విజయోత్సవ సభను తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. భూమి చుట్టూనే తెలంగాణలో పోరాటాలు జరిగాయి. వ్యవసాయం దండగ అనే పరిస్థితి నుంచి.. వ్యవసాయం పండగ అనే పరిస్థితికి తీసుకొచ్చాం. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతులే.. కేసీఆర్ ఎగవేసిన రైతు భరోసా నిధులను మేం ఇచ్చాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశాం. అధికారంలోకి వచ్చిన మొదట ఏడాదిలోనే.. రూ.20,600 కోట్లతో రైతు రుణమాఫీ చేశాం. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ అన్నారు. సన్నవడ్లకు బోన్ కూడా ఇస్తామని చెప్పాం.. ఇచ్చాం. శకుని మామ, శనీశ్వరుడైన అల్లుడు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. రైతుబంధు ఇచ్చేందుకు నాడు భూములు అమ్మారు. రుణ మాఫీ కోసం ఔటర్ రింగ్ రోడ్డును అమ్మేశారు. తెలంగాణ రాకముందు కేసీఆర్ కుటుంబం ఆర్థిక పరిస్థితి ఏంటి..? ఇప్పుడు వారికి ఫామ్ హౌజ్లు, ఆస్తులు ఎలా వచ్చాయి..? అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం పోరాటాలు జరిగేవి. ఇప్పుడు నోటిఫికేషన్లు వాయిదా వేయాలని పోరాటాలు చేస్తున్నారు. 18 నెలల్లో రైతుల కోసం లక్షా 4వేల కోట్లు ఖర్చు చేశాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే.. కార్యాచరణతో మేం ముందుకు సాగుతున్నాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలన.. 18 నెలల పాలనను బేరీజు వేయండి. కేసీఆర్ కుట్రలో తెలంగాణ ప్రాజెక్టులు ఆగిపోయాయి. ప్రాజెక్టుల పేరు, ఊరు మార్చి లక్ష కోట్లు కొల్లగట్టారు. నాడు సీమాంధ్ర పాలకు తెలంగాణను ఎడారిగా మార్చారని.. చెప్పిన కేసీఆర్ వాటిని ఎందుకు పూర్తి చేయలేకపోయారు. మిమ్మల్ని ఉరి తీసినా తప్పు లేదని రైతాంగం అంటోంది. చంద్రబాబుతో ఉండాలనుకుంటే టీడీపీలోనే ఉండేవాడిని.. తెలంగాణ కోసమే రాజీవ్ ఆశీస్సులతో కాంగ్రెస్ లోకి వచ్చాం.. గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చ పెడతాం.. కేసీఆర్ చర్చకు సిద్ధమా..? అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. గతంలో కేసీఆర్ కాంచీపురం వెళ్లి వచ్చేటప్పుడు నగరిలోని రోజా ఇంటికి వెళ్లిన సంఘటనను గుర్తుచేశారు. ఆమె పెట్టిన నాటు కోడి వులుసు, రాగి సంగటి తిని రాయలసీమను రతనాల సీమను చేస్తానని అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే చంద్రబాబు ముచ్చుమర్రి కట్టారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్కు జీవోలు ఇచ్చింది కేసీఆర్ హయాంలోనే.. చేసిన తప్పులకు ముఖం చెల్లక ఫామ్ హౌస్ నుంచి బయటకు రావడం లేదు. హరీష్ రావుతో మాట్లాడించడం కాదు.. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. ఒక రోజు గోదావరిపై చర్చిద్దాం. ఇంకో రోజు కృష్ణా జలాలపై చర్చ చేపడుదాం. చంద్రబాబుకు వంగి సలామ్ చేసి సంతకం చేసొచ్చింది కేసీఆర్ కాదా..? తెలంగాణకు శాశ్వతంగా మరణశాసనం రాసింది కేసీఆరే. చచ్చిపోయిన బీఆర్ఎస్ను బతికించేది



గోదావరి అని కేసీఆర్ భావిస్తున్నారు. గోదావరి సెంటిమెంట్ తో పార్టీని మళ్లీ బతికించుకోవాలని చూస్తున్నారు. బనకచర్ల ప్రతిపాదన దశలోనే వ్యతిరేకించాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## నియామక పత్రాలు అందుకున్న

# కాంగ్రెస్ నేతలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇటీవల కాంగ్రెస్ పార్టీ పలువురికి పదవులు కేటాయించిన నేపథ్యంలో మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గాంధీభవన్ లో సందడి నెలకొంది. తెలంగాణ ఏఐసిసి పరిశీలకు రాలు మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ లు పదవులు పొందిన నేతలకు నియామక పత్రాలు అందజేశారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రామారావు గౌడ్ సైతం నియామక పత్రం అందుకున్నారు. అదేవిధంగా వారితో ఆప్యాయంగా మా దగ్గర కూర్చొని సెల్ఫీ దిగారు, ప్రధాన కార్యదర్శులుగా నియమించబడినందుకు మమ్మల్ని అభినందించి, పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే తగిన గుర్తింపు దక్కుతుందని సూచించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామరావు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా పదవి ఇచ్చినందుకు అధిష్టానానికి సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు బాధ్యతగా పనిచేస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 90% పైగా గెలుపొంది ప్రజా ప్రభుత్వానికి అనుకూలంగా ప్రజలు తీర్పు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



# రైతుల కోసం కాంగ్రెస్ తప్ప ఏ పార్టీ ఆలోచన చేయలేదు

- వ్యవసాయం అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం
- రైతుబంధు పేరుతో బిఆర్ఎస్ అరకోర డబ్బులు వేసింది, మిగిలినవన్నీ ఎత్తేసింది
- సెక్రటేరియట్ వద్ద సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రైతుల కోసం ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ తప్ప మరే పార్టీ ఆలోచన చేయలేదని, రైతులను ప్రేమించలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన సెక్రటేరియట్ వద్ద ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. రైతులు సాగు చేసుకునేందుకు ఈ దేశంలో బహుళార్థక సార్థక ప్రాజెక్టులు నిర్మించింది. రైతుల కోసం ఉచిత కరెంటు, రైతులు పండించే పంటకు మద్దతు ధర, బ్యాంకులు తప్పనిసరిగా రైతులకు రుణాలు ఇవ్వాలన్న నిబంధన పెట్టింది, వ్యవసాయంలో రెట్టింపు దిగుబడులు సాధించేందుకు హరిత విప్లవం వంటి గొప్ప గొప్ప కార్యక్రమాలను ఈ దేశంలో చేపట్టింది కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు తప్ప మరే ప్రభుత్వాలు చేయలేదని, రైతులను కాంగ్రెస్ పార్టీ ప్రేమించినంతగా మరే పార్టీ దగ్గరకు తీసుకోలేదని డిప్యూటీ సీఎం అన్నారు. వ్యవసాయం అంటేనే కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం అన్నారు. కేవలం తొమ్మిది రోజుల్లో రైతు భరోసా నిధులు 9 వేల కోట్ల రూపాయలు రైతులు ఖాతాల్లో జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈరోజు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన సందర్భం అని హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రజా ప్రభుత్వ క్యాబినెట్ సమిష్టి నిర్ణయంతో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు జమ చేశాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకువెళ్లాలని, ఈ దేశంలో అద్భుతాలు సృష్టించాలని కలలుగన్న దేశం కోసం ప్రాణాలు అర్పించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సాక్షిగా రైతులు పండుగ చేసుకోవడం సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఇరవై ఒక్క వేల కోట్ల రైతుల రుణమాఫీ చేశాం దేశంలోని ఏ ప్రభుత్వము ఈ సాహసం ఇప్పటివరకు చేయలేదు అన్నారు. భూమిలేని నిరుపేద రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం అని అన్నారు. 10 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ పాలకులు రైతు బంధు పేరిట అరకొర నిధులు జమ చేసి వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీకే రుణాలు, డ్రిప్పు, స్ప్రింక్లర్ల, మద్దతు ధర, పండిన పంటకు బోనస్, పంట నష్ట పరిహారం వీటన్నిటిని నిలిపివేశారని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ చేపట్టాం, రైతు భరోసా ఇస్తూ కూడా డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఇస్తున్నాం, పంట నష్టం జరిగితే పరిహారం అందిస్తున్నాం, రైతులకు ఆధునిక యంత్ర పరికరాలు పంపిణీ చేస్తున్నాం రైతుల కోసం కావలసిన అన్ని సౌకర్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప మరో ప్రభుత్వం ఈ రాష్ట్రంలో చేయలేదు, చేయబోరు అన్నారు. ఈనెల 16న అగ్రికల్చర్ యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి తొమ్మిది రోజుల్లో రైతు భరోసా కింద 9వేల కోట్లు జమ చేసి ఈనెల 24న పెద్ద ఎత్తున పండుగ చేస్తామని ప్రకటించారు అన్నట్టుగానే మాట నిలబెట్టుకున్నాం, రైతుల పండుగకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని డిప్యూటీ సీఎం కోరారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిటిషన్పై

# హైకోర్టులో వాదనలు పూర్తి, తీర్పు రిజర్వ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తప్పుడు సెక్షన్లు నమోదు చేశారని పిటిషనర్ తరవు న్యాయవాది వాదన తనపై 2021లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్పై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ ముగిసింది. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కేసు నమోదైంది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. 2021లో జరిగిన ఒక బహిరంగ సభలో అప్పటి మంత్రి జగదీశ్ రెడ్డి చేతిలో నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మైక్ను లాక్కున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై చౌటుప్పల్ తహశీల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు రాజగోపాల్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ దశలో ఉంది. ఈ కేసులో చౌటుప్పల్ పోలీసులు తమపై తప్పుడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని ఆరోపిస్తూ, కేసును కొట్టివేయాలని రాజగోపాల్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. మంగళవారం జరిగిన విచారణ సందర్భంగా పిటిషనర్ తరవు న్యాయవాది తమ వాదనలు వినిపిస్తూ, పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు ఈ కేసుకు వర్తించవని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ తరవు న్యాయవాది కూడా తమ వాదనలు సమర్పించారు.

## విజయోత్సవాలు కాదు..

# రైతులకు క్షమాపణ చెప్పాలి

### మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపి, 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి. ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు 15,000 చొప్పున ఇస్తామని చెప్పి 12,000 కి పరిమితం చేయడం మోసం చేయడమే. గత వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి, యాసంగిలో ఎగ్గొట్టి, ఓట్ల కోసం ఇప్పుడు విజయోత్సవాల పేరిట సంబరాలు జరపడం రైతులను మోసం చేయడమే. చెప్పింది కొండంత, చేసింది గోరంత. ఎన్నికల ప్రచారంలో రైతులను మభ్య పెట్టావు. అధికారంలోకి వచ్చాక నిండా ముంచావు. రైతులకు ఏం చేశావని సంబరాలు చేస్తున్నావ్ రేవంత్ రెడ్డి రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టినందుకా? కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకా? రైతు కూలీలందరికి ఆత్మీయ భరోసా అని ఇవ్వకుండా మోసం చేసినందుకా రుణమాఫీ చారణ చేసి బారాణ మందిని మోసం చేసినందుకా? అన్ని పంటలకు బోనస్ అని, సన్నాలకే పరిమితం చేసినందుకా? 1200 కోట్ల బోనస్ డబ్బులు చెల్లించినందుకా ప్రీమియం చెల్లించక రైతు బీమా అమలు ప్రశ్నార్థకం చేస్తున్నందుకా పంట బీమా అని చెప్పి ఉసురుమనిపించినందుకా దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసినందుకా? లగచర్ల, రాజోలి రైతుల చేతులకు బేడీలు వేసినందుకా ఏడాదిన్నర పాలనలో ఒక్క చెరువు నింపకుండా, ఒక్క చెక్ డ్యాం కట్టకుండా, కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వనందుకా? ధాన్యం కొనుగోళ్ళు సక్రమంగా జరపనందుకా జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి, రైతులకు సకాలంలో అందించినందుకా వరంగల్ రైతు డిక్లరేషన్ ను అటకెక్కించినందుకా? మీ దుర్మార్గ పాలనలో 511 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా ఎందుకు సంబురాలు చేస్తున్నావు రేవంత్ రెడ్డి? రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రైతుల బతుకులు సంక్షోభంలో కూరుకుపోయాయి. బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి ఆందోళన లేకుండా ఉన్న రైతన్న నేడు ప్రభుత్వ పథకాలు అందక పంట పొలాల్లోనే కుప్ప కూలుతున్నడు. బిఆర్ఎస్ ది రైతు సంక్షేమ ప్రభుత్వం అయితే, కాంగ్రెస్ ది రైతు సంక్షోభ ప్రభుత్వం అని విమర్శించారు.

# ఐదో రోజు శ్రీధర్ను విచారిస్తున్న ఏసీబీ

- లాకర్లలో ఉన్న ఐదు కోట్లు స్వాధీనం
- మరిన్ని లాకర్లు తెరిచే అవకాశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అక్రమాస్తుల కేసులో అరెస్టయిన ఈఈ శ్రీధర్ను కస్టడీకి తీసుకున్న ఏసీబీ అధికారులు ఐదో రోజు మంగళవారం విచారిస్తున్నారు. మరికొన్ని లాకర్లు కూడా తెరిచే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ రోజుతో ఆయన విచారణ ముగియనుంది. అక్రమాస్తుల కేసు లో ఐదో రోజు మంగళవారం నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ను కస్టడీ లోకి తీసుకుని ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. ఈ రోజుతో ఆయన కస్టడీ ముగియనుంది. కోర్టు అనుమతితో మరోసారి శ్రీధర్ను కస్టడీకి తీసుకునే ఆలోచనలో ఏసీబీ అధికారులు అన్నారు. ఇంత వరకు జరిగిన విచారణలో శ్రీధర్ అక్రమంగా సంపాదించిన డబ్బును రియల్ ఎస్టేట్లో పెట్టినట్లు ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించారు. శ్రీధర్ బ్యాంకు లాకర్లలో భారీగా ఆస్తి పత్రాలు, బంగారం స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు లాకర్లలో స్వాధీనం చేసుకున్న ఆస్తులు విలువ సుమారు రూ. 5 కోట్లు పైనే ఉంటుందని అంచనా వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో 6, 7, 8 పనులు పర్యవేక్షించిన నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ అక్రమాస్తుల చిట్టా అంతకంతకు పెరుగుతోంది. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అతన్ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే రూ. వందల కోట్ల విలువైన ఆస్తుల్ని గుర్తించిన అధికారులు.. కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకుని విచారిస్తున్న క్రమంలో మరికొన్ని ఆస్తుల్ని కనుగొన్నారు. జ్యుడీషియల్ రిమాండ్లో ఉన్న శ్రీధర్ను కోర్టు అనుమతితో ఏసీబీ అధికారులు ఐదు రోజుల కస్టడీకి తీసుకున్నారు. సోమవారం అతని బ్యాంకు లాకర్లను తెరిచారు. వాటిలో దొరికిన స్థిరాస్తుల పత్రాలు, బంగారం విలువ రూ.5 కోట్లపైనే ఉంటుందని అంచనా వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి సంబంధించి అరెస్టయిన మిగతా వారు కూడా అక్రమంగా సంపాదించిన సొమ్మును రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులుగా పెట్టినట్లు ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించారు. శ్రీధర్ కస్టడీ గడువు మంగళవారంతో ముగియనుంది. ఈ క్రమంలో కోర్టు అనుమతితో అతన్ని మరోసారి కస్టడీకి తీసుకుని ప్రశ్నించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అక్రమంగా ఆస్తులు కూడబెట్టారంటూ కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈగా పనిచేసిన శ్రీధర్పై ఏసీబీ అధికారులు ఈ నెల 11న కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అధికారుల సోదాల్లో పెద్ద ఎత్తున ఆస్తులు గుర్తించారు. వాటి విలువ మార్కెట్ లెక్కల ప్రకారం రూ. 150 కోట్ల మేర ఉంటుందని అంచనా. శ్రీధర్ను అరెస్టు చేసి రిమాండుకు తరలించిన అధికారులు తదుపరి దర్యాప్తులో భాగంగా న్యాయస్థానం అనుమతితో తమ కస్టడీలోకి తీసుకుని ఈనెల 20వ తేదీ నుంచి విచారిస్తున్నారు. దీనిలో భాగంగా ఎస్బీఐలో శ్రీధర్ పేరు మీద ఉన్న లాకర్ను ఆయన సమక్షంలోనే అధికారులు తెరిచారు. ఇందులో పెద్దఎత్తున ఆస్తిపత్రాలు, బంగారు ఆభరణాలు గుర్తించారు. వాటికి పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో చివరి రోజైన మంగళవారం మరికొన్ని లాకర్లు కూడా తెరిచే అవకాశం ఉంది.



## వీరనారి సాకలి ఐలమ్మ ముని మనవరాలు

# అంజలి దారుణ హత్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కన్న తల్లి అని చూడకుండా కుమార్తె దారుణానికి ఒడిగట్టింది. తన ప్రియుడు అతని సోదరుడితో కలిసి హత్య చేసింది. అయితే ఈ దారుణానికి పాల్పడిన ముగ్గురూ మైనర్లే కావడం విశేషం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సైబరాబాద్ పోలీస్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. కసాయి కూతురు కన్న తల్లి అని చూడకుండా ప్రియుడితో కలిసి హత్య చేయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఎల్బీనగర్లో నివాసముండే బాలిక తన ప్రియుడితో కలిసి తల్లి గొంతు నులిమి, తలపై కొట్టి హత్య చేసింది. తన ప్రేమ వ్యవహారం ఇంట్లో తెలిసి తల్లి మందలించిందనే కోపంతో ఈ దారుణానికి పాల్పడింది. తన ప్రియుడు, అతని తమ్ముడుతో కలిసి హత్యకు పాల్పడింది. కాగా బాలిక పదవ తరగతి చదువుతోంది. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ హత్యకు పాల్పడిన అందరూ మైనర్లే కావడం గమనార్హం. ఈనెల 19న ఇంట్లో నుంచి బాలిక తన ప్రియుడితో వెళ్లిపోయింది. దీంతో తన కూతురు కనిపించకపోవడం లేదంటూ తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనంతరం ప్రియుడు బాలికను తీసుకొచ్చి పోలీసులకు అప్పగించాడు. దీంతో పోలీసులు అతనికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ క్రమంలో తమ ప్రేమకు అడ్డు వస్తున్న తల్లిని చంపేయాలని కుమార్తె నిర్ణయించుకుంది. ప్రియుడు, అతని సోదరుడి సహాయంతో బాలిక తన తల్లిని హత్య చేసింది. కాగా ఈ ఘటన సోమవారం సాయంత్రం జరిగింది. తల్లి పూజ చేసుకుంటున్న సమయంలో కుమార్తె ప్రియుడు ఆమె మెడకు చున్నీ బిగించాడు. దీంతో అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో చనిపోయిందని అనుకున్నారు. అదే సమయంలో ట్యూషన్ నుంచి మృతురాలి చిన్న కూతురు ఇంటికి వచ్చింది. అమ్మ పూజ చేస్తూ కింద పడిపోయిందని నమ్మించారు. మాయమాటలు చెప్పి ఆమెను బయటకు పంపి మరోసారి ప్రియుడిని పిలిపించి సుత్తితో ఆమె తలపై మోది హత్య చేశారు. హత్య సమయంలో కుమార్తె ప్రియుడు.. మృతురాలికి మధ్య తీవ్ర పెనుగులాట జరిగింది. తన తల్లిని కిరాతకంగా హత్య చేస్తున్న సమయంలో ఏ మాత్రం జాలి లేకుండా కూతురు ప్రవర్తించింది.

# రైతులను ముంచి సంబరాలు చేసుకుంటారా

- ఏమి సాధించారని రైతు సంబరాలు చేసుకుంటున్నారు
- రైతును రాజును చేయాలన్న ఉద్దేశ్యంతో పంటకు పెట్టు బడి సాయంగా కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారు
- కేసీఆర్ గత 9 ఏండ్లలో రైతు బంధు ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో 11 విడతల్లో సుమారు 75,000 కోట్లు జమ చేసాడు ..
- కానీ ఏనాడు మీలాగ ఇంత హంగామా చేయలేదు
- మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రైతుల్ని నిండా ముంచి నమ్మిచ్చి మోసం చేసినందుకు సంబరాలు చేసుకోవాలా అని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మొదటి సారి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా ఎకరానికి 7500 కాకుండా 5000 ఇచ్చి, రెండో విడతా పూర్తిగా ఎగ్గొట్టి,మూడో పంటకు 4 ఎకరాల పైన ఉన్న రైతులందరికీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా ? సగం మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా ? అన్ని రకాల వడ్లకు బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్నాలకు అని మాటమార్చి బోనస్ ఎగ్గొట్టినందుకా? వరంగల్ రైతు డిక్లరేషన్ ఆటకెక్కించినందుకా ? రైతు భీమా ప్రీమియం కట్టనందుకా ? కౌలు రైతులకు ఇస్తానన్న రైతు భరోసా ఇంకా అమలు చేయనందుకా ? రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయకుండా రైతు నడ్డి విరుస్తున్నందుకా నాడు కేసీఆర్ పరిపాలనలో వ్యవసాయం పండగ అయితే...రేవంత్ రెడ్డి పరిపాలనలో వ్యవసాయం దండగ అయినందుకా ? సంవత్సరన్నర పరిపాలనలో 500 పైన రైతులు ఆత్మహత్య చేసుకున్నందుకా ?నీ పరిపాలనలో పండించిన ధాన్యం సకాలంలో అమ్ముకోలేక కల్లాల పై పిట్టల్లాగా రైతులు రాలిపోయినందుకా ?

ఎందుకు చేసుకోవాలి సంబరాలు రేవంత్ రెడ్డి ? కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని రైతు భరోసా వేసి సంబరాలు చేస్తున్నావు. రైతు సంబరాల్లో పిలిచిన రైతులెవ్వరు పాల్గొనటం లేదన్నారు. ఇది ఎన్నికల స్టంట్ గానే రైతులు చూస్తున్నారు. ఇప్పటికైనా సంబరాల పేరిట ఎన్నికల డ్రామాలు ఆపి రైతుల కిచ్చిన హామీలు నెరవేర్చు. ఎగ్గొట్టిన రైతు భరోసా వెంటనే ఇవ్వాలి. అందరూ రైతులకు 2 లక్షలు రుణమాఫీ చేయాలి.అన్ని రకాల వడ్లకు పాత సీజన్ లతో సహా రూ. 500 బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి అని రైతుల పక్షాన టిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

మల్కాజిగిరి సర్కిల్ - 28, కొటేషన్ నోటీసు

**కొటేషన్ నోటీసు నెం.03/EE-28/SBZ/GHMC/2025-26,** **తేది: 21-06-2025**

**పని పేరు:** జిమ్ పరికరాలు, నీటి బుడగలు, కార్యాలయ వినియోగ వస్తువులు మరియు డ్రోన్ సరఫరా **క్వాంటిటి: ఈచ్/డేస్/లీటర్. బిడ్స్ సమర్పించుటకు ప్రారంభ తేది మరియు సమయం :** 23-06-2025 ఉ॥ 11.30 గం॥లకు **బిడ్స్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం :** 26-06-2025 ఉ॥ 11.30 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్: 9184796465. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ అనగా http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 28 GHMC

**DIPR.RO.No.4052-PP/CL/Advt/1/2025-26 , Dt: 24-06-2025**

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, కాప్రా సర్కిల్-1, GHMC

'ఇ' ప్రొక్యూర్మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

**నిట్ నెం.GHMC/KC/E/1/6/2025-26,** **తేది: 24-06-2025**

**క్రమ సంఖ్య 1 నుండి 2. పని పేరు:** కాప్రా సర్కిల్-1, GHMCలో 6 బోనాలు పనులు & 1 కమ్యూనిటీ హాల్ పనులు. **అంచనా వ్యయం రూ. లక్షలలో: 39.35 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 25-06-2025 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు ముగింపు తేది మరియు సమయం:** 03-07-2025 ఉ॥ 11.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం: 06-07-2025 ఉ॥ 11.00 గం॥లకు. ప్రైస్ బిడ్ తెరచు తేది: 03-07-2025 ఉ॥ 11.00 గం॥లకు. 2. "GHMC, కాప్రా, సర్కిల్-01, వార్డ్ 01, OUT కాలనీ పార్క్ను థీమ్ పార్క్గా అభివృద్ధి చేయడం" అంచనా వ్యయం: రూ. లక్షలలో: రూ. 39.35 లక్షలు. దరఖాస్తు జారీ ప్రారంభ తేది: 25-06-2025 ఉ॥ 11.00 గం॥లకు. దరఖాస్తు జారీ ముగింపు తేది: 03-07-2025 ఉ॥ 11.00 గం॥లకు. కొటేషన్స్ స్వీకరణకు ప్రారంభ తేది: 25-07-2025 ఉ॥ 11.30 గం॥లకు. కొటేషన్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం: 03-07-2025 ఉ॥ 11.30 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కాప్రా సర్కిల్-1, GHMC, ఇసిఐఎల్, హైదరాబాద్, సెల్ నెం. 9989930401. మరిన్ని వివరాలను https://tender.telangana.gov.in లో చూడవచ్చు మరియు వివరణాత్మక కోట్లను GHMC వెబ్సైట్: https://ghmc.gov.in నుండి పొందవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కాప్రా సర్కిల్-1, GHMC

**DIPR.RO.No.4086-PP/CL/Advt/1/2025-26 , Dt: 24-06-2025**

# రక్షణ వ్యవస్థలో భారత్ రారాజు కావాలి!

భారతదేశానికి అత్యంత శక్తివంతమైన రక్షణ ఆయుధాలు, ఆధునిక సాంకేతికత నిర్మాణం అవసరం. ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల నేపథ్యంలో, భారత్‌కు రక్షణ రంగాన్ని మరింత బలంగా తీర్చిదిద్దాల్సిన అత్యవసరం ఏర్పడింది. భారత్ భౌగోళికంగా ఎంతో కీలక స్థితిలో ఉన్న దేశం. చుట్టుపక్కల ఉన్న పాకిస్థాన్, చైనా లాంటి దేశాల నుంచి ఎప్పుడైనా ముప్పు పొంచి ఉంది. పైగా ప్రపంచంలో మార్త్రక వాతావరణం పెరుగుతోంది. ఇటు రష్యా-ఉక్రైన్ యుద్ధం, అటు ఇరాన్-ఇజ్రాయెల్ సమస్య, మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు చూస్తే ఎప్పుడెప్పుడు ఏదైనా యుద్ధ పరిస్థితి తలెత్తుతుందో చెప్పలేం.

అందువల్ల భారత్ 5వ, 6వ, 7వ తరం రక్షణ సాంకేతికతను సిద్ధం చేసుకోవాలి. సూపర్ సోనిక్, హైపర్‌సోనిక్ క్షిపణులు, అత్యాధునిక ఫైటర్ జెట్లు, ఉపగ్రహాల ఆధారిత మానిటరింగ్ వ్యవస్థలు, డిఫెన్స్ షీల్డ్‌లు అత్యవసరంగా అవసరం. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ప్రపంచ దేశాలు నిర్మిస్తున్న ఎస్ -400, ఎస్ -500, ఎస్ -550, ఎస్-600 వంటివాటిని భారత్ సైతం రూపొందించుకోవాలి.

ఎస్ -400 ట్రయంఫ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను రష్యా అభివృద్ధి చేసింది. ఇది ఎక్కువ దూరం నుంచి వచ్చే క్షిపణులను, యుద్ధ విమానాలను, డ్రోన్‌లను, క్రూయిజ్ మిస్సైల్‌లను ఛేదించగలదు. భారత్ ఇప్పటికే రష్యా నుంచి ఈ వ్యవస్థను కొంత భాగంగా పొందింది. ఎస్ -500 వ్యవస్థ మరింత ఆధునికం. ఇది అతి ఎక్కువ పరిధిలో శత్రు విమానాలు, శాటిలైట్‌లు, హైపర్‌సోనిక్ క్షిపణులను చేదించగలదు. ఎస్ -550, ఎస్ -600 వంటివి రాబోయే రోజుల్లో ప్రపంచం చర్చించబోయే అత్యంత అధునతమైన రక్షణ వ్యవస్థలు. వీటిలో ముఖ్యంగా ఎస్ -600 వ్యవస్థను రష్యా రహస్యంగా అభివృద్ధి చేస్తోంది. ఇది అంతరిక్షం నుంచి వచ్చే ముప్పులను కూడా ఎదుర్కొనే సామర్థ్యం కలిగి ఉంటుంది. శత్రు శాటిలైట్‌లను కూడా లక్ష్యంగా చేసుకోవచ్చు.

భారత్ ఇప్పటికే కొన్ని అడుగులు వేసింది. రాఫెల్ వంటి విమానాలను ఫ్రాన్స్ నుంచి దిగుమతి చేసుకుంది. ఇవి అత్యాధునిక రాడార్ వ్యవస్థ, స్టెల్త్ లక్షణాలు కలిగి ఉంటాయి. అలాగే సుఖోయ్-30, మిగ్-29 వంటి యుద్ధ విమానాలు రష్యా నుంచి దిగుమతి చేసుకుంది. వీటితో పాటు భారత్ తన స్వంతంగా హల్తేజ్, తేజస్ వంటి యుద్ధ విమానాలను అభివృద్ధి చేసింది. కానీ దీన్ని ఇంకా 5వ తరం స్థాయికి తీసుకెళ్లాలి.

భారత్ ఒకవైపు భారీ మొత్తంలో ఆయుధాలు కొనుగోలు చేస్తూ, మరోవైపు ఆ దేశాల్లో పెట్టుబడులు పెట్టి వ్యూహాత్మక భాగస్వామ్యం పెంపొందించాలి. తద్వారా ఆయా దేశాలు భారత్‌కి రహస్యమైన సాంకేతికతను ఇవ్వడానికి ఆసక్తి చూపుతాయి. ప్రస్తుతం ప్రపంచం సంపూర్ణ ఆయుధ స్వావలంబనపై దృష్టి పెడుతోంది. భారత్ కూడా అదే దిశగా నడవాలి.

ప్రపంచంలో యుద్ధాలు మారుతున్నాయి. కేవలం రణరంగంలోనే కాకుండా, స్పేస్ వార్, సైబర్ వార్, డ్రోన్ వార్ లాంటి కొత్త ముప్పులు వస్తున్నాయి. అందుకే 5వ, 6వ, 7వ తరం ఆయుధాలు అత్యవసరం. వీటిలో రాడార్‌కి కనిపించని స్టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే ఆయుధాలు, స్మార్ట్ డ్రోన్లు, ఉపగ్రహ నిఘా వ్యవస్థలు ఉంటాయి.

భవిష్యత్తులో డ్రోన్ల శక్తి మరింత పెరుగుతుంది. ప్రస్తుతం భారత్ యుద్ధ డ్రోన్ల అభివృద్ధిలో ముందడుగు వేసింది. ఇజ్రాయెల్ నుంచి హెరాన్, అమెరికా నుంచి ప్రిడేటర్ డ్రోన్లు దిగుమతి చేసుకుంటోంది. కానీ దేశీయంగా స్మార్ట్ డ్రోన్ల తయారీ, వాటి ద్వారా నిఘా, లక్ష్య ఛేదన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి.

దేశీయంగా ఆయుధాలు తయారుచేసే విధంగా ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించాలి. స్టార్ట్‌అప్స్, పరిశోధన సంస్థలకు పెట్టుబడి పెంచాలి. డీఆర్‌డీఓ, ఇస్రో, హిందుస్థాన్ ఏరోనాటిక్స్, భరత్ ఎలక్ట్రానిక్స్ లాంటి సంస్థల సామర్థ్యాన్ని మరింత విస్తరించాలి. వీటితో పాటు కృత్రిమ మేధస్సు ఆధారిత ఆయుధాలు అభివృద్ధి చేయాలి. ఏ ఐ ఆధారిత రాడార్‌లు, క్షిపణి నియంత్రణ వ్యవస్థలు, యుద్ధ డ్రోన్లు తదితరాలను అభివృద్ధి చేయాలి. దీని ద్వారా తక్కువ మానవ జోక్యం ఉండే విధంగా యుద్ధాల్లో విజయం సాధించవచ్చు.

భారత్ అమెరికా, ఫ్రాన్స్, రష్యా, ఇజ్రాయెల్, జర్మనీ లాంటి దేశాలతో రక్షణ ఒప్పందాలు మరింత బలోపేతం చేయాలి. క్వాడ్, బ్రిక్స్, ఎసియాన్ లాంటి ఫోరమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి. సముద్ర రక్షణకు అత్యవసరంగా ఆధునిక నౌకాదళాన్ని సిద్ధం చేయాలి. భారత్ ప్రస్తుతం ఐ ఎన్ ఎస్ విక్రమాదిత్య, ఐ ఎన్ ఎస్ విక్రాంత్ వంటి ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్లను కలిగి ఉంది. కానీ మరిన్ని ఆధునిక యుద్ధ నౌకలు, సబ్‌మెరైన్లు అవసరం. దీంతో భారత్ 7వ పెద్ద సముద్ర శక్తిగా ఎదగవచ్చు.

భవిష్యత్తులో హైపర్‌సోనిక్ క్షిపణులు కీలకం. ఇవి శబ్ద వేగానికి ఐదు రెట్లు వేగంగా ప్రయాణించగలవు. భారత్ ఇప్పటికే ఈ టెక్నాలజీపై పరిశోధనలు చేస్తోంది. దీనిని వేగంగా అభివృద్ధి చేయాలి.

ఉపగ్రహ నిఘా, యుద్ధ శాటిలైట్‌లు, వ్యోమ అంతరిక్ష ఆయుధాల అభివృద్ధి ద్వారా భారత్ తన అంతరిక్ష శక్తిని పెంపొందించుకోవాలి. స్పేస్ వార్‌కి సన్నద్ధమవ్వాలి.

భారత్ ఒకవైపు విదేశాల నుంచి ఆధునిక ఆయుధాలు కొనుగోలు చేస్తూనే, మరోవైపు దేశీయ తయారీ సామర్థ్యాన్ని పెంచాలి. సాంకేతిక మార్పిడి ద్వారా, పెట్టుబడుల ద్వారా ప్రపంచ దేశాలను ఆకర్షించాలి. 5వ, 6వ, 7వ తరం ఆయుధాలను భారత్ తన శాస్త్రవేత్తల కృషితో దేశంలోనే అభివృద్ధి చేయాలి. అప్పుడే భారత్ గమనించదగ్గ సైనిక శక్తిగా ఎదుగుతుంది. దేశ భద్రతకు, ప్రపంచంలో భారత ప్రతిష్ట పెరిగేందుకు ఇదే మార్గం.మనం చెప్పుకునే ఆత్మ నిర్భర భారత్ గా రక్షణ వ్యవస్థలో కూడా ఎదిగితేనే భారత్ ప్రపంచ శక్తిగా అవతరించగలదు.



# ట్రంప్...నీకు నోబుల్ కావాలా?

■ ట్రంప్‌కు శాంతి నోబుల్ కావాలా? ■ అమెరికా యుద్ధాల వెనుక అసలైన లక్ష్యం ఏమిటి?
■ అణు ఆయుధాల ముందు అమెరికా కూడా వెనుకడుగు?
■ సూపర్ పవర్ స్థానానికి నైతికత అవసరం! ■ శాంతిని పునాదిగా చేసుకోని శాంతి బహుమతి?

తేజస్వి
హైదరాబాద్

ట్రంప్ కొత్త పాట అందుకున్నాడు. అదే తనకు నోబుల్ శాంతి బహుమతి కావాలని! ఒక పక్క పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ మునీర్ తో భేటి అయ్యి, భారత్- పాక్ ల మధ్య యుద్ధ శాంతికి తానే కారణమని,దాన్ని ప్రపంచం గుర్తించాలని తహతహలాడుతున్నాడు.అధికారంలోకి వచ్చినప్పటి నుండి ట్రంప్ చర్యలు ప్రపంచాన్ని పక్కన పెడితే స్వయంగా అమెరికన్లే వ్యతిరేకించేలా పరిణామం చెందుతూ ఉన్నాయి. ఆ వ్యతిరేకతకు సమర్థింపుగా ముందు నుండే అమెరికా ఫస్ట్' అనే నినాదం ఎత్తుకున్నాడు. ట్రంప్ అనే కాదు అమెరికా నాయకుల ప్రవర్తన ఎప్పుడూ ఒక ఆధిక్య,ఆధిపత్య ధోరణిని ప్రదర్శిస్తూనే ఉంది.

అమెరికా ఇప్పుడు సూపర్ పవర్ గా ఎదగడానికి అనేక విషయాలు కలిసి వచ్చాయి. ప్రపంచాన్ని దిగ్భ్రమకి గురి చేసేలా ఫ్రాన్స్, స్పెయిన్ ,డచ్ సమిష్టి సహకారంతో బ్రిటన్ మీద విజయం సాధించిన క్రమం నుండి నేటి వరకూ అమెరికా దాదాపు 104 యుద్ధాలు చేసింది. నిజానికి అమెరికా భౌగోళిక స్థితే అమెరికా ఇంత గొప్పగా ఎదగడానికి కారణం కావొచ్చు.ప్రపంచంలో ప్రతి దేశం ఎక్కువ సమస్యలు ఎదు-ర్కునేది సరిహద్దు ప్రాంతాల వల్లే. ఆ సరిహద్దుల గొడవలు వనరుల కోసం కావొచ్చు, ఆధిపత్యం కోసం కావొచ్చుబీ చివరకు ప్రతీకార ధోరణిలోకి మారి 'కన్నుకు కన్ను,పన్నుకి పన్ను'గా మారి చివరకు ఆ దేసాలన్నింటిని నాశనం చేస్తున్నాయి. ఈ విషయంలో అమెరికా అదృష్టం ఉన్న దేశం. ఎందుకంటే అమెరికాకి సరిహద్దు దేశాలు రెండే. ఒకటి మెక్సికో,రెండోది కెనడా. మరి చైనా లాంటి దేశానికి 14 సరిహద్దు దేశాలు, భారత్ కి 9బీ ఇలా ఈ సంఖ్యా పెరిగే కొద్ది తలనొప్పులు ఎక్కువవుతాయి.కెనడా,మెక్సికో ల మధ్య మరి గాఢమైన స్నేహం లేకపోయినా వ్యూహాత్మక సంబంధాలు ఉంటూనే ఉన్నాయిబీ కానీ ఆ రెండు కలిసి అమెరికాకి చెక్ పెట్టేంత బలం మాత్రం లేదు. అందుకే అమెరికా ఒక్క సూపర్ పవర్ గా తన స్థానాన్ని నిలుపుకోవడానికిబీ రక్షణ వ్యవస్థ, సహజ వనరులు, ఆయిల్ వంటి వాటిని బలపరచడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది. సరే ఇవన్ని అమెరికాకి కలిసొచ్చాయి.అందుకే అమెరికా ఆట అంటే ఆట ,పాట అంటే పాటగా మారింది. మరి అమెరికా కులాసాగా కూర్చుందా అంటే లేదు. ఎన్నో యుద్ధాలు చేసింది. పైకి ఏదో ప్రపంచాన్ని ఉద్దరించే వ్యాఖ్యలు చెప్పుకున్నా,అమెరికా లోపలి ఎత్తుగడలే వేరు. దీనికి గతంలో అమెరికా చేసిన యుద్ధాలే తార్కాణం.

**ఇరాక్ యుద్ధం:**

2003లో అమెరికా నేతృత్వంలో ఇరాక్‌పై పెద్ద యుద్ధం జరిగింది. ఇది ఇటీవలి ప్రపంచ చరిత్రలో అత్యంత చర్చనీయాంశమైన, వివాదాస్పదమైన యుద్ధం. అమెరికా అధికారికంగా తెలిపిన కారణాలు ఒకరకంగా ఉంటె ,వాస్తవంగా ఉన్న అంతర్గత, ఆర్థిక, భౌగోళిక కారణాలు మరోరకంగా ఉన్నాయి. అధికారిక కారణాలు అమెరికా అప్పటి అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ.

**బుష్ స్పష్టంగా చెప్పిన అధికారిక కారణాలు ఇవే:**

ఇరాక్ వద్ద ప్రాణాంతక ఆయుధాలు ఉన్నాయి.సద్దాం హుస్సేన్ అల్కాయిదా వంటి ఉగ్రవాద సంస్థలకు సహకారం అందిస్తున్నాడు

ఇరాక్ లో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ తీసుకురావాలి, అక్కడి ప్రజలను నియంతృత్వ పాలన నుంచి విముక్తి చేయాలి .ఈ కారణాలు ప్రపంచానికి చెప్పడం ద్వారా అమెరికా తమ యుద్ధాన్ని న్యాయబద్ధం చేసుకుంది.

అంతర్గత, ఆర్థిక, రాజకీయ కారణాలు:

అసలైన లక్ష్యాలు, వ్యూహాలు బయటకు స్పష్టం చేయలేదు . వాటిని అనేక పరిశోధకులు, అంతర్జాతీయ రాజకీయ నిపుణులు బయటపెట్టారు.

**అయిల్ (నూనె) నియంత్రణ:**

ఇరాక్ ప్రపంచంలోనే ఐదవ స్థానంలో ఎక్కువ ఆయిల్ నిల్వలు కలిగిన దేశం. సద్దాం హుస్సేన్ ఆ ఆయిల్ రిజర్వులను అమెరికా, బ్రిటన్ కంపెనీలకు లాభంగా ఇవ్వడం లేదు. పైగా, ఆయన కొన్ని డీల్స్‌లో అమెరికన్ డాలర్‌ను పక్కన పెట్టి, యూరో కరెన్సీలో చెలామణీ చేయాలని ప్రయత్నించారు. ఇది అమెరికా ఆర్థిక దృష్టిలో అత్యంత ప్రమాదకరం.

**పెట్రోడాలర్ వ్యవస్థ రక్షణ:**

ప్రపంచ ఆయిల్ మార్కెట్ డాలర్ మీద ఆధారపడాలి అన్నది అమెరికా అసలైన లక్ష్యం. సద్దాం యూరోను ప్రవేశపెట్టే ప్రయత్నం వల్ల అమెరికా డాలర్ స్థిరత్వం దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే ఆయిల్ మార్కెట్‌ను నియంత్రించాలన్న వ్యూహంతో అమెరికా ముందుకు వచ్చింది.

**మధ్యప్రాచ్యంలో ప్రభావం పెంచుకోవడం:**

అమెరికా ఐరన్, చైనా, రష్యా వంటి దేశాలకు వ్యతిరేకంగా రాజకీయంగా, సైనికంగా ప్రభావం పెంచుకోవాలి. మధ్యప్రాచ్యం లో ఆయిల్ వల్లే ఆ ప్రాంతం అంత ప్రాధాన్యం పొందింది. అందుకే ఇరాక్‌ను కంట్రోల్ చేయాలన్నది అమెరికా వ్యూహం.

**రక్షణ పరిశ్రమకు లాభాలు:**

అమెరికాలో రక్షణ పరిశ్రమ (అస్త్రశస్త్ర ఉత్పత్తి కంపెనీలు) రాజకీయం మీద ప్రభావం చూపుతాయి. యుద్ధాలు జరిగితే ఆయుధాల అమ్మకాలు పెరుగుతాయి. అందుకే ఇలాంటి యుద్ధాలకు పాల్పడితే ఆర్థికంగా మిలటరీ కంపెనీలకు లాభాలు.

**సొంత రాజకీయ లాభాలు:**

జార్జ్ బుష్ ప్రభుత్వానికి 9/11 దాడుల తర్వాత ప్రజల మద్దతు తగ్గింది. అలా తగ్గిన ప్రజాస్వామ్య మద్దతు తిరిగి పొందడానికి దేశభద్రత పేరుతో యుద్ధం మొదలుపెట్టారు. ఇలా ఇరాక్ యుద్ధం పూర్తిగా తన స్వార్థం కోసమే అమెరికా చేసింది.

**ఆఫ్ఘనిస్తాన్ యుద్ధం:**

2001లో అమెరికా అఫ్ఘానిస్తాన్‌పై యుద్ధాన్ని ప్రకటించింది. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత పెద్ద యుద్ధంగా నిలిచింది. సుమారు 20 సంవత్సరాల పాటు సాగిన ఈ యుద్ధానికి అధికారిక కారణాలు ఒక్కవైపు ఉంటే, నిజమైన అంతర్గత, రాజకీయ, ఆర్థిక ఉద్దేశాలు మరోవైపు ఉన్నాయి.

అధికారిక కారణాలు

అమెరికా ప్రభుత్వం ప్రకటించిన అధికారిక కారణాలు ఇలా ఉన్నాయి:

9/11 ఉగ్రదాడులకు ప్రతీకారం:

2001 సెప్టెంబర్ 11న అమెరికాలో జరిగిన వరల్డ్ ట్రేడ్ సెంటర్ దాడుల్లో వేల మంది చనిపోయారు. ఈ దాడులకు ప్రధాన నిందితుడు ఒసామా బిన్ లాడెన్ అని, అతను అఫ్ఘానిస్తాన్‌లో తలదాచుకున్నాడని అమెరికా ప్రకటించింది.

**అల్కాయిదా నిర్మూలన:**

ప్రపంచాన్ని ఉగ్రవాదం నుంచి కాపాడాలంటే, అల్కాయిదా సంస్థను పూర్తిగా అణిచివేయాల్సిందే అని చెప్పారు.

టాలిబాన్ ప్రభుత్వం తొలగింపు:

అఫ్ఘానిస్తాన్‌ను పాలిస్తున్న టాలిబాన్ ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం ఇస్తోంది. అందుకే ఆ ప్రభుత్వాన్ని కూలదోసి ప్రజాస్వామ్యాన్ని తీసుకురావాలని పేర్కొన్నారు. వాస్తవ అంతర్గత, ఆర్థిక, రాజకీయ కారణాలు

**అమెరికా నిజమైన లక్ష్యాలు మాత్రం పూర్తిగా వేరే:**

మధ్య ఆసియా ప్రభావం పెంచుకోవడం:

అఫ్ఘానిస్తాన్ భౌగోళికంగా చాలా కీలకమైన దేశం. ఇది చైనా, ఇరాన్, మధ్య ఆసియా ఆయిల్ మరియు గ్యాస్ రిజర్వులకు దగ్గరగా ఉంది. అక్కడ సైనిక స్థావరాలు ఏర్పాటుచేసుకోవడం ద్వారా అమెరికా తన వ్యూహాత్మక ప్రభావాన్ని విస్తరించుకోవచ్చు.

వనరులపై నియంత్రణ:

అఫ్ఘానిస్తాన్‌లో దాగి ఉన్న ఖనిజాలు, రేర్ ఎర్త్ మినరల్స్ ప్రపంచానికి ఎంతో అవసరం. ముఖ్యంగా లిథియం వంటి విలువైన వనరులు అక్కడ ఉన్నాయి.

**అఫీయం పై ప్రభావం:**

ప్రపంచ హెరాయిన్ తయారీకి అఫ్ఘానిస్తాన్ మూలస్థానం. అఫీయం వ్యాపారంలో కీలక పాత్ర పోషించి, ఆర్థికంగా లాభపడే వ్యూహం అమెరికాకు ఉంది.

రక్షణ పరిశ్రమ ప్రయోజనాలు:

అమెరికాలో అస్త్రాలు, సైనిక వస్తువులు తయారు చేసే కంపెనీలకు యుద్ధం ద్వారా పెద్ద మొత్తంలో లాభాలు వస్తాయి. దీని వల్ల ఆ పరిశ్రమకు వెనకపాటు లేకుండా అమెరికా ఈ యుద్ధాన్ని కొనసాగించింది.

**అంతర్జాతీయ రాజకీయ ప్రాభవం:**

ఉగ్రవాదం నిర్మూలన పేరుతో ఇతర దేశాలను కూడా తన అనుకూలంగా మార్చుకోవడం, ప్రపంచ రాజకీయంలో ఆధిపత్యం పెంచుకోవడం లక్ష్యం. అమెరికా చెప్పిన ఉగ్రవాద నిర్మూలన, ప్రజాస్వామ్యం వంటి నినాదాలు ఒక వైపు ఉంటే, వాస్తవంగా భద్రతా వ్యూహం, ఖనిజ సంపద, పొరుగు దేశాలపై ప్రభావం పెంచుకోవడమే అసలైన లక్ష్యం. 20 ఏళ్ల యుద్ధం తర్వాత కూడా అఫ్ఘానిస్తాన్ లో శాంతి రావడం లేదు, అమెరికా ఆశించిన విధంగా పూర్తిస్థాయిలో ప్రయోజనం దక్కలేదు.

**సిరియా యుద్ధం :**

సిరియా యుద్ధం (2011%-%ప్రస్తుతం) అమెరికా చెప్పిన అధికారిక కారణాలు

**ఐసిస్ నిర్మూలన:**

ఉగ్రవాద సంస్థ ఐసిస్ దాడులను ఆపడం. బషర్ అల్-అసద్ ప్రభుత్వంపై ఒత్తిడి: సిరియా అధ్యక్షుడు అసద్ పాలనపై రసాయన ఆయుధ దాడులు చేస్తున్నారని అతన్ని తొలగించడం. ప్రాంత భద్రత కోసం చురుకైన పాత్ర: మధ్యప్రాచ్యంలో ఉగ్రవాదం పెరగకుండా నియంత్రించడం. వాస్తవ కారణాలు అయిల్ వనరుల నియంత్రణ: సిరియాలోని విలువైన ఆయిల్ ఫీల్డ్స్ పై ప్రభావం కలిగి ఉండడం. ప్రత్యర్థి దేశాల ప్రభావాన్ని తగ్గించడం: రష్యా, ఇరాన్ ప్రభావాన్ని సరిహద్దులలో తగ్గించడం. కుర్దిష్ గ్రూపులకు మద్దతు: ఆయిల్ ప్రాంతాలపై నియంత్రణ కోసం కుర్దిష్ లను ప్రోత్సహించడం.

**ఇజ్రాయెల్ భద్రత:**

సరిహద్దులో శాంతి కాపాడుకోవడం. సైనిక స్థావరాల ఏర్పాటు: సిరియాలో బేస్‌లు నెలకొల్పడం.

**వియత్నాం యుద్ధం (1955-1975)**

**1. అధికారిక కారణాలు**

కమ్యూనిస్టు విస్తరణను ఆపడం: సోవియట్ యూనియన్ మరియు చైనాతో కలిసి కమ్యూనిజం పెరుగుతున్నందున దీన్ని నిరోధించడం. ప్రజాస్వామ్య ప్రభుత్వాలను కాపాడటం: దక్షిణ వియత్నాంలో స్వతంత్ర ప్రభుత్వం నిలుపుకోవడం.

**2. వాస్తవ కారణాలు**

అమెరికా సైనిక, రాజకీయ ఆధిపత్యం: ఆసియా ప్రాంతంలో అమెరికా ప్రభావం పెంచుకోవడం. కమ్యూనిస్టుల వ్యాప్తిని ఆపడం ద్వారా సాంకేతిక, ఆర్థిక ప్రయోజనాలు: ప్రపంచ వ్యాప్తంగా స్వాధీనం సాధించేందుకు ప్రయత్నం. అంతర్జాతీయ ప్రతిబంధకాలు: చైనా, సోవియట్ యూనియన్ దాడి విస్తరణను నిరోధించడం. యుద్ధ పరిశ్రమకు లాభాలు: రక్షణ పరిశ్రమకు భారీ ఆదాయం.

**ఫలితం ఏంటంటే :**

20 లక్షల మంది వియత్నాం ప్రజలు, 58,000 అమెరికా సైనికులు ప్రాణాలు కోల్పోయారు. వియత్నాం దేశం 1975లో కమ్యూనిస్టు ప్రభుత్వ ఆధిపత్యంలోకి వచ్చింది. అమెరికా దేశీయ రాజకీయాల్లో తీవ్ర నష్టాలు, విశ్వసమ్మకం తగ్గిపోయింది. యుద్ధంలో ఒడిదుడుకులు, సామాజిక అసమతుల్యతలు పెరిగాయి.

**ఇరాన్ యుద్ధం :**

ఇరాన్ మధ్యప్రాచ్యంలో ఒక ముఖ్యమైన దేశంగా ఉంది. 1979లో ఇస్లామిక్ రిపబ్లిక్‌గా స్థాపించబడిన తర్వాత, ఈ దేశం తన ప్రభావాన్ని పెంచుకోవడానికి కృషి చేస్తోంది. సిరియా, యెమెన్, ఇరాక్ వంటి ప్రదేశాలలో పరోక్ష మద్దతు ఇచ్చి, ప్రాంతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది.

ఇప్పటికే ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు చాలా ఎక్కువయ్యాయి. అమెరికా ఇరాన్ యొక్క అణు ఆయుధ ప్రోగ్రామును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అంతేకాక, ఇరాన్ సముద్ర మార్గాల్లో ముఖ్యమైన హోర్మూజ్ జలసంధిని నియంత్రిస్తోంది. దీనివల్ల ప్రపంచ వాణిజ్యం, ముఖ్యంగా ఆయిల్ సరఫరాకు ముప్పు ఏర్పడుతుందని అమెరికా భావిస్తోంది. 2020లో ఇరాక్ లోని ఒక సైనిక దాడిలో ఇరాన్ ప్రముఖ జనరల్ కాసెం సులేమాని హతమయ్యారు. దీని కారణంగా ఇరాన్ తీవ్ర ప్రతీకారం వ్యక్తం చేసింది. అప్పటినుండి ఇద్దరు దేశాల మధ్య చిన్న చిన్న సైనిక ఘర్షణలు కొనసాగుతున్నాయి. అధికారికంగా అమెరికా ఇరాన్‌పై తీసుకునే చర్యలు ఉగ్రవాద నిర్మూలన, భద్రతా కారణాలనే ఆధారంగా చూపిస్తుంది.

కానీ వాస్తవానికి, ఇరాన్‌పై ప్రభావం పెంచుకోవడం, మధ్యప్రాచ్యంలో తన వ్యూహాత్మక ప్రయోజనాలను పరిపాలించడం, అలాగే రష్యా, చైనా వంటి ఇతర శక్తులపై ఒత్తిడి పెట్టడం ప్రధాన ఉద్దేశాలనే ఉంది. ఈ ఉద్రిక్తతల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతోంది. ఆయిల్ ధరలు పెరుగుతున్నాయి. సముద్ర మార్గాల్లో భద్రతకు అనిశ్చితి ఏర్పడింది. మధ్యప్రాచ్యంలో ఉన్న దేశాలు ఈ పరిస్థితులను చాలా జాగ్రత్తగా చూస్తున్నాయి.

అమెరికాకి నార్త్ కొరియా,పాక్ లతో మాత్రం ఎందుకు స్నేహం ?

ఉత్తర కొరియా మరియు పాకిస్తాన్ రెండూ అణు ఆయుధాలతో సాధారణ యుద్ధాలను చాలా ప్రమాదకరంగా మార్చేస్తాయి. అణు ఆయుధాల వల్ల పెద్ద మానవ నష్టం, భౌగోళిక ధ్వంసం సంభవించే ప్రమాదం ఉంది. అందువల్ల, ఆ దేశాలతో ప్రత్యక్ష యుద్ధం అంటే ప్రపంచవ్యాప్తంగా భారీ సాయుధ యుద్ధ ప్రమాదం కలుగుతుంది.అమెరికా, ఉత్తర కొరియా మధ్య కొంతమేర మౌలిక ఒప్పందాలు, చర్చలు కొనసాగుతున్నాయి. పాకిస్తాన్ కూడా అణు ఆయుధాలతో కూడిన దేశంగా తన సొంత భద్రతా వ్యూహాలు చేపడుతోంది.అణు ఆయుధాల శక్తి వల్ల ఉత్తర కొరియా, పాకిస్తాన్‌లతో అమెరికా ప్రత్యక్ష యుద్ధం జరపడం చాలా ప్రమాదకరం. దీనివల్ల ప్రపంచం భారీ సాయుధ యుద్ధానికి సిద్ధమవుతుంది. అందుకే యుద్ధం కాకుండా ఒప్పందాలు, చర్చలు, ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా తెలివిగా సాగుతుంది అమెరికా ఈ దేశాలతో.

**ఇప్పుడు కావాలా నోబుల్ ?**

ప్రపంచంలో కేవలం సహజ వనరుల కోసం, చమురు కోసం, ప్రాంతాలను ఆక్రమిస్తూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించడం కోసం, రేర్ ఎర్త్ మినరల్స్ కోసం మాత్రమే పాకులాడే అమెరికాకి అంటే ,దాని ప్రతినిధి ట్రంప్ కి నోబుల్ ఇవ్వాలా? ఏ ప్రపంచ శాంతి కోసం అమెరికా నిలబడింది? ప్రతి దేశానికి తానూ పోలీస్ లా వ్యవహరిస్తాననే అమెరికా ధోరణిని మిగిలిన దేశాలు ఎప్పటికి అంగికరించలేవు.ప్రతి దేశానికి తన స్వయంప్రతిపత్తి కావాలి.ఇతర దేశాలకు తమ పరిధిలో హక్కులు,అధికారాలు ఉంటాయని ట్రంప్, ఇకముందు వచ్చే అమెరికా ప్రతినిధులు గుర్తిస్తే తప్ప అమెరికాను మిగిలిన దేశాలు సూపర్ పవర్ గా భవిష్యత్తులో ఒప్పుకునే పరిస్థితులు ఉండవు. అందుకే%ొ%.ఓ అమెరికా, ఓ ట్రంప్ %ొ%,తస్మాత్ జాగ్రత్త!



# పనుల్లో, పని తీరులో వేగం పెరగాలి!

గరిమెళ్ల రామకృష్ణ,
7569972058.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా ' సుపరిపాలనలో తొలి అడుగు ' పేరుతో వెలగపూడి రాష్ట్ర సచివాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఒక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అన్నీ చేశామని చెప్పడం లేదు కానీ ఊహించిన దానికంటే ఎక్కువే చేశామని అన్నారు. ముఖ్యమంత్రి గారు వాస్తవం చెప్పినా కొన్ని వైఫల్యాలు సమీక్షించు కోవలసిన అవసరం ఉందని చెప్పక తప్పదు.ముఖ్యంగా ముఖ్యమంత్రి గారే తరుచు ప్రస్తావిస్తున్న మంత్రుల పనితీరు ఇప్పటికీ నిరుత్సాహపరుస్తుంది. కొద్ది రోజుల క్రితం ఒక ప్రముఖ తెలుగు దినపత్రికలో ఇదే అంశంపై ఘాటైన విమర్శలతో ముందు పేజీలో వివరాలతో సహా ప్రచురించారు. కీలక శాఖల మంత్రుల పనితీరు చాలా పేలవంగా ఉంది.

మంత్రులు తమ శాఖల్లో ఇప్పటికీ పట్టు సాధించ లేదన్నది నిజం.అలాగే వారిని బాధ్యులుగా నియమించిన జిల్లాలకు వెళ్ళి అధికారులు,ప్రజాప్రతినిధులతో నిర్వహించవలసిన అధికారిక సమావేశాలు కూడా జరగడం లేదు! దీంతో అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య అంతరం పెరిగిపోతున్న వైనం మంత్రులు గుర్తించడం లేదు! ఇప్పటికీ చాలామంది హైదరాబాద్ లోనే నివాసం ఉండటం, వారాంతంలో హైదరాబాద్ వెళ్ళిపోవడం మరో ప్రతిబంధకం! నిజానికి ముఖ్యమంత్రి గారు కూడా ఈ విషయంలో దృష్టి సారించలేదన్న అనుమానం కలుగుతుంది!

నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్న కూటమి కీలక నేత ఏదో మొక్కుబడిగా పాల్గొని,వెంటనే హైదరాబాద్ వెళ్ళిపోయారన్న వార్త పత్రికల్లో వచ్చింది.ప్రకటనలు చాలా గంభీరంగా ఉంటాయి,ఆచరణలో డొల్లతనం బయట పడతాంది! ముఖ్యమంత్రి గారు క్షేత్రస్థాయి పర్యటనలు చేయమని మంత్రులకు పలుమార్లు చెప్పారు.ఆ దిశగా మంత్రులు కదిలిన దాఖలాలు మృగ్యం! రాయలసీమకు చెందిన ఒక పార్లమెంట్ సభ్యుడు ఈ నెల అయిదవ తేదీన హైదరాబాద్ లో ఓ స్టార్ హోటల్ లో మొక్క నాటినట్లు ట్వీట్ చేశారు!

అసలే ఆయనది పూర్తిగా వర్షాభావ ప్రాంతం,మొక్కలు ఆయన నియోజకవర్గంలో పెద్దయెత్తున నాటాలి.అలాంటిది హైదరాబాదులో,అదీ ఒక స్టార్ హోటల్ లో నాటానని ట్వీట్ చేయడం ఏ విధంగా అర్థం చేసుకోవాలి? ఈ పోకడలకు తెర దించకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది! ఇక ఎమ్మెల్యేల పనితీరు పార్టీ కార్యకర్తలకే మింగుడుపడని దుస్థితి నెలకొంది. అధినేత కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని పదే పదే హెచ్చరిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఆ పైన వైకాపా కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.నియోజకవర్గాల్లో పలు గ్రామాల్లో కార్యకర్తలు గ్రూపులుగా ఏర్పడి ఘర్షణలకు దిగుతున్న వార్తలు నిత్యం వస్తున్నాయి.ముఖ్యమంత్రి గారు ఎందుకో ఈ విషయంలో ఇంకా ఉదాసీనంగా ఉంటున్నారు.ఈ పెడ పోకడలను మొగ్గలోనే త్రుంచి వేయకపోతే పార్టీ తీవ్రంగా నష్టపోతుంది. ఇక అభివృద్ధి కార్యక్రమాలకు వస్తే, మాటల్లో వేగం ఆచరణలో కానరావడం లేదు.

శాఖల వారీగా పరిశీలిస్తే ఏ ఒక్క శాఖలోనూ నిర్దేశిత లక్ష్యాలు చేరుకున్న పరిస్థితి లేదు.

అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో గృహాలు ఆరు నెలల్లో పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు, ఇంతవరకు ఆ పనులు పూర్తికాకపోగా ,ప్రతి ఆరు నెలలకు క్రొత్త గడువులు పెడుతున్నారు! గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం చోటు చేసుకుంటున్నాయి, క్షేత్రస్థాయిలో జవాబుదారీతనం పూర్తిగా లోపించింది. రాజధాని,రాజధాని చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా పనులు చెప్పినంత వేగంగా జరగడం లేదు.విజయవాడ విమానాశ్రయం అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి.ఈ నెల చివరికి పూర్తి కావాలని ఆరు నెలల క్రితం గడువు విధించారు.ఇప్పటికి 75 శాతం మాత్రమే పూర్తిచేసినట్లు తాజా సమాచారం! అలాగే విజయవాడ వెస్ట్ బైపాస్ రహదారి గత జనవరి మాసంలో పూర్తి కావాల్సి ఉంది.ఇంతవరకు పూర్తి కాలేదు సరికదా ఎప్పటికి అవుతుందో తెలియని దుస్థితి!ఇప్పటికే విజయవాడ నగరంలో ట్రాఫిక్ సమస్యలు రోజు రోజుకీ జటిలం అవుతున్నాయి.రహదారులు,విమానాశ్రయం పనులు పూర్తి కాకుంటే ఆ ప్రభావం రాజధాని నిర్మాణం, అభివృద్ధి పై పడుతుంది.మరోవైపు రాజధాని అమరావతికి నిర్మించ తలపెట్టిన రైలు మార్గం (ఎర్రుపాలెం నుంచి నంబూరు వరకు 57 కిలోమీటర్లు) డీపీఆర్ గత ఆగస్టు మాసంలో సిద్ధం చేసి కేంద్ర బడ్జెట్‌లో నిర్మాణానికి కేటాయింపులు జరిగినా,నెలలు గడుస్తున్నా పనులు భూసేకరణ వద్దే ఉండిపోయాయి! మరోవైపు జాతీయ రహదారుల నిర్మాణానికి సేకరించవలసిన భూముల విషయంలో కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి గారు పట్టుదలగా పని చేస్తున్నా నిధుల,సిబ్బంది కొరతతో కొంత ఇబ్బందికర పరిస్థితి నెలకొంది.శ్రీశైలం డ్యాం నిర్వహణ నుంచి చిన్న నీటి ప్రాజెక్టులు,వనరుల వరకు గత ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యానికి లోనై శిధిలావస్థకు చేరుకున్నాయి.ఇప్పుడు వాటికి తగిన మరమ్మత్తులు చేపట్టకపోతే తీవ్ర నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉంది. శాంతి భద్రతలు,గత ప్రభుత్వ అక్రమాలపై కూడా ప్రభుత్వ చర్యలు అంతంతమాత్రంగా ఉన్నాయి.ఈ విషయంలో కూటమి పార్టీల కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం గేర్ మార్చి పనితీరు మరుగుపర్చుకోవాల్సిన అవసరం ప్రస్ఫుటంగా కనబడుతోంది!

# బిజినెస్

## “ది హౌస్ ఆఫ్ రేర్” స్టోర్ ప్రారంభం

ఫ్యాషన్ విభాగంలో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్న “ది హౌస్ ఆఫ్ రేర్” తాజాగా హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో తన ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ప్రారంభించింది. ఇది సంస్థ దేశవ్యాప్త విస్తరణలో కీలక ముందడుగుగా నిలుస్తోంది. 10,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో, నాలుగు అంతస్తుల్లో ఈ స్టోర్ నిర్మించబడింది. బంజారాహిల్స్‌కు ముందు సంస్థ తన తొలి ఔట్‌లెట్‌ను రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రారంభించింది.

ఈ స్టోర్‌లో “ది హౌస్ ఆఫ్ రేర్”కు చెందిన నాలుగు విభాగాలైన రేర్ రాబిట్ (పురుషుల ఫ్యాషన్), రేర్ జం (మహిళల ఫ్యాషన్), రేర్ వన్స్ (6-16 ఏళ్ల పిల్లల ఫ్యాషన్), మరియు రేర్’జ్ బై రేర్ రాబిట్ (స్ట్రీట్‌వేర్, ఫుట్‌వేర్) ఒకేచోట అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రారంభ వేడుకలో 2025 స్ప్రింగ్/సమ్మర్ కలెక్షన్‌ను కూడా ఆవిష్కరించారు, ఇందులో లీనెన్ డిజైన్లు, సిల్హౌట్లు మరియు దక్షిణ భారత వాతావరణానికి అనుగుణంగా ఓపెన్ ఫుట్‌వేర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



సంస్థ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ లావిష్ సోనీ మాట్లాడుతూ, “హైదరాబాద్ ఫ్యాషన్‌కు కేంద్ర బిందువుగా మారుతోంది. అందుకే మా మల్టీ బ్రాండ్ షాపింగ్ అనుభవాన్ని ఇక్కడ ప్రవేశపెట్టాం. ఇది ఫ్యాషన్‌ని పంచుకునే వేదికగా నిలుస్తుంది” అన్నారు. ప్రస్తుతానికి దేశవ్యాప్తంగా 170కిపైగా స్టోర్లున్న సంస్థ, త్వరలో టియర్ 2, టియర్ 3 నగరాల్లో కూడా తన ఆధిపత్యాన్ని విస్తరించనుంది.

## ప్రెస్టీజ్ గ్రూప్ “ది ప్రెస్టీజ్ హెూం ఫెస్ట్ ప్రారంభం

హైదరాబాద్: గృహ కొనుగోలు అనుభవాన్ని పునఃస్వరూపం ఇచ్చే దిశగా ఒక మైలురాయి కార్యక్రమంగా, దేశంలో అత్యంత విశ్వసనీయ మరియు గౌరవనీయ రియల్ ఎస్టేట్ డెవలపర్లలో ఒకరైన ప్రెస్టీజ్ గ్రూప్ తమ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ “ది ప్రెస్టీజ్ సిటీ”, రాజేంద్రనగర్ లో “ది ప్రెస్టీజ్ హెూం ఫెస్ట్” ను ప్రారంభించింది.

సిడికె ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ కుమార్ జైన్ స్వాగత ప్రసంగంతో వేడుక ప్రారంభమైంది. “సిడికెలో మా విలువలైన ఉత్సుకత, మా ప్రయాణానికి బాధ్యత వహించడం, నిష్కాపట్యం, అవకాశాలు సృష్టించడం – మా ప్రతి పనికి మార్గదర్శకాలు. ప్రతి ధైర్యమైన ఆలోచన, పురోగతి వెనుక, మా కుటుంబాలు ఉన్నాయి. అవి మా ఉత్సుకతను ప్రేరేపిస్తాయి, మా బాధ్యతకు మద్దతు ఇస్తాయి. మా అవకాశాలను విశ్వసిస్తాయి. ఈ రోజు, మేము మా ఉద్యోగులను మాత్రమే కాదు – మా విలువలను నిత్యం జీవం పోసే ప్రేమ, సహనం, బలానికి గౌరవం ఇస్తున్నాం” జైన్ అన్నారు. ఈ అన్ంనారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, ఏడిపి మాజీ మేనేజింగ్ డైరెక్టర్ శక్తి సాగర్ను జైన్ సన్మానించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ, “కుటుంబం అంటే కేవలం రక్తసంబంధం కాదు. అవసరమైనప్పుడు మనకు అండగా నిలిచే వారు. అనేక విధాలుగా, మనం పని చేసే వారే మనకు రెండవ కుటుంబం అవుతారు. కన్వర్జెన్స్ వ్యక్తిగత కుటుంబాలు, వృత్తిపరమైన కుటుంబాలను ఒకచోట చేర్చడం. వాటిని కలిపే బంధాన్ని వేడుకగా జరుపుకోవడమే” అని పేర్కొన్నారు.

## బ్లూ ప్లానెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లెగసీ వేస్ట్ క్లియర్ చేయబడింది




పర్యావరణ అనుకూల వ్యర్థాల నిర్వహణలో అగ్రగామిగా ఉన్న బ్లూ ప్లానెట్ ఎన్విరాన్‌మెంటల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (బ్లూ ప్లానెట్), దాని అనుబంధం సంస్థ జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్స్ ద్వారా, స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ 2.0 కింద ఆంధ్రప్రదేశ్‌లో రూ. 62.4 కోట్ల విలువైన లెగసీ వేస్ట్ ప్రాజెక్టులను పొందింది. ఈ ప్రాజెక్టుల ద్వారా అక్టోబర్ 2, 2025 నాటికి 9.2 లక్షల మెట్రిక్ టన్నులు వాడిపోయిన వ్యర్థాలను తొలగించడం లక్ష్యంగా పెట్టుకుంది. చిత్తూరు, తిరుపతి, అనంతపురం, గూడూరు క్లస్టర్లతో పాటు నెల్లూరు, విశాఖపట్నం డంప్‌సైట్‌ల ప్రాజెక్టుల పరిధిలో అమలు కానున్నాయి.

ఇవి భూమిని పునరుద్ధరించడమే కాక, భూగర్భజల నాణ్యత, గాలి ప్రమాణాలను ఆధారం చేయడం దోహదపడతాయి. బ్లూ ప్లానెట్ సీఈఓ ప్రశాంత్ సింగ్ ప్రకారం, ఈ ప్రాజెక్టులు వ్యర్థాల తొలగింపు కంటే ముందుగా భూమిని తిరిగి జీవవంతం చేయడంపై దృష్టి సారించాయి. సంస్థ డైరెక్టర్ ఇలంగోవన్ తంగవేలు భారతదేశ వృత్తాకార ఆర్థిక వ్యవస్థలో దీని పాత్రను ప్రశంసించారు.

## సుందరం ఫైనాన్స్ ప్రారంభించిన ‘వెల్త్’ విభాగం

ఆధునిక సంపన్న కుటుంబాల ఆర్థిక అవసరాలను తీర్చే లక్ష్యంతో, సుందరం ఫైనాన్స్ తన ప్రత్యేక సంపద నిర్వహణ సేవల విభాగం ‘సుందరం వెల్త్’ను విస్తరించింది. ఉహ్ని, హెచ్‌ఎన్‌ఐ ఖాతాదారులను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ విభాగం వ్యూహాత్మక ఆర్థిక ప్రణాళిక, పోర్ట్‌ఫోలియో పంపిణీ, ప్రమాద నిర్వహణ లాంటి కీలక అంశాలను సమగ్రంగా అందించనుంది. సంస్థ గత ఏడు దశాబ్దాలుగా సాధించిన విశ్వాసాన్ని మరియు ఖాతాదారులతో ఉన్న బలమైన అనుబంధాన్ని ఆధారంగా చేసుకుని, ఈ కొత్త విస్తరణ ద్వారా మరింత విస్తృత సేవల ప్రాప్తిని అందించనుంది.

సుందరం డైరెక్ట్ వంటి సంస్థల పంపిణీ నైపుణ్యాన్ని సుదృఢంగా వినియోగిస్తూ, సుందరం వెల్త్ రూ. 20,000-25,000 కోట్ల ఓయుఎం లక్ష్యాన్ని నాలుగైదు సంవత్సరాల్లో చేరదలచుకుంది. ఈ విభాగం ప్రత్యేకంగా స్వయం ఉపాధిదారులు, వ్యవస్థాపకులు, భిన్న అవసరాలున్న కుటుంబాలను లక్ష్యంగా చేసుకుంటూ, నిష్కాపట్యత, స్థిరత, వ్యక్తిగతీకరణకు కట్టుబడి పనిచేయనుంది. ఈ విస్తరణ భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త సంపన్నత వ్యూహాలకు నాంది పలికేలా ఉంది.

## ఆడి క్యూ7 సిగ్నేచర్ ఎడిషన్ విడుదలలి



ఆడి ఇండియా తన ప్రతిష్ఠాత్మక ఎస్‌యూవీ అయిన క్యూ7 సిగ్నేచర్ ఎడిషన్‌ను ముంబైలో ప్రారంభించింది. ప్రత్యేకంగా రూపుదిద్దిన ఈ ఎడిషన్ ధర రూ. 99.81 లక్షల నుంచి ప్రారంభమవుతుంది (ఎక్స్-షోరూం). ఇందులో ఆడి రింగ్స్ ప్రవేశ ఎల్‌ఈడి లాంపులు, డైనమిక్ వీల్ హబ్ క్యాప్స్, ఎస్ప్రెస్సో మొబైల్ కాఫీ సిస్టమ్ వంటి కొత్త ఆకర్షణలు ఉన్నాయి. షోరూటో ప్రారంభ ధరతో లిమిటెడ్ యూనిట్లలో మాత్రమే అందుబాటులో ఉన్న ఈ వాహనం ఐదు కలర్ వేరియంట్లలో సఖీర్ గోల్డ్, వైటోమో బ్లూ, మైథోస్ బ్లాక్, గ్లేసియర్ వైట్, సమురాయ్ గ్రేలో లభ్యమవుతుంది.

ఈ సిగ్నేచర్ ఎడిషన్ ఆడి క్యూ7 టెక్నాలజీ వేరియంట్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇందులో ఉన్న ప్రత్యేక ఫీచర్లన్నీ ఆడి జెన్యూయిన్ అక్సెసరీస్‌లో భాగంగా ఉంటాయి. ఇందులోని 3.0 లీటర్ V6 టీఎఫ్‌ఎస్‌ఐ ఇంజిన్ 340 హెచ్‌పీ శక్తిని, 500 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 48V మైల్డ్ హైబ్రిడ్ టెక్నాలజీ తో ఇది 0 నుండి 100 కిమీ వేగాన్ని కేవలం 5.6 సెకన్లలో చేరగలదు. క్వాట్రో పర్మనెంట్ ఆల్-వీల్ డ్రైవ్, అడాప్టివ్ ఎయిర్ సస్పెన్షన్, 7 డ్రైవింగ్ మోడ్స్‌తో కూడిన ఆడి డ్రైవ్ సెలెక్ట్ వంటి ఫీచర్లు దీన్ని అన్ని రకాల డ్రైవింగ్‌కు అనుకూలంగా మారుస్తున్నాయి.

ఇన్‌ఫోటైన్మెంట్, భద్రత, లగ్జరీ అంశాలలోనూ ఈ వాహనం టాప్ క్లాస్‌గా నిలుస్తోంది. బ్యాంగ్ & ఒల్ఫ్సెన్ 3D సౌండ్ సిస్టమ్, ఆడి వర్చువల్ కాక్‌పిట్ ప్లస్, MMI నావిగేషన్ ప్లస్, 360-డిగ్రీ కెమెరాతో కూడిన పార్క్ అసిస్టెన్స్, నాలుగు జోన్ క్లైమేట్ కంట్రోల్, లేన్ డిపార్చర్ వార్నింగ్, ఎనిమిది ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలైజేషన్ వంటి ఫీచర్లతో పర్ఫార్మెన్స్, కంఫర్ట్, సేఫ్టీని సమన్వయం చేస్తోంది. భారత లగ్జరీ SUV మార్కెట్లో ఈ సిగ్నేచర్ ఎడిషన్ కొత్త బెంచ్‌మార్క్‌గా నిలవనుంది.

## భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్లు ట్రంప్ ప్రకటనతో బుల్‌కు జోష్..

### నేటి ట్రేడింగ్ ఆరంభంలో సెన్సెక్స్ 900 పాయింట్లకు పైగా దూసుకెళ్లింది. నిఫ్టీ 25,200 మార్క్ దాటింది.




ముంబయి: ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన దేశీయ మార్కెట్లకు ఉత్సాహాన్నిచ్చింది. దీంతో మంగళవారం నాటి ట్రేడింగ్‌ను సూచీలు భారీ లాభాలతో ప్రారంభించాయి. సెన్సెక్స్ ఏకంగా 900 పాయింట్లకు పైగా ఎగబాకగా.. నిఫ్టీ 25,200 మార్క్ దాటి ట్రేడ్ అవుతోంది.

ఉదయం 9.24 గంటల సమయంలో సెన్సెక్స్ 930.7 పాయింట్ల లాభంతో 82,827.49 వద్ద, నిఫ్టీ 278.95 పాయింట్ల లాభంతో 25,250.85 వద్ద కొనసాగుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 68 పైసలు పెరిగి 86.10గా ట్రేడ్ అవుతోంది. దాదాపు అన్నిరంగాల సూచీలు రాణిస్తున్నాయి. ఆటో, బ్యాంకింగ్, ఎఫ్‌ఎంసీజీ, లోహ, ఐటీ రంగ సూచీలు ఒక శాతానికి పైగా పెరిగాయి. రియాల్టీ, హెల్త్‌కేర్ రంగ సూచీలు కూడా లాభాల్లో పయనిస్తున్నాయి.

ట్రంప్ కాల్పుల విరమణ ప్రకటనతో ముడి చమురు ధరలు కూడా దిగొచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర 3.76శాతం తగ్గి 68.79 డాలర్లుగా ఉంది. ఇక, ఆసియా-పసిఫిక్ మార్కెట్లు కూడా నేడు రాణిస్తున్నాయి. జపాన్ నిక్కీ 1.59శాతం, దక్షిణ కొరియా కోస్పి 2.09శాతం, ఆస్ట్రేలియా ఏఎస్‌ఎక్స్ సూచీ 0.69శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 1.38శాతం మేర పెరిగాయి. ఒక్క చైనా సూచీ మాత్రం ఫ్లాట్‌గా కొనసాగుతోంది.

## వినియోగ రుణాల్లో నిలకడ, యువత డిమాండ్ తగ్గుదల

2025 జనవరి%-%మార్చి త్రైమాసికంలో భారత రిటైల్ క్రెడిట్ మార్కెట్ స్థిరంగా కొనసాగింది. ట్రాన్స్‌యూనియన్ సిబిల్ క్రెడిట్ మార్కెట్ రిపోర్ట్ ప్రకారం, క్రెడిట్ మార్కెట్ ఇండికేటర్ 97కి చేరింది ం ఇది రెండేళ్ల కనిష్ట స్థాయి. రుణాల డిమాండ్ ప్రధానంగా గృహ రుణాలు, ద్విచక్ర వాహనాల రుణాల్లో పెరిగినప్పటికీ, 35ఏళ్ల లోపు ఉన్న యువ వినియోగదారుల వర్గం నుండి క్రెడిట్ డిమాండ్ తగ్గింది. ఎన్‌టీసీ వినియోగదారుల వాటా మూడు శాతం పాయింట్లు తగ్గగా, క్రెడిట్ కార్డు మరియు వ్యక్తిగత రుణాల ఎగవేతలు స్థిరంగా పడిపోయాయి.

గ్రామీణ మరియు సెమీ అర్బన్ ప్రాంతాల్లో రుణాల కోసం ఎంక్వైరీలు పెరిగినప్పటికీ, పట్టణాల్లో ఇది తగ్గింది. 2025 మార్చి త్రైమాసికంలో గ్రామీణ/సెమీ అర్బన్ విభాగాల్లో ఎంక్వైరీల వాటా 52 శాతానికి పెరిగింది, ఇది ఆర్థిక సమ్మిళితత్వం మరింత పెరుగుతున్న సంకేతంగా మారింది. ఈ మార్పు ప్రాంతీయమే కాక, వినియోగదారుల ప్రవర్తనలోనూ స్పష్టంగా కనిపించింది. అందువల్ల, ఈ సెగ్మెంట్లకు అనుకూలంగా రుణ ప్రోడక్టులను మలచడం రుణదాతల ముందు కీలక సవాలుగా మారింది.

విలువ పరంగా గృహ రుణాలు (-1%) మరియు ద్విచక్ర వాహనాల రుణాలు (2%) పెరిగినా, పరిమాణ పరంగా వాటిలో వృద్ధి తక్కువగా ఉంది. రూ. 1 కోటి పైబడి ఉన్న హెూమ్ లోన్లు 9% పెరగగా, రూ. 1.5 లక్షల పైబడిన బైక్ లోన్లు 7% పెరిగాయి.

అదే సమయంలో, చిన్న మొత్తాల రుణాలు తీసుకునే వినియోగదారుల (ఎన్‌టీసీ) సంఖ్య తగ్గడంతో ఫైనాన్షియల్ ఇన్క్లూజన్‌పై ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో, వారి రుణ అర్హతలు బలంగా మదింపు చేయడం అత్యవసరమవుతోంది.

వ్యక్తిగత రుణాలు మరియు క్రెడిట్ కార్డుల్లో బ్యాలెన్స్ స్థాయిలో 90ం%ఋణా% ఎగవేతలు తగ్గాయి. 2025 మార్చి నాటికి క్రెడిట్ కార్డుల ఎగవేతలు 2.00 శాతానికి తగ్గగా, గత త్రైమాసికాల్లో ఇది 2.04% (డిసెంబర్ 2024) మరియు 2.02% (సెప్టెంబర్ 2024)గా ఉంది. వ్యక్తిగత రుణాల్లో కూడా ఇదే ధోరణి కనిపించడంతో, రుణగ్రహీతల ఆర్థిక క్రమశిక్షణ మెరుగుపడిందని, రుణదాతల రిస్క్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీసులు పటిష్టంగా ఉన్నాయని స్పష్టం అవుతోంది.

## కోల్గేట్ ఓరల్ హెల్త్ ఉద్యమం ప్రభావం




కోల్గేట్-పామోలివ్ (ఇండియా) ప్రారంభించిన ఓరల్ హెల్త్ మూవ్‌మెంట్, దేశవ్యాప్తంగా 700 జిల్లాల్లో 4.5 మిలియన్ల మందికి పైగా ఉచిత దంత పరీక్షలను నిర్వహించి, భారతీయుల నోటి ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడంలో కీలకంగా నిలిచింది. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సహకారంతో 50,000 దంతవైద్యుల నెట్‌వర్క్ ఆధారంగా ఈ కార్యక్రమం కొనసాగింది. పరీక్షల్లో భాగంగా భారత్ ఓరల్ హెల్త్ స్కోర్ 5కి 2.6గా నమోదవడం, ప్రజల నోటి ఆరోగ్యం పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టం చేసింది.

ఈ పరీక్షల ద్వారా 72% మంది భారతీయులు కనీసం ఒక నోటి సమస్యకు అధిక ప్రమాదంలో ఉన్నారని, కేవలం 10% మందికి మాత్రమే 5/5 ఆరోగ్య స్కోరు వచ్చినట్లు వెల్లడైంది. కావిటీస్, చిగుళ్ల సమస్యలు, మరకల ప్రభావం వయస్సు, ప్రాంతాలపై ఆధారపడి ఉందని, 50 ఏళ్ల పైబడిన వారిలో చిగుళ్ల సమస్యలు ఎక్కువగా ఉండగా, తూర్పు భారతదేశంలో పొగాకు వాడకం వల్ల మరకలు ఎక్కువగా కనిపిస్తున్నాయని వెల్లడించబడింది.

ఓరల్ హెల్త్ ఉద్యమం ప్రభావంతో 1/6వ వంతు మంది స్క్రీనింగ్ అనంతరం దంత వైద్యులను సంప్రదించారని సమాచారం. ఈ ఉద్యమం ద్వారా నోటి ఆరోగ్యం పట్ల ప్రజల్లో చైతన్యం పెరిగింది. కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇది ప్రభుత్వ నేషనల్ ఓరల్ హెల్త్ ప్రోగ్రామ్‌కు బలంగా నిలిచిందని చెప్పారు.

కోల్గేట్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభా నరసింహన్ మాట్లాడుతూ, “రోజుకు ₹2, 2 నిమిషాల పెట్టుబడితో సులభంగా నోటి ఆరోగ్యం మెరుగుపరచవచ్చని” పేర్కొన్నారు. కోల్గేట్ బ్రైట్ స్మైల్స్, బ్రైట్ ఫ్యూచర్స్ వంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా అవగాహన పెంచడంలో ముందున్నారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి స్కూళ్ల స్థాయిలో కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఓరల్ హెల్త్ ఉద్యమం జాతీయ ఆరోగ్య సంరక్షణ రంగంలో ఓ కీలక మైలురాయిగా నిలిచింది. ఏఐ ఆధారిత టూల్, రైల్వేలు, రిటైల్ అవుట్‌లెట్‌లు, మహాకుంభ్ వంటి ప్రజాభారీ వేదికలలో నేరుగా చొరవతో ఉన్న కోల్గేట్, నోటి ఆరోగ్యం కోసం సాధారణ ఆరోగ్య సంరక్షణలో ఓ శక్తివంతమైన మార్గాన్ని చూపుతోంది.

కోల్గేట్-ఓరల్ హెల్త్ మూవ్‌మెంట్, వైద్య సాంకేతికతతో సమన్వయాన్ని చూపిస్తూ వినియోగదారుల మెరుగైన నోటి ఆరోగ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. క్యూఆర్ కోడ్ ఆధారిత ఏఐ టూల్ ద్వారా ప్రజలు తమ మొబైల్ ఫోన్ నుంచే ఓరల్ హెల్త్ స్కోరును తెలుసుకునే అవకాశం పొందారు. ఇది గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు వినియోగదారులను పెద్ద సంఖ్యలో ప్రభావితం చేయగలిగింది, ప్రత్యేకించి తక్కువ వనరులున్న ప్రాంతాల్లో ప్రజల దంత పరీక్షలను సులభతరం చేసింది.

విద్యార్థుల నుండి వృద్ధుల వరకు ప్రతి వయస్సు వర్గాన్ని కవర్ చేయాలనే లక్ష్యంతో ఉద్యమాన్ని రూపొందించారు. ముఖ్యంగా 3%-%12 ఏళ్ల పిల్లలు, 64 ఏళ్లకు పైబడిన వృద్ధుల్లో కావిటీస్, చిగుళ్ల సమస్యలు అధికంగా కనిపించాయి. ఈ గ్రూపులకు లక్ష్యంగా ప్రత్యేక దంత సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని కోల్గేట్ తన పరిశోధనల ద్వారా స్పష్టం చేసింది. ఈ ఉద్యమం ద్వారా ప్రజల్లో నోటి ఆరోగ్యం ఒక అదనపు అంశం కాదని, ఇది సాధారణ ఆరోగ్య సంరక్షణలో భాగమే అని అర్థమయ్యేలా చేసింది. నోటి ఆరోగ్యం మెరుగవ్వడం వల్ల హృద్రోగాలు, మధుమేహం, శ్వాసకోశ సమస్యల నివారణలోనూ సహాయపడుతుంది. దీని వల్ల దేశంలోని ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై భారం తగ్గే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కోల్గేట్, ప్రభుత్వ భాగస్వాములతో కలిసి దీన్ని దేశవ్యాప్తంగా ఓ శాశ్వత ఉద్యమంగా మార్చే దిశగా కృషి చేస్తోంది.

## రియల్ చీర్స్’ తో కాక్‌టెయిల్ మిక్సర్ విభాగంలోకి రియల్

2026 టీచ్ ఫర్ ఇండియా ఫెలోషిప్ కోసం దరఖాస్తులు జూలై 1, 2025 నుండి అందుబాటులో ఉంటాయి. దేశవ్యాప్తంగా విద్యా సమానత్వాన్ని సాధించేందుకు, క్లాస్‌రూంలో ప్రేమతో నాయకత్వాన్ని ప్రదర్శించాలనుకునే యువతకు ఇది ఒక అరుదైన అవకాశం. ఈ ఫెలోషిప్ ద్వారా యువ నాయకులు విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే మార్గదర్శకులుగా మారవచ్చు. ఇది కేవలం ఉపాధ్యాయ పదవి మాత్రమే కాకుండా, సమాజంలో మార్పు తీసుకొచ్చే ఉద్యమంలో భాగస్వామ్యమే.

టీచ్ ఫర్ ఇండియా ఫెలోషిప్ అనేది రెండేళ్లపాటు సాగే పూర్తి సమయ చెల్లింపు కార్యక్రమం. దీనిలో భాగంగా ఎంపికైన ఫెలోస్ దేశంలోని పలు ప్రైవేట్ లేదా ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తారు. వారు విద్యార్థులకు మాత్రమే కాకుండా, వారి కుటుంబాలకు, సమాజానికి మార్గనిర్దేశం చేస్తారు. తరగతి గదిలో విద్యను మాత్రమే కాకుండా, నైతిక విలువలను, నాయకత్వాన్ని బోధిస్తారు.

ఫెలోషిప్‌లో ఉండే కాలంలో ఫెలోలు అనేక నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారు. ప్రేమ, కరుణ, శ్రద్ధ, సమస్యలపై ఆలోచించే శక్తి వంటి విలువలు వారికి నూరిపోసేలా శిక్షణ ఇవ్వబడుతుంది. టీచ్ ఫర్ ఇండియా 2026 ఫెలోషిప్ వారిని విద్యా వ్యవస్థలో నాయకులుగా తీర్చిదిద్దే మార్గాన్ని అందిస్తుంది. ఈ ఫెలోషిప్‌కి దేశంలోని టాప్ యూనివర్శిటీలు, కంపెనీల నుంచి ప్రతిభావంతులు ఎంపికవుతారు.

టీచ్ ఫర్ ఇండియా ఇప్పుడు 1,000 మందికి పైగా ఫెలోలను కలిగి ఉంది. వారు 250 పాఠశాలల్లో 33,500 మందికి పైగా విద్యార్థులకు బోధిస్తున్నారు. 5,300 మంది మాజీ ఫెలోలు దేశవ్యాప్తంగా విద్యా రంగంలో కొనసాగుతున్నారు. వారిలో 70% మందికిపైగా ఇంకా విద్యా రంగానికే సేవలందిస్తున్నారు. టీచ్ ఫర్ ఇండియా ఉద్యమం ఇప్పటికే 50 మిలియన్ల మంది పిల్లలకు మద్దతు ఇచ్చిన 160కు పైగా సామాజిక సంస్థలను స్థాపించింది లేదా సహస్థాపన చేసింది.

ఈ కార్యక్రమం గురించి మరింత సమాచారం తెలుసుకోవడానికి లేదా దరఖాస్తు చేయడానికి అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి: www.teachforindia.org

%విజన్: ప్రతి భారతీయ పిల్లవాడికి నాణ్యమైన విద్య అందించేందుకు అంకితభావంతో పనిచేసే 50,000 నాయకుల సముదాయాన్ని నిర్మించడం. ఇప్పుడు మీరు కూడా ఆ ప్రయాణంలో భాగస్వామి అవ్వండి!

## జీ తెలుగు ప్రీమియర్లో ‘తండేల్’ సందడి!




జీ తెలుగు ప్రతి వారం ప్రేక్షకులను అలరించే విధంగా సరికొత్త సినిమాలతో ముందుకు వస్తోంది. ఈ వారం కూడా అదే ఉత్సాహంతో థియేటర్లలో హిట్ అయిన ‘తండేల్’ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా జూన్ 29 ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేయబోతోంది. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన ఈ చిత్రం ప్రేమకథ, యాక్షన్, దేశభక్తి మేళవింపుతో కూడిన సాంకేతికంగా గొప్ప కథనంగా నిలుస్తుంది.

చందూ మొండేటి దర్శకత్వం వహించి, బన్నీవాసు నిర్మించిన ‘తండేల్’ సినిమా గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై రూపొందింది. ఇది 2018లో శ్రీకాకుళం వాసుల జీవితాల్లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కింది. రాజు అనే చేపల వేటగాడి ప్రేమకథతో ప్రారంభమయ్యే ఈ చిత్రం, తుఫాను కారణంగా విదేశీ జలాల్లోకి వెళ్లిన బోటు, పాకిస్థాన్ బందీ గాథగా మారుతుంది.

నాగచైతన్య ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను బాగా ఆకట్టుకోగా, సాయిపల్లవి పాత్రలో ఎంతో హృద్యంగా కనిపిస్తుంది. రాజు పాత్రలో చైతన్య మరియు సత్య పాత్రలో సాయిపల్లవి మధ్య ఉండే భావోద్వేగ సంఘర్షణ చిత్రానికి ప్రధాన బలంగా నిలుస్తుంది. ఇందులో పృథ్వీరాజ్, కల్పలత, కరుణాకరన్ ముఖ్యమైన పాత్రలు పోషించారు.

ఈ సినిమాను కుటుంబ సమేతంగా చూస్తే ఒక మంచి భావోద్వేగ అనుభూతిని పొందొచ్చు. జీ తెలుగు ఈ సినిమాతో పాటు ప్రేక్షకులకు బహుమతులు గెలుచుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తోంది. రేడియో సిటీతో కలిసి ‘తండేల్ కాంటెస్ట్’ను నిర్వహిస్తూ, రోజూ ప్రశ్నలు వేయించి వాట్సాప్ ద్వారా సమాధానాలు పంపినవారికి ప్రత్యేక బహుమతులు అందించనుంది.

కాంటెస్టులో పాల్గొనాలంటే జూన్ 24%-%28 మధ్య సాయంత్రం 7 నుంచి 8 గంటల మధ్య రేడియో సిటీ ప్రసారంలో వచ్చే ప్రశ్నలకు 9586060601కి వాట్సాప్‌లో సమాధానాలు పంపాలి. విజేతలను జూన్ 29న సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారు. తండేల్ సినిమా, గెలుపు అవకాశాలుఇవన్నీ ఈ ఆదివారం జీ తెలుగులో మిస్ కాకండి!

## ఇండియన్ వంటకాలకి బాల్సామిక్ వినిగర్ మేజిక్




భారతీయ వంటకాలు అనగా రుచికరమైన మసాలాలు, ఆకర్షణీయమైన రంగులు, చిరస్మరణీయమైన రుచి. కానీ అప్పుడప్పుడు మన బంగాళా వంటకాలకి ఓ చిన్న మలుపు చేర్చితే రుచి రీతిగానే కాకుండా స్టైల్‌లోనూ ఓ కొత్త స్థాయికి చేరుకుంటుంది. ఇటలీ వంటకాలలో మామూలుగా ఉండే బాల్సామిక్ వినిగర్, మన వంటగదిలో అరుదైన కానీ అద్భుతమైన వనరు. దీని తీపి-పుల్ల రుచి మన మసాలాలకు చక్కగా సరిపోతూ, సాంప్రదాయ వంటకాలకు ఆధునికతను జోడిస్తుంది.

**1. బాల్సామిక్ చాట్ సలాడ్**

సాధారణ చాట్‌ని గోర్మెట్ స్టైల్‌గా మార్చండి! ఉడికించిన శనగలు, ఉల్లిపాయ, టమోటా, దోసకాయ, ధనియాలపూత, దానిమ్మ గింజలు all కలిసి బాల్సామిక్ వినిగర్, నిమ్మరసం, చాట్ మసాలా, నల్ల ఉప్పుతో కలిపితే రుచి ఉప్పొంగుతుంది. దీని ట్యాంజీ టచ్‌తో చాట్‌లో కొత్తగా జీవం పుడుతుంది.

**2. బాల్సామిక్ పనీర్ టిక్కా**

పనీర్ టిక్కాను మరింత స్పెషల్‌గా తిప్పండి. పెరుగు, అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం, గరం మసాలాతో పాటు కొద్దిగా బాల్సామిక్ వినిగర్‌తో పనీర్ మరిగించండి. బేక్ చేయండి లేదా గ్రిల్ చేయండి. ఇది పనీర్‌ని మృదువుగా చేస్తూ మసాలాలకు తీపి సమతుల్యతను ఇస్తుంది.

**3. బాల్సామిక్ రోస్ట్ వెజ్**

క్యారెట్, కాలీఫ్లవర్, క్యాప్సికమ్ వంటి భారతీయ కూరగాయలను ఆలివ్ ఆయిల్, ఉప్పు, మిరియాల పొడి, బాల్సామిక్ వినిగర్‌తో కాల్చితే అద్భుతమైన క్యారమలైజ్డ్ రుచి వస్తుంది. నిత్యానికి చేసుకునే కూరకు రెస్టారెంట్ ఫినిష్ వస్తుంది.

**4. బాల్సామిక్ ఫ్రూట్ రాయితా**

ఆపిల్, అరటి, దానిమ్మ ముక్కలు, జీలకర్ర పొడి, తేనె, కొద్దిగా బాల్సామిక్ వినిగర్‌తో కలిపితే సాధారణ రాయితా ఊహించని రుచిగా మారుతుంది. ఇది మసాలా వంటకాలతో చక్కగా కలుస్తుంది.

**5. టాండూరీ పిజ్జాపై బాల్సామిక్ డ్రిజిల్**

టాండూరీ చికెన్ లేదా పనీర్‌తో హెూమ్‌మేడ్ పిజ్జా తయ్యారయ్యాక, పైన బాల్సామిక్ వినిగర్ తడి తగ్గించే వరకు ఉడికించి చేసిన రిడక్షన్‌ను జల్లించండి. ఇది తీపి-పుల్ల రుచితో పిజ్జాను ప్రత్యేకంగా మార్చుతుంది.

బాల్సామిక్ వినిగర్ మంచి బ్రాండ్లు (Colavita వంటివి) భారతదేశంలో ఆన్లైన్ గానీ, గోర్మెట్ స్టోర్లలో కానీ అందుబాటులో ఉన్నాయి. తక్కువగా మొదలుపెట్టి రుచి చూసుకుంటూ వాడండి – ఈ వినిగర్ మీ వంటగదిలో కొత్త హీరో అవుతాడు!

## తెలంగాణ స్క్వాష్ ఓపెన్‌కు హైదరాబాద్ సిద్ధం




హైదరాబాద్, జూన్ 24, 2025: జూన్ 25 నుంచి 29 వరకూ హైదరాబాద్ నగరంలో ప్రతిష్ఠాత్మక తెలంగాణ స్క్వాష్ ఓపెన్ 2025 టోర్నమెంట్ జరగనుంది. హైదరాబాద్ స్క్వాష్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో ఈ టోర్నీ సికింద్రాబాద్ క్లబ్ మరియు హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ వంటి ప్రముఖ వేదికలపై జరుగుతుంది. దేశవ్యాప్తంగా 350 మంది క్రీడాకారులు వివిధ వర్గాల్లో ం అండర్-11 నుంచి అండర్-19 బాలురు, బాలికలుబీ పురుషులు, మహిళలుబీ మాస్టర్స్ విభాగం వరకు ం తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు.

టోర్నమెంట్ ద్వారా యువతలో స్క్వాష్ పట్ల ఆసక్తిని పెంపొందించి, తెలంగాణలో క్రీడా స్థాయిని మరింతగా ఎత్తుకు చేర్చడం లక్ష్యంగా ఉంది. ప్రదర్శనలతో నిండిన ఐదు రోజుల పాటు గరిష్ట స్థాయి పోటీలను ప్రజలు ఉచితంగా వీక్షించవచ్చు. క్రీడా ప్రియులు స్క్వాష్ ఆటగాళ్లకు ప్రోత్సాహం ఇవ్వాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ, తెలంగాణలో స్క్వాష్‌కు పెరుగుతున్న ఆదరణ చూస్తే ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ టోర్నమెంట్ ద్వారా యువ క్రీడాకారుల్లో ఉత్సాహం పెంపొందడంతో పాటు, అయిదు రోజులపాటు ఉత్కంఠభరితమైన పోటీలు, వ్యూహాత్మక ఆటతీరు, గొప్ప ప్రదర్శనలతో ఈ టోర్నమెంట్ కనుల పండువగా ఉండనుంది. ఈ ఈవెంట్‌కి ప్రజల ప్రవేశం ఉచితం కాగా, స్క్వాష్ ప్రియులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
25 జూన్ 2025




# భారత్‌కు శాంతి విలువేంటో తెలుసు

**త్రివిధ దళాలపై అదానీ ప్రశంసలు**

న్యూఢిల్లీః ఆపరేషన్ సిందూర్, అహ్మదాబాద్ విమాన ప్రమాదాన్ని ప్రముఖ వ్యాపార వేత్త గౌతమ్ అదానీ గుర్తుచేసుకున్నారు. అదానీ ఎంటర్‌ప్రైజెస్ వార్షిక సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్కు శాంతి విలువ ఏంటో తెలుసు అని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సాయుధ దళాలకు అదానీ సెల్యూట్ చేశారు. అలాగే అహ్మదాబాద్లో జరిగిన విమాన ప్రమాదాన్ని కూడా గుర్తు చేసుకున్నారు. ఇక అమెరికా లంచం ఆరోపణలను ఆయన ఖండించారు.ఇక ఆపరేషన్ సిందూర్లో అదానీ డిఫెన్స్ డ్రోన్లు కూడా భాగమయ్యాయని తెలిపారు. విజయం సాధించినట్లు చెప్పుకొచ్చారు. యాంటీ డ్రోన్ వ్యవస్థలు మన దళాలను, పౌరులను రక్షించడంలో సహాయపడ్డాయని చెప్పారు.
పేరు, ప్రతిష్టలు, పతకాల కోసం కాకుండా విధి నిర్వహణలో భాగంగా పనిచేశారని ప్రశంసించారు. శాంతి విలువ ఏంటో భారత్కు బాగా తెలుసు అని.. అలా అని ఎవరైనా మనకు హాని కలిగించాలని చూస్తే.. వారి భాషలో ఎలా స్పందించాలో కూడా బాగా తెలుసు అని అదానీ పేర్కొన్నారు. అహ్మదాబాద్లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాదులు చెలరేగిపోయారు.26 మందిని పొట్టన పెట్టుకున్నారు. స్త్రీలను, పిల్లలను వదిలిపెట్టి భర్తలను చంపేశారు. పదుల కొద్ది గాయపడ్డారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం.. పాకిస్థాన్పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఇక మే 7న పాకిస్థాన్పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. మొత్తానికి పాకిస్థాన్ కాళ్ల బేరానికి రావడంతో భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.

# ఉగ్రవాదంపై భారత్ కఠిన విధానం

- 'ఆపరేషన్ సిందూర్'తో ప్రపంచానికి స్పష్టం
- పాక్‌పై దాడిలో ఇండియన్ మేడ్ ఆయుధాలు తమ ప్రభావం
- 11 ఏళ్లుగా ఆర్థిక, రక్షణ రంగాల్లో బలోపేతం
- 22 నిమిషాల్లో శత్రువులు మోకరిల్లేలా చేశాం
- మహాత్మా గాంధీ, ఆధ్యాత్మికవేత్త, సామాజిక సంస్కర్త శ్రీ నారాయణ గురు ప్రసంగ శతాబ్ది ఉత్సవాలలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగం



న్యూఢిల్లీ : ఉగ్రవాదంపై భారతదేశం అనుసరిస్తున్న కఠిన విధానాన్ని ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి స్పష్టం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశ ప్రయోజనాల కోసం తమ ప్రభుత్వం కచ్చితంగా తగిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.మహాత్మా గాంధీ, ఆధ్యాత్మికవేత్త, సామాజిక సంస్కర్త శ్రీ నారాయణ గురుల శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన భారత తయారీ ఆయుధాల గురించి మాట్లాడారు. భారత్-పాక్ ఘర్షణల సమయంలో ఇండియన్ మేడ్ ఆయుధాలు తమ ప్రభావాన్ని చూపించాయని పేర్కొన్నారు. అయితే ఆయన పాకిస్థాన్ పేరును ఎక్కడా ఎత్తలేదు.పహల్గాంలో మారణహోమం సృష్టించిన ఉగ్రవాదుల గురించి చెబుతూ, 'భారతీయుల రక్తాన్ని చిందించిన ఉగ్రవాదులు ఎక్కడా దాక్కున్నా, అవి వారికి ఏమాత్రం సురక్షితం కాదని మేము నిరూపించాం' అని ప్రధాని మోదీ అన్నారు.

**బలమైన భారతదేశం కోసం :**నారాయణగురు శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ, 'ఎలాంటి వివక్షతలు లేని బలమైన భారతదేశాన్ని కోరుకున్న గౌరవీయులైన వ్యక్తుల ఆదర్శాలపై తమ ప్రభుత్వం పనిచేస్తోందని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. గత 11 ఏళ్లుగా తమ ప్రభుత్వం భారతదేశాన్ని సామాజిక, ఆర్థిక, రక్షణ రంగాల్లో బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని మోదీ పేర్కొన్నారు.

**రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్' భారత్ :**భారతదేశం తన రక్షణ అవసరాల కోసం విదేశాలపై ఆధారపడడం క్రమంగా తగ్గుతోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ స్వయంగా తన దేశీయంగా ఆయుధాలు తయారు చేస్తూ రక్షణ రంగంలో ఆత్మనిర్భర్గా మారుతోందని ఆయన స్పష్టం చేశారు.

'పహల్గామ్లో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించిన తరువాత, భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని ఉగ్ర స్థావరాలపై ఖచ్చితమైన దాడులు చేసింది. దేశీయంగా తయారు చేసిన ఆయుధాలు వాడిన భారత సైన్యం కేవలం 22 నిమిషాల్లోనే శత్రువులు మోకరిల్లేరా చేసింది' అని మోదీ అన్నారు. అంతేకాదు భవిష్యత్లో ప్రపంచవ్యాప్తంగా మేడిన్ ఇండియా ఆయుధాలు వాడే రోజు వస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు.

**వారి కోసం సంక్షేమ పథకాలు :**సమాజంలో అణగారిన, వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం తమ ప్రభుత్వం గృహనిర్మాణం, తాగు నీరు, ఆరోగ్య బీమా మొదలైన సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని మోదీ చెప్పారు. గతంలో కంటే, తాము అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో ఎక్కువ సంఖ్యలో ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్లు ప్రారంభించామని ప్రధాని అన్నారు.బ్రహ్మర్షి స్వామి సచ్చిదానంద జీ, శ్రీమత్ స్వామి శుభంగ-నంద జీ, స్వామి శారదానంద జీ, గౌరవనీయులైన సాధువులు, ప్రభుత్వంలో నా సహోద్యోగి శ్రీ జార్జ్ కురియన్ జీ, పార్లమెంటులో నా సహోద్యోగి శ్రీ అదూర్ ప్రకాష్ జీ, ఇతర సీనియర్ ప్రముఖులు, మహిళలు మరియు పెద్దలు.ఈ సముదాయం దేశ చరిత్రలో అపూర్వమైన సంఘటనకు సాక్ష్యంగా నిలుస్తోంది. మన స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త దిశానిర్దేశం చేయడమే కాకుండా స్వేచ్ఛ లక్ష్యానికి మరియు స్వతంత్ర భారతదేశం యొక్క కలకి ఖచ్చితమైన అర్థాన్ని ఇచ్చిన చారిత్రాత్మక సంఘటన. 100 సంవత్సరాల క్రితం శ్రీ నారాయణ గురు మరియు మహాత్మా గాంధీల ఆ సమావేశం నేటికీ సమానంగా స్ఫూర్తిదాయకం మరియు సందర్భోచితమైనది. 100 సంవత్సరాల క్రితం జరిగిన ఆ సమావేశం, సామాజిక సామరస్యం కోసం మరియు అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క సమిష్టి లక్ష్యాల కోసం నేటికీ గొప్ప శక్తి వనరుగా ఉంది. ఈ చారిత్రాత్మక సందర్భంగా, నేను శ్రీ నారాయణ గురు పాదాలకు నమస్కరిస్తున్నాను. గాంధీజీకి కూడా నా నివాళులు అర్పిస్తున్నాను.శ్రీ నారాయణ గురు ఆదర్శాలు మొత్తం మానవాళికి గొప్ప ఆస్తి. దేశానికి, సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో పనిచేసే వారికి శ్రీ నారాయణ గురు ఒక లైట్హౌస్ లాంటివారు. సమాజంలోని దోపిడీకి గురైన, అణచివేయబడిన, అణగారిన వర్గాలతో నాకు ఎలాంటి సంబంధం ఉందో మీ అందరికీ తెలుసు. అందుకే నేటికీ, సమాజంలోని అణచివేతకు గురైన, అణగారిన వర్గాల కోసం నేను పెద్ద నిర్ణయాలు తీసుకున్నప్పుడల్లా, నేను గురుదేవ్ను ఖచ్చితంగా గుర్తుంచుకుంటాను. 100 సంవత్సరాల క్రితం సామాజిక పరిస్థితులు, శతాబ్దాల బానిసత్వం కారణంగా వచ్చిన వక్రీకరణలు, ఆ కాలంలో ప్రజలు ఆ చెడులకు వ్యతిరేకంగా మాట్లాడటానికి భయపడ్డారు. కానీ శ్రీ నారాయణ గురు వ్యతిరేకతను పట్టించుకోలేదు, ఇబ్బందులకు భయపడలేదు, ఎందుకంటే ఆయన సామరస్యం మరియు సమానత్వాన్ని విశ్వసించారు. ఆయన సత్యం, సేవ మరియు సామరస్యాన్ని విశ్వసించారు. ఈ ప్రేరణ మనకు 'సబ్కా సాథ్, సబ్కా వికాస్' మార్గాన్ని చూపుతుంది. చివరి మెట్టులో నిలబడి ఉన్న వ్యక్తి మన మొదటి ప్రాధాన్యతగా ఉండే భారతదేశాన్ని నిర్మించడానికి ఈ నమ్మకం మనకు బలాన్ని ఇస్తుంది.

శివగిరి మఠంతో సంబంధం ఉన్న వ్యక్తులు మరియు సాధువులకు శ్రీ నారాయణ గురువు మరియు శివగిరి మఠంపై నాకు ఎంత విశ్వాసం ఉందో కూడా తెలుసు. నాకు భాష అర్థం కాలేదు, కానీ పూజ్య సచ్చిదానంద జీ చెబుతున్న విషయాలు, ఆయన పాత విషయాలన్నీ గుర్తుకు వస్తున్నాయి. మీరు చాలా భావోద్వేగానికి గురవుతున్నారని మరియు ఆ విషయాలన్నింటిపై ఆయనతో కనెక్ట్ అవుతున్నారని కూడా నేను చూస్తున్నాను. మరియు మఠంలోని గౌరవనీయులైన సాధువులు ఎల్లప్పుడూ నాపై తమ ప్రేమను చూపించడం నా అదృష్టం. నాకు గుర్తుంది, 2013లో, నేను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ప్రకృతి వైపరీత్యం కేదార్నాథ్ను తాకినప్పుడు, శివగిరి మఠానికి చెందిన చాలా మంది గౌరవనీయులైన సాధువులు అక్కడ చిక్కుకున్నారు, కొంతమంది భక్తులు కూడా చిక్కుకున్నారు. శివగిరి మఠం అక్కడ చిక్కుకున్న ప్రజలను సురక్షితంగా తరలించడానికి భారత ప్రభుత్వాన్ని సంప్రదించలేదు. ప్రకాష్ జీ, అభ్యంతరం చెప్పకండి. నేను ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని, శివగిరి మఠం నన్ను ఆదేశించింది మరియు ఈ పని చేయమని ఈ సేవకుడిని నమ్మింది. మరియు దేవుని దయ వల్ల, నేను అన్ని సాధువులను మరియు భక్తులను సురక్షితంగా తీసుకురాగలిగాను.



ఏదేమైనా, కష్ట సమయాల్లో, మన మొదటి శ్రద్ధ మనం మన స్వంతమని భావించే దానిపై, మనకు హక్కు ఉందని మేము భావిస్తున్న దానిపై ఉంటుంది. మరియు మీరు నన్ను మీ స్వంతంగా భావించడం నాకు సంతోషంగా ఉంది. శివగిరి మఠంలోని సాధువులతో ఈ సాన్నిహిత్యం కంటే నాకు ఆధ్యాత్మికంగా సంతోషకరమైనది ఏముంటుంది?కాశీ ద్వారా మీ అందరితో నాకు సంబంధం కూడా ఉంది. వర్కల శతాబ్దాలుగా దక్షిణ కాశీ అని కూడా పిలువబడుతోంది. కాశీ ఉత్తరాది అయినా, దక్షిణాది అయినా, నాకు ప్రతి కాశీ నా కాశీ.

భారతదేశ ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని, దాని ఋషులు మరియు సాధువుల వారసత్వాన్ని తెలుసుకుని, దగ్గరగా జీవించే అదృష్టం నాకు లభించింది. మన దేశం సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నప్పుడల్లా, దేశంలోని ఏదో ఒక మూలలో ఒక గొప్ప వ్యక్తి జన్మించి సమాజానికి కొత్త దిశను చూపడం భారతదేశ ప్రత్యేకత. కొందరు సమాజ ఆధ్యాత్మిక అభ్యున్నతి కోసం పనిచేస్తారు. కొందరు సామాజిక రంగంలో సామాజిక సంస్కరణలకు ప్రేరణనిస్తారు. శ్రీ నారాయణ్ గురు అలాంటి గొప్ప సాధువు. ఆయన రచనలు 'నివృత్తి పంచకం' మరియు 'ఆత్మోపదేశ్ శతకం' వంటివి అద్వైతం మరియు ఆధ్యాత్మికత చదివే ఏ విద్యార్థికైనా మార్గదర్శకం లాంటివి..యోగ మరియు వేదాంత, సాధన మరియు ముక్తి శ్రీ నారాయణ గురు ప్రధాన అంశాలు. కానీ దుష్ట ఆచారాలలో చిక్కుకున్న సమాజం యొక్క ఆధ్యాత్మిక ఉద్ధరణ దాని సామాజిక ఉద్ధరణ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని ఆయనకు తెలుసు. అందువల్ల, ఆయన ఆధ్యాత్మికతను సామాజిక సంస్కరణ మరియు సామాజిక సంక్షేమానికి ఒక మాధ్యమంగా మార్చారు. మరియు గాంధీజీ కూడా శ్రీ నారాయణ గురు యొక్క అటువంటి ప్రయత్నాల నుండి ప్రేరణ పొందారు మరియు ఆయన నుండి మార్గదర్శకత్వం తీసుకున్నారు. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి పండితులు కూడా శ్రీ నారాయణ గురుతో చర్చల నుండి ప్రయోజనం పొందారు.

ఒకసారి ఎవరో శ్రీ నారాయణ గురు యొక్క ఆత్మోపదేశ శతకం రమణ మహర్షికి పఠించారు. దానిని విన్న తర్వాత, రమణ మహర్షి ఇలా అన్నారు- "అవర్ ఎల్లం తేరియన్నార్". అంటే- ఆయనకు అన్నీ తెలుసు! మరియు విదేశీ ఆలోచనల ప్రభావంతో భారతీయ నాగరికత, సంస్కృతి మరియు తత్వశాస్త్రాన్ని దిగజార్చడానికి కుట్రలు పన్నుతున్న సమయంలో, శ్రీ నారాయణ గురు తప్పు మనలో లేదని మనకు అర్థమయ్యేలా చేశారు.



# ప్రపంచ వేదికలపై భారత్ ఆస్తులు

**మోదీ శక్తి, సామర్థ్యాలే**

**- శశిథరూర్ కీలక వ్యాఖ్యలు -**



న్యూఢిల్లీ : అమెరికాతో సహా నాలుగు దేశాలకు వెళ్లిన థరూర్ ప్రధాని నరేంద్రమోదీపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ప్రశంసల వర్షం కురిపించారు. మోదీకున్న శక్తి, సామర్థ్యాలు ఇతరులతో కలుపుగోలుతనంగా ఉండటం ప్రపంచ వేదికపై భారతదేశ ప్రధాన ఆస్తులుగా మారాయని థరూర్ సోమవారం వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో మోదీకి మరింత మద్దతు అవసరమని ఆయన పేర్కొన్నారు. దౌత్యంలో మోదీ నాయకత్వంలోని సర్కారు విఫలమైందని, తద్వారా ప్రపంచలో డిప్లమసీలో ఒంటరిగా మిగిలిపోతోందంటూ కాంగ్రెస్ విమర్శలు చేస్తున్న వేళ ప్రధాని మోదీని ఆకాశానికెత్తడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**అమెరికాతో సహా నాలుగు దేశాలకు వెళ్లిన థరూర్ బృందం :** ఓ వార్తా పత్రికకు రాసిన వ్యాసంలో ఆపరేషన్ సిందూర్, ప్రధాని మోదీ సహా ఇతర అంశాలపై శశి థరూర్ కీలక కామెంట్స్ చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత మోదీ ప్రభుత్వం వ్యవహరించిన తీరు ప్రశంసనీయమని అన్నారు. పాకిస్థాన్పై చేపట్టిన సైనిక చర్య గురించి ప్రపంచ దేశాలకు దౌత్యపరంగా వివరించడం కీలకమని అన్నారు. అప్పుడే భారత్ ఉద్దేశం వారికి తెలుస్తుందని అభిప్రాయపడ్డారు. భారత్ ఐక్యంగా ఉన్నప్పుడే అంతర్జాతీయ వేదికలపై తమ స్వరాన్ని గట్టిగా వినిపించగలదన్నారు. వివిధ రాజకీయ పార్టీలు, పార్లమెంటు సభ్యులు కలిసి ప్రపంచ దేశాలకు శక్తిమంతమైన సందేశం ఇచ్చారని థరూర్ పేర్కొన్నారు.శశిథరూర్ చేసిన కామెంట్స్ పై బీజేపీ స్పందించింది. థరూర్ తన వ్యాఖ్యలతో రాహుల్ గాంధీ ఉద్దేశాలను ప్రజలకు తెలిసేలా చేశారని పేర్కొంది. ప్రధాని మోదీ విధానాలు భారత్కు వ్యూహాత్మకంగా మేలు చేస్తాయనే వాస్తవాన్ని శశిథరూర్ చెప్పారని తెలిపింది.

# 'సిందూర్'లో పనిచేస్తే

- హత్య కేసులో రక్షణ ఇవ్వాలా?
- భార్య హత్య కేసులో కమాండో పై సుప్రీం ఆగ్రహం



దిల్లీ: వరకట్నం కోసం భార్యను హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో ఓ ఎన్ఎస్జీ కమాండో చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. తాను 'ఆపరేషన్ సిందూర్ 'లో పనిచేసినందుకు.. ఈ కేసులో మినహాయింపు కల్పించాలని ఆ కమాండో అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై అసహనం వ్యక్తం చేసిన కోర్టు .. ఆ కారణంతో కేసు నుంచి రక్షణ ఇవ్వలేమని స్పష్టం చేసింది. అసలేం జరిగిందంటే..నేషనల్ సెక్యూరిటీ గార్డ్లోని బ్లాక్ క్యాట్ కమాండో యూనిట్లో పనిచేస్తున్న ఓ కమాండోపై హత్య అభియోగాలు ఉన్నాయి. వరకట్నం కోసం తన భార్యను చంపినట్లు ఆరోపణలు రావడంతో కేసు నమోదైంది. దీనిపై పంజాబ్లోని ఓ ట్రయల్ కోర్టు 2004లో విచారణ జరిపి ఆయనను దోషిగా తేల్చింది. 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయన పంజాబ్, హరియాణా హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ ఎదురుదెబ్బ తగిలింది. కమాండో అభ్యర్థనను తోసిపుచ్చిన ఉన్నత న్యాయస్థానం.. జైలు శిక్షను సమర్థించింది.

**బెయిలు కోసం ముందొక మాట.. తర్వాతొక మాటా?:** సుప్రీంకోర్టు దీంతో ఆయన హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. "నేను బ్లాక్ క్యాట్ కమాండోను. ఆపరేషన్ సిందూర్లో పాల్గొన్నా. ఈ కేసులో లొంగిపోకుండా నాకు మినహాయింపు కల్పించండి" అని అభ్యర్థించారు. ఆయన పిటిషన్పై విచారణ జరిపిన ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. "ఆ కారణాన్ని చూపి ఇంట్లో జరిగిన దారుణ ఘటన నుంచి మీరు రక్షణ కోరలేరు. ఇది చాలా దారుణమైన ఘటన. ఇందులో మీకు మినహాయింపులు కల్పించలేం" అని స్పష్టం చేసింది. వెంటనే లొంగిపోవాలని ఆదేశించింది. అయితే, ఇందుకు కొంతసమయం కావాలని పిటిషనర్ కోరగా.. రెండు వారాల గడువు ఇచ్చింది.

# అమెరికా వీసాకు అప్లై చేసే భారతీయులకు ఝలక్

- అమెరికా ఎంబసీ కొత్త రూల్..!
- అక్కడికి ఎందుకెళ్తున్నారో ఎన్నిరోజులు ఉంటారో చెప్పాలి
- బ్యాంక్ అకౌంట్లు, బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ డీటేల్స్ సమర్పించాలి
- సోషల్ మీడియా అకౌంట్ల డీటేల్స్ కూడా ఇవ్వాలి




వాఁఇంగ్టన్ః అమెరికా వెళ్లాలంటే.. అక్కడికి ఎందుకెళ్తున్నారో చెప్పాలి. ఎన్నిరోజులు ఉంటారో చెప్పాలి. అవసరం అయితే బ్యాంక్ అకౌంట్లు, బ్యాక్గ్రౌండ్ వెరిఫికేషన్ డీటేల్స్ సమర్పించాలి. తాజాగా కొత్త రూల్ కూడా తీసుకొచ్చింది అమెరికా. ఆ దేశం వచ్చే వ్యక్తులు సోషల్ మీడియా అకౌంట్ల డీటేల్స్ కూడా ఇవ్వాలని చెప్పింది. ట్రంప్ రెండోసారి పవర్లోకి వచ్చాక.. సోషల్ మీడియా వెట్టింగ్ అనే కొత్త ప్రాసెస్ని కూడా షురూ చేశారు. అంటే.. మీ ఇతర డాక్యుమెంట్స్తో పాటు ఫేస్బుక్, ఇన్స్టా లాంటి మీ సోషల్ మీడియా అకౌంట్స్ను కూడా తూర్పారబడతారన్నమాట..!

తాజాగా యుఎస్ ఎంబసీ-ఇండియా ఇచ్చిన ఆర్డర్స్ ప్రకారం ఎవరైతే %ఖీ, వీ, జీ% నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాలు అప్లై చేస్తారో వాళ్లంతా కూడా సోషల్ మీడియా వెట్టింగ్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. వాళ్ల సోషల్ మీడియా అకౌంట్లలో ఉన్న ప్రైవసీ ఆప్షన్ని డిసేబుల్ చేసి, అంతా పబ్లిక్ చేసేయాలి. ఏ మాత్రం దాపరికం ఉండకూడదు. ముందుగా.. అసలు ఈ వీసాలకి ఎవరి అప్లై చేస్తారో చూద్దాం చదువుకోడానికి వెళ్లే విద్యార్థులు అప్లై చేసే వీసా. ఒకేషనల్ కోర్సులు చేసుకునేందుకు అప్లై చేసుకునే వీసా.ఎక్స్చేంజ్ విజిటర్ వీసా అంటారు. అంటే రీసెర్చర్స్, స్కాలర్స్, ఇంటర్న్షిప్కి వెళ్లేవాళ్లకు ఇచ్చే వీసా.ఇప్పటికే హెచ్1బి తోపాటు డిపెండెంట్ వీసాలకు ఆల్రెడీ కావల్సినన్ని రూల్స్ ఉన్నాయి.

ఇప్పుడు మిగిలిన ఈ మూడు నాలుగు ఫార్మాట్లకు కూడా సోషల్ మీడియా వెట్టింగ్ని అప్లై చేస్తోంది అమెరికా. తాజాగా యుఎస్ ఎంబసీ ఆదేశించిన నో ప్రైవసీ రూల్ ఏంటో చూద్దాం సహజంగా సోషల్ మీడియాలో పేరు మీదే ఉన్నా ఫోటో మీకిష్టమైన ఏదో ఉంటుంది. కానీ యుఎస్ వెళ్లాలనుకుంటే అది కుదరదు, మీ ఫోటోనే ఉండాలి. ఫోన్ నెంబర్లు, మెయిల్ ఐడీలు, బర్త్ డేట్, వయసు, కుటుంబ వివరాలు, ఇతర పర్సనల్ డీటేల్స్ చాలామంది ఎంటర్ చేస్తారు. కానీ అవన్నీ ప్రైవసీతో తొక్కిపట్టేస్తారు. వాళ్ల అనుమతి ఇస్తే గానీ మరొకరు వాటిని చూడలేదు. కానీ ఇకపై అలా కుదరదు.మీరు పొందుపరిచిన వ్యక్తిగత వివరాలన్నీ పబ్లిక్ అందరికీ తెలిసేలా ఆప్షన్ని అడ్జస్ట్ చెయ్యాలి.ఇదంతా ఎందుకంటే యుఎస్ వీసా అప్లై చేసినప్పుడు మీ సంబంధిత అకౌంట్లలోకి వెళ్లి మీ పూర్తి సమాచారాన్ని అక్కడ కూడా యుఎస్ ఎంబసీ అధికారులు చెక్ చేస్తారు.

ఏ మాత్రం తేడా క్యాండిడేట్ అనిపించినా.. రిజెక్టెడ్ అని చెప్పడానికి ఇదో వెసులుబాటు అన్నమాట. ఇంతకీ సోషల్ మీడియాను ఎందుకు ఇంతగా వెట్టింగ్ పేరుతో నడిపిస్తోందో తెలుసా? ఇంటర్వ్యూలో గట్టెక్కేలా సబ్జెక్ట్ బట్టిపట్టొచ్చు.

ఇతర డాక్యుమెంట్లు సృష్టించొచ్చు. ఇతర ఏదేనా మేనేజ్ చెయ్యొచ్చు. కానీ మన సైకాలజీని ప్రతిబింబించేది మాత్రం మన సోషల్ మీడియా అకౌంట్లే. అందులో మనం ఏంటో నిజం ఉంటుంది. ఏ క్షణానికి ఉన్న ఆలోచనలను, అక్షరాలుగానో, పోస్టులుగానో మార్చి ఆ క్షణాన్నే షేర్ కొట్టేస్తాం. ఆ ఆలోచనలు అమెరికాకు వ్యతిరేకం అని తేలితే.. బస్.. వీసా ఖల్లాస్..! సో బీకేర్ ఫుల్..!!

# అవన్నీ ఊహాగానాలే

**ఎయిరిండియా 'బ్లాక్ బాక్స్' అంశంపై రామ్మోహన్ నాయుడు క్లారిటీ**



పుణె: అహ్మదాబాద్లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టి ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది. ఈ నేపథ్యంలో బ్లాక్బాక్స్ను విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టిపారేశారు. ఫిక్కీ, కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్క్రాఫ్ట్ సమ్మిట్ 2025 సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్లాక్ బాక్సును విదేశాలకు పంపిస్తున్నారా? అని విలేకర్లు అడగ్గా.. "అవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్బాక్స్ భారత్లోనే ఉంది. దీన్ని ప్రస్తుతం ఎయిర్క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోంది" అని స్పష్టం చేశారు. ఎప్పటివరకు దీంట్లోని డేటాను పొందొచ్చని మరో ప్రశ్నకు స్పందిస్తూ.. 'ఇది చాలా సాంకేతికతతో కూడిన వ్యవహారం. ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించనివ్వండి" అన్నారు. జూన్ 12న లండన్ వెళ్లేందుకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే ఓ వైద్య కళాశాల వసతిగృహంపై కూలడం పెను విషాదం నింపింది. ఈ ఘటనలో 240 మంది ప్రయాణికులతో పాటు 270మంది ప్రాణాలు కోల్పోగా.. విమాన ప్రయాణికుల్లో ఒకే ఒక్కరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ క్రమంలో జూన్ 13న ఎయిరిండియా బోయింగ్ 787 -8 డ్రీమ్లైనర్ విమానం బ్లాక్ బాక్సును అధికారులు ఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్నారు. బ్లాక్ బాక్స్ అనేది విమానంలో ఏం జరిగిందో అన్న సమాచారాన్ని రికార్డు చేసే ఓ చిన్న పరికరం. ఇది విమాన ప్రమాదాల దర్యాప్తులో దీన్ని డీకోడ్ చేయడం వల్ల విమాన ప్రమాదానికి కొన్ని క్షణాల ముందే ఏం జరిగిందో తెలుసుకొనేందుకు ఉపయోగపడుతుంది.

# మహారాష్ట్ర ఎన్నికలు చట్టప్రకారమే జరిగాయ్

**డౌట్ ఉంటే వచ్చి కలవండి- క్లారిటీ ఇస్తాం రాహుల్‌కు ఈసీ లేఖ**



న్యూఢిల్లీః మహారాష్ట్రలో 2024లో జరిగిన ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఎలక్షన్ కమిషన్ అధికారికంగా స్పందించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎలక్షన్లు చట్ట ప్రకారమే జరిగాయని పేర్కొంది. అయినా ఇంకా ఏమైనా అనుమానాలు ఉంటే, తమకు లేఖ రాస్తే వివరణ ఇస్తామనీ లేదా వ్యక్తిగతంగా రాహుల్ వచ్చి కలిస్తే అన్ని అంశాలపై చర్చించాలని కమిషన్ భావిస్తోందని ఈసీ వివరించింది.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకల జరిగాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓ ప్రముఖ దినపత్రికకు రాసిన ఆర్టికల్లో 2024 మహారాష్ట్ర ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందనీ, రాబోయే బిహార్ ఎన్నికల్లోనూ అదే జరగబోతోందని రాహుల్ బీజేపీ, ఈసీలపై రాహుల్ విమర్శలు చేశారు. దీంతో ఆయన రాసిన కథనంపై ఈసీ స్పందించింది. జూన్ 12 ఈ-మెయిల్ ద్వారా రాహుల్ గాంధీకి లేఖ రాసింది. అందులో మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో బూత్లెవల్ ఏజెంట్లతో సహా వేలమంది పాల్గొన్నారని ఈసీ వెల్లడించింది.

మహారాష్ట్ర ఎన్నికల కోసం 1,00,186 మంది బూత్లెవల్ అధికారులు, 288 మంది ఎలక్ట్రోలర్ రిజిస్ట్రేషన్ అధికారులు, 139 మంది పరిశీలకులు, 41 మంది పోలీసు సిబ్బంది, 288 మంది రిటర్నింగ్ అధికారులను కమిషన్ నియమించిందని తెలిపింది. 1,08,026 మంది బూత్ లెవల్ ఏజెంట్లను కేంద్ర, రాష్ట్ర రాజకీయ పార్టీలు నియమించాయని వివరించింది. వీరిలో 28,421 మంది కాంగ్రెస్ ఏజెంట్లు ఉన్నారని తెలిపింది.

ఒక వేళ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని అనిపిస్తే, ఎలక్షన్ జరిగిన 45 రోజుల్లోగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయవచ్చుకదా అని ఈసీ పేర్కొంది.గత సంవత్సరపు ఎన్నికల్లో ఫడ్నవీస్ ప్రభుత్వం 38,000 ఓట్లతో గెలిచిందని, కేవలం ఐదు నెలల్లోనే ఓటర్ల జాబితా ఎనిమిది శాతం పెరిగిందన్నారు. అందులో నాగ్పూర్ సౌత్ వెస్ట్లో గుర్తు తెలియని వ్యక్తులు ఓటు వేసినట్లుగా బూత్ లెవల్ అధికారులు తెలిపారని రాహుల్ గాంధీ అన్నారు. అందుకే సీసీ ఫుటేజీలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే సీసీ ఫుటేజ్ విడుదల చేయలేమని ఈసీ తేల్చిచెప్పింది.

# 'తక్షణమే పైలట్లను వెనక్కి రప్పించండి'

**- ఇజ్రాయెల్కు ట్రంప్ వార్నింగ్**

- కాల్పుల విరమణ కుదిరినప్పటికీ ఇజ్రాయెల్-ఇరాన్లు పరస్పర దాడులు



వాఁఇంగ్టన్ ఇజ్రాయెల్- ఇరాన్ల మధ్య కొనసాగుతున్న దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ కుదిరినప్పటికీ ఇరుదేశాలు పరస్పరం దాడులు చేసుకోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఇరాన్, ఇజ్రాయెల్లు కాల్పుల విరమణను ఉల్లంఘించాయన్నారు. ఈ క్రమంలో తక్షణమే పైలట్లను వెనక్కి రప్పించాలని ఇజ్రాయెల్కు ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు.

'ఇజ్రాయెల్.. ఆ బాంబులను వేయొద్దు. అలా చేస్తే అది తీవ్ర ఉల్లంఘనే. మీ పైలట్లను తక్షణమే వెనక్కి రప్పించండి" అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ తరపున ఇరాన్పై ఇటీవల దాడులు చేసిన ట్రంప్.. గత రెండు వారాల్లో మిత్రదేశానికి ఇలా సూటి హెచ్చరికలు చేయడం ఇదే తొలిసారి.ది హేగ్లో జరిగే నాటో సదస్సుకు బయలుదేరే ముందు మీడియాతో మాట్లాడిన ట్రంప్.. కాల్పుల విరమణ తర్వాత ఇరు దేశాలు పరస్పరం మళ్లీ దాడులు చేసుకున్న విషయాన్ని ధ్రువీకరించారు. "ఇరాన్తోపాటు ఇజ్రాయెల్ కూడా కాల్పుల విరమణను ఉల్లంఘించింది. ఇజ్రాయెల్ చర్యపట్ల నేను సంతోషంగా లేను. టెల్ అవీవ్ శాంతించాలి.

అదే నేను కోరుకుంటున్నా" అని స్పష్టం చేశారు.కొన్ని గంటలకే ట్రంప్ మరో ప్రకటన విడుదల చేశారు. ఇరాన్పై ఇజ్రాయెల్ దాడులు చేయబోదన్నారు. అన్ని విమానాలు తిరిగి వెనక్కి వచ్చేస్తాయన్నారు. కాల్పుల విరమణ కొనసాగుతోందని.. ఎవ్వరికీ గాయాలు కాలేదన్నారు. ఇరాన్ ఎప్పటికీ అణు కేంద్రాలను పునర్మించుకోలేదని ఈ సందర్భంగా ట్రంప్ స్పష్టం చేశారు.

# 'అరిగిపోయిన టైర్లు.. పాత సాఫ్ట్వేర్..

- విమానయాన వ్యవస్థలో లోపాలెన్నో : డిజిసిఏ నివేదిక
- దేశంలో విమానయాన వ్యవస్థల్లో అనేక లోపాలున్నాయని గుర్తించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తెలిపింది



'న్యూఢిల్లీ: ఎయిరిండియా విమాన ప్రమాదంతో అప్రమత్తమైన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ దేశంలోని ప్రధాన విమానాశ్రయాలను ఇటీవల పరిశీలించింది. ఈ క్రమంలోనే విమానయాన వ్యవస్థల్లో అనేక లోపాలున్నాయని గుర్తించినట్లు తెలిపింది. విమానాలు, రన్వేల్లో లోపాలు వంటివీ ఇందులో ఉన్నాయని ఓ ప్రకటనలో తెలిపింది.

డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ జనరల్ ఆధ్వర్యంలోని రెండు బృందాలు ఇటీవల దిల్లీ, ముంబయి సహా దేశంలోని ఆయా ప్రధాన విమానాశ్రయాల్లో సమగ్ర పరిశీలనలు నిర్వహించాయి. ఫ్లైట్ ఆపరేషన్స్, ర్యాంప్ సేఫ్టీ, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, కమ్యూనికేషన్, నేవిగేషన్ సిస్టమ్స్, ప్రీ-ఫ్లైట్ మెడికల్ ఎవాల్యుయేషన్స్ తదితర అంశాలను క్షుణ్నంగా పరిశీలించాయి.

ఓ ఎయిర్పోర్ట్లో అరిగిపోయిన టైర్ల కారణంగా ఓ దేశీయ విమానం నిలిచిపోయినట్లు అధికారులు గుర్తించారు. విమానాల్లో లోపాలు అనేకసార్లు పునరావృతమైన కేసులు వెలుగుచూశాయని డీజీసీఏ తెలిపింది. ఒక చోట సిమ్యులేటర్.. విమానం కాన్ఫిగరేషన్తో సరిపోలడం లేదని, సాఫ్ట్వేర్ ప్రస్తుత వెర్షన్కు అప్డేట్గా లేదని గుర్తించినట్లు వెల్లడించింది. పకడ్బందీ పర్యవేక్షణ, సమస్యల పరిష్కారంలో లోపాలను ఇవి సూచిస్తున్నాయని పేర్కొంది.

లోపాలు వెలుగుచూసిన విమానయాన సంస్థలు, ఇతరవాటి వివరాలు డీజీసీఏ వెల్లడించలేదు. అయితే.. దిద్దుబాటు చర్యలు తీసుకునేలా సంబంధిత లోపాల గురించి సమాచారం అందించామని తెలిపింది.

# భక్తులకు తీరిన కష్టాలు

## లడ్డూల కోసం ఇకపై ప్రత్యేకంగా కట్టాల్సిన అవసరం లేదు

తిరుమలలో భక్తుల కోసం ఎన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినా ఇంకా తక్కువగానే ఉంటాయి. ఆ లోటు మాత్రం ఇంకా కనిపిస్తూనే ఉంటుంది. రోజుకు 70 నుంచి 80 వేల మంది శ్రీహరిని దర్శించుకుంటారు. దర్శనానికి వచ్చే భక్తులకు అన్నిరకాల సేవలు చేయడమంటే మామూలు విషయం కాదు. టీటీడీ కత్తి మీద సామే. టెక్నాలజీతో వాటిని అధిగమించేందుకు చర్యలు చేపడుతోంది.

కొద్దిరోజుల కిందట వెంకన్నకు విరాళాలు ఇచ్చేందుకు కియోస్క్‌కు అందుబాటులోకి తెచ్చింది. స్మార్ట్ ఫోన్ ద్వారా స్వామికి విరాళాలు ఇవ్వొచ్చు. ఈ విషయంలో టీటీడీ సక్సెస్ అయ్యింది. శ్రీవారి దర్శనం తర్వాత లడ్డూల విషయానికి వద్దాం. దర్శనం టికెట్ మీద ఎలాగూ లడ్డూలు ఇస్తారు. అదనంగా లడ్డూలు తీసుకోవాలంటే విక్రయ కేంద్రంలో డబ్బులు చెల్లించి కొనుగోలు చేయాల్సి వచ్చేది. ఇదంతా ఒకప్పటి మాట. కౌంటర్లు రద్దీగా ఉంటే చాలా సమయం పట్టేది. తాజాగా కియోస్క్ ద్వారా లడ్డూలు కొనుగోలు చేసే విధానాన్ని ఆదివారం నుంచి అమల్లోకి తెచ్చింది. కియోస్క్ ద్వారా భక్తులు లడ్డూ టికెట్లు తీసుకోవచ్చు. దర్శనం టికెట్ నంబర్ ఎంటర్ చేసిన తర్వాత యూపీఐ ద్వారా డబ్బులు చెల్లించి లడ్డూలు పొందవచ్చు. ఈ విషయాన్ని టీటీడీ స్వయంగా తెలిపింది. టికెట్లు లేని భక్తులు ఆధార్ నెంబర్ ఉపయోగించి లడ్డూలు కొనుగోలు చేయవచ్చు. దీని ద్వారా భక్తులు సులభంగా తిరుమల లడ్డూలు పొందవచ్చు. తొలుత భక్తులు తమ దర్శనం టికెట్ నంబర్ను కియోస్క్‌లో నమోదు చేయాలి. ఆ తర్వాత ఎన్ని లడ్డూలు కావాలో ఆ సంఖ్యను ఎంపిక చేయాలి. అంతా ఓకే అయిన తర్వాత క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసిన తర్వాత యూపీఐ ద్వారా డబ్బులు చెల్లించవచ్చు.

కియోస్క్ నుంచి రసీదు లడ్డూ కౌంటర్లో ఇస్తే చాలు మనం ఎన్నింటికి అయితే డబ్బులు చెల్లించామో ఆయా లడ్డూలను పొందవచ్చు. రద్దీ ఎక్కువగా ఉంటే వాటి సంఖ్యను పెంచాలని భావిస్తోంది. తిరుమలలో లడ్డూ విక్రయ కేంద్రంలో యూనియన్ బ్యాంక్- కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఐదు కియోస్కు ప్రస్తుతానికి ఏర్పాటు చేశారు.

# ఆటో డ్రైవర్లకు బాబు బంపర్ ఆఫర్..

అమరావతిః ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీ అమలుకి రంగం సిద్ధం చేస్తోంది. ఆగస్ట్ 15నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించబోతోంది. ఏడాదిగా ఈ పథకం అమలు విషయంలో తర్జనభర్జన పడుతున్నా ఎట్టకేలకు సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని పట్టాలెక్కించబోతున్నారు. ఇటీవలే తల్లికి వందనం కూడా హడావిడి లేకుండా అమలులోకి వచ్చింది. లబ్ధిదారులంతా ఫుల్ ఖుషీ. పనిలో పనిగా నెల రోజుల వ్యవధిలనే మహిళలకు బంపర్ ఆఫర్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే ఈ పథకం అమలులోకి వస్తే ఆటోడ్రైవర్ల ఉపాధికి ఇబ్బంది జరుగుతుందనే అనుమానం కూడా ఉంది. ఆ విషయంలో కూడా ప్రభుత్వం సానుకూలంగా ఉంది. మహిళలతోపాటు, ఆటో డ్రైవర్లకు కూడా తాజాగా ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు హామీల్లో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఒకటి. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పథకం అమలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. అయితే అమలు విషయంలో ప్రతిపక్షం విమర్శలు చేస్తున్నా ఎక్కడా వెనక్కి తగ్గలేదు. పథకం అమలైన కొత్తల్లో ఆటో డ్రైవర్లు తమ ఉపాధి కోల్పోతామని భయపడినా అలాంటి ఇబ్బందేమీ జరగలేదు. ఇక ఏపీ విషయానికొద్దాం. 2024 సార్వత్రిక ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీల్లో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కూడా ఉంది. అయితే ఇక్కడ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దీన్ని అమలు చేయలేకపోయింది. తెలంగాణలో పథకం అమలు తీరుని, అలాగే ఇతర రాష్ట్రాల్లో ఈ పథకం అమలవుతున్న తీరుని పరిశీలించాక విమర్శలను కాచుకోడానికి



ప్రభుత్వం తర్జనభర్జన పడింది. చివరకు 2025 ఆగస్ట్ 15నుంచి మహిళలకు ఉచిత రవాణా పథకం పట్టాలెక్కిస్తామన్నారు. హామీ ఇచ్చినట్టుగానే దానికోసం కసరత్తు ప్రారంభించారు సీఎం చంద్రబాబు. అయితే ఆటో డ్రైవర్ల విషయంలో కూడా ప్రభుత్వం ముందుగానే ఆలోచించడం ఇక్కడ ప్రస్తావించాల్సిన అంశం. తాజాగా టీడీపీ అధికారిక ట్విట్టర్ ఖాతానుంచి ఈ పథకం అమలుపై ఓ అప్డేట్ వచ్చింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన వెంటనే ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఉచిత పథకాలు సమాజంలో కొన్ని కొన్ని వర్గాలకు ప్రత్యేకంగా అమలు చేస్తుంటాయి ప్రభుత్వాలు. ఈ పథకాల అమలులో మిగతా వారికి అన్యాయం జరగడం అంటూ ఏమీ ఉండదు. లబ్ధిదారులు సంతోషంగా ఉంటారు, లబ్ధిదారులు కాలేనివారు తమకు అవకాశం ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తారు. కానీ మహిళలకు ఉచిత రవాణా పథకం మాత్రం అలా కాదు. పరోక్షంగా ఇది ఆటో డ్రైవర్ల ఉపాధితో ముడిపడి ఉంది. అప్పటి వరకు ఆటోలను ఆశ్రయిస్తున్న మహిళా ప్రయాణికులు సడన్ గా ఆర్టీసీవైపు మొగ్గుచూపుతారు. దీంతో ఆటో డ్రైవర్లకు రోజువారీ సంపాదన తగ్గే అవకాశముంది. కానీ ఆమేర ఆటోలు ఎక్కే పురుషుల సంఖ్య పెరిగితే గిట్టుబాటు అయ్యే అవకాశం కూడా ఉంది. అత్యవసరం ఉన్నవారు ఆర్టీసీ బస్సులకోసం వేచి చూడకుండా ఆటోలను ఎక్కుతుంటారు. ఇవన్నీ ప్రత్యామ్నాయాలు. అయినా కూడా ఆటో డ్రైవర్ల ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకుని ఏపీ ప్రభుత్వం వారికి కూడా ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించడం విశేషం. అంటే ఈ పథకం ప్రత్యక్షంగా, మహిళలకు, పరోక్షంగా ఆటో డ్రైవర్లకు కూడా మేలు చేస్తుందనమాట. జగన్ హయాంలో ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఆర్థిక సాయం అందలేదు. కూటమి హయాంలో అది ఆగిపోయిందనే అపవాదు ఉంది. దాన్ని ఇలా భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధపడటం ఆసక్తికరంగా మారింది.

# పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదు

- కేటాయించిన నిధులను ఎందుకు వినియోగించటం లేదు
- ఇన్చార్జి మంత్రులను ప్రశ్నించిన సీఎం
- పలువురు మంత్రుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం
- ఇన్ ఛార్జ్ మంత్రులు కష్టపడి పని చేయాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలవాలి
- నేతలంతా కలిసి పని చేయాల్సిందే
- నేతలకు సీఎం రేవంతడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- ఇది గోల్డెన్ పీరియడ్ : మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా నేతలు అందరూ కలిసి పని చేయాలని సీఎం రేవంతడ్డి సూచించారు. పార్టీ కమిటీల్లో ఉన్న నాయకులు గ్రౌండ్ లెవెల్లో పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. పని చేస్తేనే పదవులు వస్తాయని సీఎం రేవంతడ్డి తేల్చిచెప్పారు. ఇన్చార్జ్ మంత్రుల పనితీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా జిల్లాల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే బాధ్యత ఇన్చార్జ్ మంత్రులకు అప్పగించినా ఎందుకు చేయడం లేదని ప్రశ్నిచారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలిచేలా ఇన్చార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రులకు నిధులు ఇచ్చామని, వాటిని సరిగ్గా ఎందుకు ఆయా జిల్లాల్లో ఉపయోగించడం లేదని ముఖ్యమంత్రి రేవంతడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే మంత్రి పదవుల కోసం కొంతమంది కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేయించడంపై ముఖ్యమంత్రి రేవంతడ్డి సీరియస్ అయ్యారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని హెచ్చరించారు. పదవులు వచ్చినవారు తెలంగాణ రాష్ట్రమంతా తిరగాలని ఆదేశించారు. పదవులు అడగటం తప్పు లేదు.. కానీ నిరసన హుందాగా ఉండాలని సూచించారు. పీసీసీ కార్యవర్గంలో ఉన్న వారిని రెండుగా చేసి జాబితా సిద్ధం చేయాలని ముందు అందరికీ పని అప్పగించాలని ఆదేశించారు. పని చేసిన వాళ్లది ఒక జాబితా, పనిచేయని వాళ్లది మరో జాబితా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంతడ్డి నిర్దేశించారు. మంగళవారం గాంధీభవన్లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంతడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంతడ్డి మీడియాతో మాట్లాడారు. పని చేయకపోతే డిమోషన్.. పని చేస్తే ప్రమోషన్ ఇస్తామని స్పష్టం చేశారు. పని చేయకపోతే పక్కన పెట్టడంలో మొహమాటం అవసరం లేదని తేల్చిచెప్పారు ముఖ్యమంత్రి రేవంతడ్డి.

గతంలో తాను టీపీసీసీ చీఫ్ అయిన తర్వాత ఫ్రంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ బాధ్యతలు తీసుకోమంటే కొందరు నేతలు తీసుకోలేదని గుర్తుచేశారు. తాము సీనియర్లం, ఆ చిన్న బాధ్యత తీసుకోమని తనకు ఆ నేతలు చెప్పారని అన్నారు. ఆ రోజు బాధ్యత తీసుకున్ననాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పొరేషన్ పదవులు ఇచ్చామని స్పష్టం చేశారు. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యం అయితే పదవులు వాటంతట అవే వస్తాయని ఉద్ఘాటించారు. ఇంకో నాలుగు సంవత్సరాలు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. త్వరలోనే మహిళా రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 2029 ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. పార్టీలో పనిచేయని వారిని పదవుల నుంచి తొలగించాలని ఆదేశించారు. తెలంగాణలో కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి రావాలంటే.. పార్టీ నేతల పనితీరుపైనే ఆధారపడి ఉందని తేల్చిచెప్పారు. పదేళ్లు అధికారం మనదేనని స్పష్టం చేశారు. పార్టీ పదవిని చిన్నచూపు చూస్తే వారికే నష్టమని హెచ్చరించారు. పార్టీ, ప్రభుత్వం జోడెద్దుల్లాలాగా పనిచేయాలని సూచించారు. 18 నెలల ప్రభుత్వ పాలన గోల్డెన్ పీరియడ్ అని అభివర్ణించారు. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లగలుగుతామని ఉద్ఘాటించారు. పార్టీ నిర్మాణంపైన టీపీసీసీ దృష్టి సారించాలని అన్నారు. పార్టీ నాయకులంతా ఐక్యంగా పని చేయాలని సూచించారు సీఎం రేవంతడ్డి.

# బీజేపీ బీసీలను మోసం చేస్తుంది

- బీసీ రిజర్వేషన్లు పెంచాలని ప్రధానినీ కేంద్ర మంత్రులు ఇంతవరకు ఎందుకు కలవరు?
- బీసీల విషయంలో బీజేపీ ద్వంద విధానం అవలంబిస్తుంది
- బీసీ బిల్లు కేంద్రంలో ఆమోదించకుండా రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించాలనడం కిషన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డిలకు తగదు
- కోర్టు తీర్పు ఎలా ఉన్నా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడిని పెంచాలి
- రిజర్వేషన్ల విషయంలో బీసీలకు ద్రోహులు ఎవరో, దోస్తులు ఎవరో తేలిపోతుంది
- బీసీ రిజర్వేషన్ల విషయంలో జులై మొదటి వారంలో జాతీయ రహదారులను దిగ్బంధిస్తాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచే అధికారం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఉన్నప్పటికీ, రిజర్వేషన్లు పెంచకుండా ఒకవైపు బీసీలకు అన్యాయం చేస్తూ ఇంకొక వైపు బిజెపి నేతలు రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం చాలా విడ్డూరంగా ఉందని బీసీల విషయంలో బిజెపి ద్వంద ప్రమాణాలు పాటిస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇటీవల కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి, బిజెపి ఫ్లోర్ లీడర్ ఏ మహేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కూడా పెంచాలని డిమాండ్ చేస్తూ మాట్లాడుతున్నారని, వాస్తవానికి రిజర్వేషన్లు పెంచే అధికారం బిజెపి ప్రభుత్వానికి ఉన్నప్పటికీ బీసీలను తప్పుదోవ పట్టించడానికి పదే పదే బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నట్టు మాట్లాడుతుందని, కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉందని తెలిసిన ఇలాంటి చౌకబారు రాజకీయాలు బీసీల విషయంలో చేయడం బిజెపి నేతలకు తగదని శ్రీనివాస్ గౌడ్ హితవు పలికారు

సామాజిక రిజర్వేషన్ల ను 50 శాతం మించికి పెంచరాదని గతంలో ఇచ్చిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అధిగమించాలంటే



తమిళనాడు రాష్ట్ర తరహాలోనే కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ చేర్చి అమలు చేయాల్సి ఉంటుందని, కానీ ఇవేమీ పరిగణలోకి తీసుకోకుండా బీసీలను మోసం చేసే విధంగా బిజెపి నేతలు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. బిజెపి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ఉంటే బీసీ ముఖ్యమంత్రి చేస్తానన్న బిజెపి మరో అడుగు ముందుకు వేసి బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారిని ఒప్పించి మెప్పించి బీసీ రిజర్వేషన్లు అమలు జరిగేలా చర్యలు తీసుకుంటే బీసీ సమాజం బిజెపిని విశ్వసిస్తుందని, భవిష్యత్తులో బీసీల మద్దతు ఆ పార్టీకి ఉంటుందని ఆయన వెల్లడించారు. కానీ బీసీల విషయంలో బిజెపి ఆలోచించకుండా లేని అధికారాలను రాష్ట్ర ప్రభుత్వానికి అంటగట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు 42 శాతం తక్షణమే పెంచాలని, స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేస్తూ బీసీ సమాజాన్ని తీవ్ర గందరగోళనీ కి గురి చేస్తు ఉండడం చాలా బాధాకరమన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో అందరూ ఊహించినట్టు కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయాన్ని తీసుకోకపోవడా న్నీ స్వాగతిస్తున్నామని, ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై ఇంకా ఒత్తిడి పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని తీసుకుని ఢిల్లీకి వెళ్లి ప్రధానిని కలవాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర హైకోర్టు తీర్పు రిజర్వు చేసిందని కోర్టు తీర్పును బట్టి అనుసరిస్తామంటే బీసీలు ఎవరు ఒప్పుకోరని, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ కు,ఫుల్ బెంచ్ కు, ఆ తర్వాత సుప్రీంకోర్టు కు అప్పీలుకు వెళ్లే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం పైన రాజకీయంగా ఒత్తిడి పెంచడానికి జూలై 21వ తేదీ నుండి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న దరిమిల పార్లమెంట్ సమావేశాల్లో బిజెపి ప్రభుత్వంపై పార్లమెంటులో యూపీఏ పక్షాన తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చి రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోకుండా కోర్టు తీర్పులని కుంటి సాకులు చెబితే రాష్ట్ర ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి దశ దిశ కరువైంది

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాచం వెంకటేశ్వర్లు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వానికి దశ దిశ కరువైందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతినిధి కాచం వెంకటేశ్వర్లు ఆరోపించారు. మంగళవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కాసం వెంకటేశ్వర్లు మాట్లాడారు. కాంగ్రెస్ కేబినెట్ మీటింగ్ అట్టహాసంగా జరిగింది. కానీ వారం రోజుల పాటు సుదీర్ఘ ప్రిపరేషన్ తర్వాత జరిగిన ఆ సమావేశంలో తేల్చింది ఏమీలేదు. నిర్ణయాలు ఏవీ లేవు. అసలు ఆ కేబినెట్ మీటింగ్ ఎందుకు పెట్టారన్నదే సందేహంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి దశదిశ కరువైంది. రైతుభరోసా పేరిట రైతుల ఖాతాల్లో మొత్తం డబ్బులు జమ చేశామని చెప్పుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుని సమావేశాన్ని ముగించారు. అసలు ఆరు గంటల పాటు చర్చించిన అంశాలు ఏమిటో ప్రజలకు చెప్పడం లేదన్నారు..రైతు భరోసా పైసలు గత మూడు విడతలు ఎగ్గొట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కోర్టు మొట్టికాయలు వేస్తుందేమోననే భయంతో, పోటీకి అభ్యర్థులు దొరకరన్న ఆందోళనతో రైతు భరోసా పేరిట హడావుడిగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేశారు. వాస్తవంగా భూముల అమ్మకంల ద్వారా వచ్చిన నిధులను, అప్పులు తెచ్చిన పైసలతో రైతులకు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇప్పుడు సీఎం పదవి లోకి వచ్చాక అదే దారిలో కొనసాగుతూ... కేసీఆర్ను మించిపోయే స్థాయిలో ప్రజలపై అప్పుల భారం పెడతారేమోనన్న అనుమానం కనపడుతోందన్నారు.

---

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్ కర్నూల్ జిల్లా

G2/775/2025 తేది.13-06-2025
Gazette No.76/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూ సేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

**ఫారం. 6**
**ప్రాథమిక ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా **తాడూర్** మండలములోని **అంతారం** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.0.19** గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా **డిస్ట్రిబ్యూటరీ కెనాల్ - 28 (MINOR - 4R SM1 ON MJR-2)** నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు **ఎ.0.19** గు॥ భూమి **డిస్ట్రిబ్యూటరీ కెనాల్ - 28 (MINOR - 4R SM1 ON MJR-2)** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరంచుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూములు వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**
గ్రామము: **అంతారం** మండలం: **తాడూర్** జిల్లా: **నాగర్ కర్నూల్**

| క్రమ సంఖ్య | సర్వే నెం. ఎ స్. డి. నెం. | పట్టా ఇనాం మొ॥ | భూ వర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుం.లు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు: చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు: వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 127 | పట్టా | మెట్ట | 0.19 | బాషమోని శ్రీను తండ్రి బాలయ్య (0.04) బాషమోని వెంకటయ్య తండ్రి చిన్నయ్య (0.06) పోలెమోని ఎల్లమ్మ భర్త కృష్ణయ్య (0.069) బండారు రాములు తండ్రి మాసయ్య బాషమోని బాలమణి బాషమోని బాలమణి భర్త శ్రీనయ్య బి. చిన్న కుర్మయ్య తండ్రి బాలయ్య బి. పెద్ద కుర్మయ్య తండ్రి బాలయ్య బండారు కళావతి భర్త శ్రీకాంత్ నాంపల్లి పార్వతమ్మ భర్త కృష్ణయ్య | 128 | విబి | 125 | విబి | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | 0.19 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, **యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములోగా **ప్రత్యేక ఉప కలెక్టరు యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ నష్టపరిహరము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము- III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యూనిట్ - 1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూలు
సం/ అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూలు
సం/ జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూలు

DIPR.Ro.No.297/LA-PP/ADVT/PUB/2025-26

---

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్ కర్నూల్ జిల్లా

No. G2/782/2025 తేది.13-06-2025
Gazette No.69/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూ సేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము.

**ఫారం. 6**
**ప్రాథమిక ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా **వంగూర్** మండలములోని **వంగూర్** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.0.11** గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా **డిస్ట్రిబ్యూటరీ కెనాల్ - 82 (MJR-7/MIR-3)** నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు **ఎ.0.11** గు॥ భూమి **డిస్ట్రిబ్యూటరీ కెనాల్ - 82 (MJR-7/MIR-3)** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరంచుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూములు వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**
గ్రామము: **వంగూర్** మండలం: **వంగూర్** జిల్లా: **నాగర్ కర్నూల్**

| క్రమ సంఖ్య | సర్వే నెం. ఎ స్. డి. నెం. | పట్టా ఇనాం మొ॥ | భూ వర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుం.లు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు: చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు: వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 194 | లావుణి పట్టా | మెట్ట | 0.11 | యస్. విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి మోహన్ రెడ్డి (0.06) యస్. పవన్ కుమార్ రెడ్డి తండ్రి మోహన్ రెడ్డి (0.05) ఆర్కపల్లి సత్యనారాయణ తండ్రి హన్యమ్మ బొల్లె పద్మ భర్త రాజు అరెకంటి లక్ష్మీమ్మ భర్త ఈశ్వరయ్య ఎ. జంగయ్య భర్త గోకారి సంపతి మల్లారెడ్డి తండ్రి చిన్న పుల్లారెడ్డి ఎత్తపు కిష్టయ్య తండ్రి రామయ్య సంపతి శ్రీనివాస్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి ఆర్కపల్లి బాలస్వామి తండ్రి ఇద్దయ్య మరియు ఇతరులు | 205 | 194 | 140 | 202 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తము | | 0.11 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తు లందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, **యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములోగా **ప్రత్యేక ఉప కలెక్టరు యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ నష్టపరిహరము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము- III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యూనిట్ - 1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూలు
సం/ అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూలు
సం/ జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూలు

DIPR.Ro.No.284/LA-PP/ADVT/PUB/2025-26

---

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్ కర్నూల్ జిల్లా

నెం.G2/770/2025 తేది.13-06-2025
Gazette No.81/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూ సేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

**ఫారం. 6**
**ప్రాథమిక ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా **తాడూర్** మండలములోని **యాదిరెడ్డిపల్లి** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.3.38 1/2** గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా **డిస్ట్రిబ్యూటరీ కెనాల్ - 28 (MJR - 1/MIR- 3)** నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు **ఎ.3.38 1/2** గు॥ భూమి **డిస్ట్రిబ్యూటరీ కెనాల్ - 28 (MJR - 1/MIR- 3)** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరంచుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూములు వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**
గ్రామము: **యాదిరెడ్డిపల్లి** మండలం: **తాడూర్** జిల్లా: **నాగర్ కర్నూల్**

| క్రమ సంఖ్య | సర్వే నెం. ఎ స్. డి. నెం. | పట్టా ఇనాం మొ॥ | భూ వర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుం.లు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు: చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు: వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 34 | పట్టా | మెట్ట | 0.20 | తలకొండపల్లి ఉపేంద్ర తండ్రి చంద్రయ్య (0.20) తలకొండపల్లి శ్రీశైలం తండ్రి చంద్రయ్య ఉప్పరి వెంకయ్య తండ్రి నర్సయ్య | 27 | విబి | 34 | 21 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 35 | పట్టా | మెట్ట | 0.02 | కోడిగంటి సురేందర్ రెడ్డి తండ్రి మాసిరెడ్డి (0.02) ఏదుల ముత్యాలమ్మ భర్త శ్రీరాములు ఏదుల శ్రీరాములు తండ్రి రాంచంద్రయ్య పి. పెద్ద యల్లయ్య గౌడ్ తండ్రి చిన్న రాములు తోగరి చెన్నమ్మ భర్త చెన్నయ్య - కోడిగంటి ధర్మారెడ్డి తండ్రి సురేందర్ రెడ్డి | 46 | 32 | 28 | 34 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 32 | పట్టా | మెట్ట | 0.20 | తలకొండపల్లి పెద్ద వెంకటయ్య తండ్రి జంగయ్య (0.05) తలకొండపల్లి చిన్న వెంకటయ్య తండ్రి జంగయ్య (0.06) తలకొండపల్లి శ్రీరాములు తండ్రి చంద్రయ్య (0.09) బుద్దారపు తిర్పతయ్య తండ్రి నారాయణ బుద్దారపు నరేంధర్ తండ్రి మైబూస్ వుద్దారపు మైబూస్ తండ్రి నారాయణ గోపి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి తండ్రి చంద్రశేఖర్ రెడ్డి | 28 | 33 | 32 | 26 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 33 | పట్టా | మెట్ట | 0.20 | వుద్దారపు మైబూస్ తండ్రి నారాయణ (0.16) బుద్దారపు పెద్ద తిర్పతయ్య తండ్రి నారాయణ (0.04) తలకొండపల్లి జంగయ్య తండ్రి రామయ్య చాకలి పర్వతాలు తండ్రి రంగయ్య తలకొండపల్లి మల్లేష్ తండ్రి రాములు తలకొండపల్లి పర్వతాలు తండ్రి ఆంజనేయులు తలకొండపల్లి మల్లేష్ తండ్రి ఆంజనేయులు చాకలి బాలస్వామి తండ్రి నారాయణ తలకొండపల్లి శివలీల భర్త శ్రీశైలం చాకలి ముత్తయ్య తండ్రి వెంకయ్య తలకొండపల్లి వెంకయ్య తండ్రి ముత్తయ్య బుద్దారపు తీర్పతయ్య తండ్రి నర్సయ్య బుద్దారపు వెంకటయ్య తండ్రి నర్సయ్య బుద్దారపు నరేంధర్ తండ్రి మైబూస్ తలకొండపల్లి గోవిందు తండ్రి ముత్తయ్య | 31 | 34 | 35 | 27 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 27 | పట్టా | మెట్ట | 0.35 1/2 | బుద్దారపు పెద్ద తిర్పతయ్య తండ్రి నారాయణ (0.04) బుద్దారపు వెంకటయ్య తండ్రి నర్సయ్య(0.06) బుద్దారపు చిన్న తిర్పతయ్య తండ్రి నర్సయ్య (0.06) చిలికేశ్వరం ఉస్సేన్ తండ్రి సాయన్న (0.191/2) చాకలి తిర్పతయ్య తండ్రి సాయిలు చాకలి బాలస్వామి తండ్రి నారాయణ బుద్దారం సాయిరాం తండ్రి బాలస్వామి బుద్దారపు బాలమ్మ భర్త తిర్పతయ్య చిలికేశ్వరం నారామ్మ భర్త వెంకటేష్ బుద్దారపు రాములు తండ్రి కృష్ణయ్య వుద్దారపు మైబూస్ తండ్రి నారాయణ | 9 | 22 | 27 | 25 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 26 | [illegible] | [illegible] | 0.34 | చిలికేశ్వరం ఉస్సేన్ తండ్రి సాయన్న (0.14) చిలికేశ్వరం నారామ్మ భర్త వెంకటేష్ (0.20) వుద్దారపు మైబూస్ తండ్రి నారాయణ [illegible] | 11 | 24 | 26 | 13 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 25 | పట్టా | మెట్ట | 0.27 | [illegible] | 26 | 24 | 10 | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | 3.38 1/2 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, **యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములోగా **ప్రత్యేక ఉప కలెక్టరు యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ నష్టపరిహరము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము- III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యూనిట్ - 1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూలు
సం/ అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూలు
సం/ జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూలు

DIPR.Ro.No.296/LA-PP/ADVT/PUB/2025-26

# వివాదాల సుడిలో బనకచర్ల




**ఏపీ - తెలంగాణ రాష్ట్రాల మధ్య బనకచర్ల ప్రాజెక్ట్ వివాదానికి దారి తీస్తోంది. ఓవైపు ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఏపీ సర్కార్ వేగంగా అడుగులు ముందుకు వేస్తోంది. మరోవైపు ఈ ప్రాజెక్ట్ కు ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని తెలంగాణ సర్కార్ చెబుతోంది. అసలు ఈ ప్రాజెక్ట్ ఏంటి.? వివాదానికి గల కారణాలేంటో చూద్దాం!**

'గోదావరి - బనకచర్ల ప్రాజెక్ట్'. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదానికి కారణమవుతున్న అంశం. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసింది. జల హారతి కార్పొరేషన్ ఏర్పాటుకు కూడా ఏపీ కేబినెట్ ఆమోదం కూడా తెలిపింది. మరోవైపు కేంద్రం నుంచి రావాల్సిన అన్నీ అనుమతులపై కూడా దృష్టి పెట్టింది.

**మూడు దశల్లో ఈ ప్రాజెక్టుకు ప్రణాళికలు:**
ప్రతిపాదిస్తోంది. ఈ మూడు దశల్లో నిర్మాణాలు ఎలా చేపట్టనున్నారు? అందుకు అవసరమైన ప్రణాళికలు ఏంటో తెలుసుకుందాం.

**మొదటి దశ – పోలవరం నుంచి కృష్ణా నది వరకు:**
బనకచర్ల తొలి దశలో పోలవరం ప్రాజెక్టు నుంచి గోదావరి వరద నీటిని కృష్ణా నదికి, అంటే ప్రకాశం బ్యారేజికి, తరలిస్తారు. అయితే, పోలవరం కుడి కాలువ సామర్థ్యం 17,500 క్యూసెక్కులు మాత్రమే. గోదావరి వరద నీటిని తరలించాలంటే కుడికాలువ సామర్థ్యాన్ని 38 వేల క్యూసెక్కుల ప్రవాహం తట్టుకునేలా పెంచాల్సి ఉంది. దీంతోపాటు, పోలవరం కుడి కాలువకు సమాంతరంగా 25 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహ సామర్థ్యం గల కొత్త వరద కాలువను తవ్వుతారు. అధిక వరదలు వచ్చినప్పుడు నీటిని మళ్లించడానికి, ప్రస్తుత కాలువపై ప్రవాహ భారం తగ్గించడానికి కొత్త కాలువ ఉపయోగపడుతుందన్నది ప్రభుత్వ ఆలోచన. దీంతోపాటు, ఈ నీటిని ఎత్తిపోసే తాడిపూడి ఎత్తిపోతల పథకం సామర్థ్యాన్ని పెద్ద ఎత్తున పెంచుతారు. అందుకు అవసరమైన అదనపు పంపులు, అధిక సామర్థ్యం గల మోటార్లు, పంపు హౌస్ విస్తరణ, కాలువల సామర్థ్యం పెంచడం వంటి పనులు చేపడతారు. ఈ మొదటి దశలో నీటి తరలింపు దాదాపు 175 కిలోమీటర్ల పొడవు ఉంటుంది.

**కృష్ణా నది నుంచి బొల్లపల్లి రిజర్వాయర్ వరకు రెండో దశ పనులు:**
తొలి దశలో పోలవరం నుంచి వైకుంఠపురం బ్యారేజి లేదా ప్రకాశం బ్యారేజి వద్దకు గోదావరి వరద జలాలను తరలిస్తారు. రెండో దశలో ప్రకాశం బ్యారేజి నుంచి బొల్లపల్లి వద్ద ప్రస్తుతం బనకచర్ల ప్రాజెక్టులో ప్రతిపాదిస్తున్న బొల్లపల్లి వద్ద నిర్మించే రిజర్వాయర్ కు నీటిని తరలిస్తారు. ఈ ప్రాజెక్టులో బొల్లపల్లి రిజర్వాయర్ చాలా కీలకమైన నిర్మాణం. ఈ రిజర్వాయర్ను 152 టీఎంసీలను నిల్వచేసే సామర్థ్యంతో నిర్మించాలన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రణాళిక. అయి-ంతే, దీన్ని 400 టీఎంసీల వరకు పెంచే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై మాత్రం ఇప్పటికి ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. నీటిని నిల్వ చేయడానికి, ఇక్కడి నుంచి నీటిని తరలించడానికి బొల్లపల్లి రిజర్వాయర్ చాలా ముఖ్యమైనది. ఈ రెండో దశలో సుమారు 152 కిలోమీటర్ల వరకు గోదావరి వరద జలాలను తరలిస్తారు.

బొల్లపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకు మూడో దశ పనులు: రెండు దశల్లో బొల్లపల్లి రిజర్వాయర్ వరకు నీటిని తరలించిన తర్వాత అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ వరకు నీటిని తరలించాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులో ఇదే సాంకేతికంగా సంక్లిష్టమైన దశగా నీటిపారుదల నిపుణులు చెబుతున్నారు. బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచే పెన్నా బెసిన్కు గోదావరి నీరు చేరుతుంది. ఈ దశలో ఓపెన్ కాలువలతోపాటు 20.50 కిలోమీటర్ల టన్నెల్ నిర్మించాల్సి ఉంది. ఆ తర్వాత 6.60 కిలోమీటర్ల దూరం అంటే సిద్ధాపురం వద్ద జంట సొరంగరాలు (ట్విన్ టన్నెల్స్) నిర్మిస్తారు. ఆ తర్వాత 17 కిలోమీటర్ల పైప్ లైన్స్ వేయాల్సి ఉంటుంది. ఈ మార్గంలో నల్లమల అటవీ ప్రాంతం, పర్వతాలతో నిండి ఉండటం, భూసేకరణ సమస్యలను అధిగమించడం కోసం ఈ టన్నెల్స్, పైప్ లైన్ ద్వారా నీటిని తరలించాలన్నది ప్రభుత్వ ఆలోచన. మూడో దశలో నీటిని 135 కిలోమీటర్లు తరలించాల్సి ఉంటుంది.

**400 కిలోమీటర్ల కాలువలు, తొమ్మిది లిఫ్టులు, నాలుగువేల మెగావాట్ల విద్యుత్:**
గోదావరి వరద జలాలను పెన్నా బెసిన్కు తరలించేందుకు మొత్తం మూడు దశలు కలిపి దాదాపు 400 కిలోమీటర్ల వరకు ఓపెన్ కాలువలు, టన్నెల్స్, పైప్ లైన్స్ వేయాల్సి ఉంది. బనకచర్ల ప్రాజెక్టులో మూడు దశల్లో 9 లిఫ్టులను ఏర్పాటు చేసి నీటిని ఎత్తిపోయాల్సి ఉంది. ప్రతీ దశలో మూడు లిఫ్టులు ఏర్పాటు చేయాలి. నీటిని ఎత్తిపోసేందుకు దాదాపు 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుందని నీటి పారుదల శాఖ ఇంజనీర్లు అంచనా వేస్తున్నారు.

**తెలుగుతల్లికి జలహారతి**
నకచర్లకు నీటిని తీసుకెళ్లగలిగితే నదుల అనుసంధానం పూర్తై రిజర్వాయర్ల అనుసంధానం కూడా పూర్తవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన దాదాపు రాష్ట్రమంతా అనుసంధానమై అదనపు ఆయకట్టు వస్తుందని తెలిపారు. గోదావరి –బనకచర్ల అనుసంధానం పూర్తైతే తెలుగుతల్లికి జలహారతి ఇచ్చినట్లేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు..

ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే రాష్ట్రానికి ఎంతో ఆదాయం:
మూడు దశల్లో ప్రాజెక్టు పూర్తికి ప్రణాళికలు చేపట్టామని తెలిపారు. పోలవరం నుంచి కృష్ణానదికి గోదావరి వరద నీరు మళ్లించటం మొదటి దశ అన్న సీఎం, రెండోదశలో బొల్లాపల్లి జలాశయం నిర్మించి అక్కడికి నీళ్లు తరలిస్తామని వెల్లడించారు. మూడోదశలో బొల్లాపల్లి నుంచి బనకచర్ల రెగ్యులేటర్కు నీటిని మళ్లిస్తామన్నారు. బనకచర్ల రాయలసీమకు గేట్ వే కానుందని తెలిపారు. ఈ బృహత్తర ప్రాజెక్టు ద్వారా రాయలసీమ జిల్లాలతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ప్రయోజనం ఉంటుందన్నారు. దాదాపు 80 వేల కోట్లతో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే రాష్ట్రానికి ఎంతో ఆదాయం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి గేమ్ ఛేంజర్:**
గోదావరి - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. సమగ్ర నదుల అనుసంధానంతోనే రాష్ట్రంలో కరవు, ఇతర విపత్తులు ఎదుర్కోగలమని తెలిపారు. ప్రభుత్వం సక్రమంగా పనిచేసి నీటిని ఒడిసిపట్టుకోవటంతో 729 టీఎంసీల నీరు నిల్వచేసుకోగలిగామన్నారు. సమగ్ర నదుల అనుసంధానం చేస్తే భవిష్యత్తులో నీటి సమస్యలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. ఖరీఫ్ తర్వాత ఇంతపెద్ద మొత్తంలో నీటిని నిల్వ చేయటం చరిత్రలో ఇదే ప్రథమమని అన్నారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్లో నీటి పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు.

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఎన్టీఆర్ సీఎం అయ్యే వరకూ నీటి పరిరక్షణ చర్యలు మాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు. తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా ఎన్టీఆర్ రాయలసీమకు నీళ్లు తీసుకొచ్చిన నాయకుడని ప్రశంసించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ 90శాతం ప్రాజెక్టులు తెలుగుదేశం ప్రభుత్వమే చేపట్టి పూర్తి చేసిందన్నారు. ఉత్తరాంధ్రలో నీటివనరుల మౌలిక సదుపాయాలు తక్కువ ఉండటం వల్ల వర్షపాతం ఉన్నా నీటి సమస్యలు ఎక్కువని అన్నారు. రాయలసీమకు నీళ్లవ్వగలిగితే రత్నాల సీమ చేయొచ్చని అభిప్రాయపడ్డారు. రాయలసీమకు నీళ్లిస్తే, డెల్టాకంటే ఆ ప్రాంతానికి ఎక్కువ ఆదాయం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

**3 ఏళ్లలో గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును పూర్తి:**
డబ్బుంటే 3 ఏళ్లలో గోదావరి–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును పూర్తి చేయొచ్చని చంద్రబాబు తెలిపారు. ప్రధాని మోదీకి ఈ ప్రాజెక్టు నివేదిక పంపిస్తున్నామన్నారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్తో దీనిపై ఇప్పటికే మాట్లాడామని తెలిపారు. కేంద్రమే మొత్తం భరించలేదు కాబట్టి హైబ్రిడ్ మోడల్లో నిధుల సమీకరణ ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. గోదావరి –బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు పూర్తైతే దేశంలోనే అతిపెద్ద ఇరిగేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

చరిత్ర తిరగరాయబోయే ఈ ప్రాజెక్టు: ఈ ప్రాజెక్టు వల్ల 80 లక్షల మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. 7.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు వస్తుందని వ్యాఖ్యానించారు. దాదాపు 48 వేల ఎకరాల భూ సేకరణ అవసరమని వివరించారు. అటవీ భూమి 17 వేల ఎకరాల అవసరం అవుతుందన్నారు. చరిత్ర తిరగరాయబోయే ఈ ప్రాజెక్టును ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. రాబోయే తరాలకు నీటి సమస్య లేకుండా చేసే ఈ ప్రాజెక్టుపై ప్రజల్లో కూడా చర్చ జరగాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**హైబ్రీడ్ విధానంలో పూర్తిచేసే ఆలోచన: గోదావరి –బనకచర్ల అనుసంధాన :**
ప్రాజెక్టును హైబ్రీడ్ విధానంలో పూర్తిచేసే ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ప్రైవేటు సంస్థలు ప్రాజెక్టు చేపడితే తర్వాత ప్రభుత్వం వాటికి చెల్లింపులు చేసే హైబ్రీడ్ విధానం రాజస్థాన్లో చేశారని గుర్తు చేశారు. రహదారులు నిర్మాణం ఎలా జరుగుతోందో, ప్రాజెక్టులు నిర్మాణం కూడా ప్రైవేటు సంస్థలు చేపట్టి నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు. వయబిలిటీ గ్యాప్ ఫండ్ వరకూ ప్రభుత్వం ఇస్తుందని తర్వాత సకాలంలో నీరిస్తేనే చెల్లింపులు చేసే హైబ్రీడ్ విధానంపై ఆలోచనలు చేస్తున్నామన్నారు. డీపీఆర్ పూర్తి చేసి 2-3 నెలల్లో టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. ప్రపంచం మొత్తం ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ వైపు పయణిస్తోందని తెలిపారు. మనమూ ఆ దిశగా ఆలోచనలు చేయాల్సి ఉందని స్పష్టం చేశారు. సగటు యూనిట్ విద్యుత్ ధరను 5.18 నుంచి 4.80 రూపాయలకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకు వినూత్న ఆలోచనలు చేస్తున్నామన్న సీఎం, వచ్చే 5 ఏళ్లలో విద్యుత్ రంగంలో వినూత్న మార్పు చూస్తారని తెలిపారు.




## తెలంగాణ అభ్యంతరం ఏంటీ?

బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ప్రాజెక్టు అమలైతే తెలంగాణకు చెందిన గోదావరి నీటి వాటా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు కొరత ఏర్పడుతుందని పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. వృథాగా పోతున్న నీరు తెలంగాణకు కూడా అవసరం ఉందని అంటున్నారు. తెలంగాణకు సంబంధించిన స్టేక్హోల్డర్స్ను సంప్రదించకుండా ఏపీ ఏకపక్షం గా నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడుతోంది. ఇటీవలనే సీఎం రేవంత్ రెడ్డి బృందం ఢిల్లీలో పర్యటించింది. కేంద్ర జలశక్తి మంత్రికి ప్రాజెక్ట్ కు ఫిర్యాదు చేసింది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా నిలవరించాలని కోరింది. మరోవైపు తెలంగాణలోని పలు రాజకీయ పక్షాలతో పాటు ఇతర సంఘాలు కూడా ఈ ప్రాజెక్ట్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్ట్ పనులు ముందుకు సాగకుండా అడ్డుకోవాలని సర్కార్ పై ఒత్తిడి తెచ్చే పనిలో ఉన్నాయి.

## బనకచర్ల ప్రాజెక్ట్ – 10 ముఖ్యమైన అంశాలు:

గోదావరి నిరంతరం పారుతూనే ఉంటుంది. ముఖ్యంగా వర్షాకాలం సమయంలో భారీస్థాయిలో వరద పారుతుంది. ఈ సమయంలో వేల టీఎంసీల నీళ్లు వృథాగా సముద్రంలోకి కలిసిపోతుంటాయి. అయితే ఏటా సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి వరద జలాలను రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు తరలించేందుకు గోదావరి%–%బనకచర్ల ప్రాజెక్టును నిర్మించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

ఏపీ సర్కార్ చెబుతున్న వివరాల ప్రకారం%ా%. గోదావరి నుంచి సగటున ప్రతి ఏడాది రెండు వేల టీఎంసీల నీళ్లు సముద్రంలో కలిసిపోతున్నాయి. కాబట్టి వృథా నీటి నుంచి వరదల సమయంలో 200 టీఎంసీలను మళ్లించాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది. అందుకోసమే ఈ ప్రాజెక్ట్ ను తెరపైకి తీసుకువచ్చినట్లు ఏపీ సర్కార్ చెబుతోంది.

మొత్తం రూ.80,112 కోట్లతో గోదావరి - బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందుకోసం జల హారతి కార్పొరేషన్ ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఈ ప్రాజెక్ట్ కు సంబంధించిన పూర్తి నివేదికను కేంద్ర జల శక్తి శాఖకు కూడా అందజేసింది.

రాయలసీమకు తాగునీటితో పాటు కొత్తగా మూడు లక్షల హెక్టార్ల ఆయకట్టుకు నీరందించడం ఈ ప్రాజెక్ట్ ఉద్దేశ్యం. అంతేకాకుండా సాగర్ కుడి కాలువ, వెలిగొండ, గాలేరు నగరి, కేసీ కెనాల్, తెలుగు గంగా కింద 22 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది.

ఈ ప్రాజెక్ట్ ను మొత్తం 3 దశల్లో పూర్తి చేయాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది. గోదావరిలో వరద వచ్చినప్పుడు రోజుకు రెండు టీఎంసీల చొప్పున ఏటా 200 టీఎంసీలను తీసుకోనుంది. పోలవరం కుడి కాల్వ ద్వారా కృష్ణా నదిలోకి . అక్కడి నుంచి నాగార్జునసాగర్ కుడికాలువ ద్వారా కొత్తగా నిర్మించే బొల్లాపల్లి రిజర్వాయర్లోకి తీసుకోనుంది. అక్కడ్నుంచి బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్కు తరలించాలనేది ఏపీ సర్కార్ ప్లాన్.

మొదటి దశ కింద పోలవరం నుంచి కృష్ణా నదికి జలాల మళ్లించాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది. సెకండ్ ఫేజ్ కింద బొల్లపల్లి వద్ద రిజర్వాయర్ నిర్మించి%ా% అక్కడికి నీళ్లు తరలించాలని చూస్తోంది. ఇక ఫైనల్ ఫేజ్ లో బొల్లపల్లి నుంచి బనకచర్ల రెగ్యులేటర్కు నీళ్లు తరలించాలని భావిస్తోంది.

గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు కోసం 48 వేల ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంటుంది. 2 టన్నెళ్లు, 9 చోట్ల పంపు హౌస్ల నిర్మాణం అవసరమని ఏపీ సర్కార్ భావిస్తోంది. కొన్నిచోట్ల గ్రావిటీ కాలువల నిర్మాణం కూడా చేపట్టే అవకాశం ఉంది.

ఈ ప్రాజెక్ట్ ను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేస్తోంది. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని%ా% కానీ జీడబ్ల్యూడీటీ - 1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదని తెలంగాణ సర్కార్ ప్రస్తావిస్తోంది. ఈ ప్రాజెక్ట్ విభజన చట్టానికి వ్యతిరేకమని చెబుతోంది. ఈ ప్రాజెక్టులో నాగార్జున సాగర్ ను వినియోగించడాన్ని ముఖ్యంగా తప్పుబడుతోంది.

2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, సీడబ్ల్యూసీ, జల్శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్లో చర్చించి అనుమతి పొందాలి. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని తెలంగాణ ప్రభుత్వం ఆరోపిస్తోంది.

తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎం సీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్వోసీ) జారీ చేయాలి. దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలి. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుంది. ఆ తర్వాత ఏపీ చేపట్టే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని చెబుతోంది. ఇదే విషయంపై జూన్ 19వ తేదీన కేంద్రానికి తెలంగాణ సర్కార్ ఫిర్యాదు చేసింది. ఇదే విషయంపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందిస్తూ "సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంతవరకు సమంజసం? రెండు రాష్ట్రాల జల వివాదాల వల్ల ఎలాంటి లాభం లేదు. సముద్రంలో కలిసే నీటి వాడకంపై చట్టబద్ధత కావాలంటే కేంద్రంతో చర్చిద్దాం" అని వ్యాఖ్యానించారు.

సూర్య
స్పోర్ట్స్
సూర్య
హైదరాబాద్
బుధవారం
25 జూన్ 2025


కొంప ముంచిన జైస్వాల్..

# కట్టలు తెంచుకున్న సిరాజ్ ఆగ్రహం!..

### డకెట్ సెంచరీ

టీమిండియాతో తొలి టెస్టులో ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ శతక్కొట్టాడు. ఆఖరిదైన ఐదో రోజు ఆటలో భాగంగా రెండో ఇన్నింగ్స్లో.. 122 బంతుల్లో వంద పరుగుల మార్కు అందుకున్నాడు. తద్వారా 2010 తర్వాత ఓ టెస్టు మ్యాచ్లో ఇంగ్లండ్ తరఫున నాలుగో ఇన్నింగ్స్లో సెంచరీ చేసిన తొలి ఓపెనింగ్ బ్యాటర్గా నిలిచాడు. చివరగా 2010లో బంగ్లాదేశ్తో మీర్పూర్ టెస్టులో అలిస్టర్ కుక్ ఈ ఘనత సాధించాడు. ఇదిలా ఉంటే.. బెన్ డకెట్కు టెస్టుల్లో ఇది ఆరో శతకం. నిజానికి.. టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఫీల్డింగ్ వైఫల్యం కారణంగానే డకెట్ సెంచరీ మార్కు అందుకున్నాడని చెప్పవచ్చు.

**జైసూ తప్పిదం..**

ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 39వ ఓవర్లో భారత పేసర్ మహ్మద్ సిరాజ్ బంతితో రంగంలోకి దిగాడు. ఈ క్రమంలో ఐదో ప్రయత్నంలో షార్ట్ బంతిని సంధించంగా.. దానిని ఆడే క్రమంలో నియంత్రణ కోల్పోయిన డకెట్.. బంతిని గాల్లోకి లేపాడు. టాప్ ఎడ్జ్ తీసుకున్న బంతి గాల్లో ఉన్న వేళ డీప్ బ్యాక్వర్డ్ స్క్వేర్ లెగ్ నుంచి పరిగెత్తుకు వచ్చిన జైస్వాల్ క్యాచ్ అందుకోవడంలో విఫలమయ్యాడు.

**సిరాజ్ ఆగ్రహం :**

అప్పటికి డకెట్ 97 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఉన్నాడు. కొరకరాని కొయ్యగా మారిన అతడిని అవుట్ చేసే అవకాశాన్ని జైసూ జారవిడవడంతో సిరాజ్ తీవ్ర అసంతృప్తికి లోనయ్యాడు. గాల్లోకి పంచ్లు విసురుతూ ఆగ్రహం వెళ్లగక్కాడు. మరోవైపు.. భారత జట్టు హెడ్కోచ్ గౌతం గంభీర్ కూడా అసహనానికి లోనయ్యాడు.కాగా ఇంగ్లండ్తో తొలి టెస్టులో జైస్వాల్ క్యాచ్లు డ్రాప్ చేయడం ఇది నాలుగోసారి. తొలి ఇన్నింగ్స్లో మూడుసార్లు ఇదే తరహాలో జైసూ కారణంగా ప్రత్యర్థి బ్యాటర్లు అవుటయ్యే ప్రమాదం తప్పించుకున్నారు.

క్యాచ్ విన్ మ్యాచెస్ అంటారు కదా! కానీ జైసూ ఇలా కీలక సమయాల్లో పదే పదే క్యాచ్లు మిస్ చేయడం ఎక్కడికి దారితీస్తుందో చూడాలి! ఒకవేళ వీటి కారణంగా మ్యాచ్ ఫలితం గనుక తారుమారైతే జైస్వాల్పై విమర్శల జడి కురవడం ఖాయం.



**వర్షం వల్ల ఆగిన మ్యాచ్ :**

ఇక బ్యాటర్గా మాత్రం ఈ యువ ఓపెనర్ లీడ్స్ టెస్టులో సత్తా చాటాడు. తొలి ఇన్నింగ్స్లో శతకం (101) బాదిన జైసూ.. రెండో ఇన్నింగ్స్లో మాత్రం నాలుగు పరుగులకే పెవిలియన్ చేరాడు.

కాగా భారత్ విధించిన 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లండ్ నిలకడైన ఆటతో ముందుకు సాగుతోంది. మంగళవారం నాటి ఆఖరి రోజు ఆటలో 40.5 ఓవర్ల వద్ద వర్షం కారణంగా ఇంగ్లండ్ బ్యాటింగ్ నిలిచిపోయింది. అప్పటికి ఓపెనర్లు డకెట్ 105, జాక్ క్రాలే 59 పరుగులతో ఉండగా.. ఇంగ్లండ్ వికెట్ నష్టపోకుండా 181 పరుగులు చేసింది. విజయానికి భారత్ ఇంకా పది వికెట్ల దూరంలో ఉండగా.. ఇంగ్లండ్ గెలుపునకు 190 పరుగులు అవసరం.

# బెల్జియం చేతిలో 3-6 తేడాతో ఓటమి

### భారత హాకీ జట్టుకు వరుసగా ఏడో ఓటమి





భారత హాకీ జట్టు: జూన్ 21, శనివారం ఆంట్వెర్ప్లో జరిగిన తమ చివరి మ్యాచ్లో బెల్జియం చేతిలో 3-6 తేడాతో ఓటమి పాలవడంతో ప్రో లీగ్ యొక్క యూరోపియన్ లెగ్లో భారతదేశం యొక్క కష్టాలు కొనసాగాయి.ఈ ఫలితం టోర్నమెంట్లో వారి వరుసగా ఏడవ ఓటమిని సూచిస్తుంది మరియు 2026 హాకీ ప్రపంచ కప్కు ప్రత్యక్ష అర్హత స్థానాన్ని పొందే అవకాశాలను మరింత దెబ్బతీసింది.

ప్రపంచ నంబర్ 3 బెల్జియం ప్రారంభంలోనే గోల్ చేసి దాదాపు వెంటనే బాధ్యతను చేపట్టింది, అనుభవజ్ఞుడైన డిఫెండర్ ఆర్థర్ వాన్ డోరెన్ ప్రారంభ నిమిషంలోనే పెనాల్టీ కార్నర్ను గోల్గా మార్చాడు. భారతదేశం కొంతసేపు మరింత నష్టాన్ని ఆపగలిగింది, కానీ అలెగ్జాండర్ హెండ్రిక్స్ 28వ నిమిషంలో మరో పెనాల్టీ కార్నర్ మార్పిడితో బెల్జియం ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు, భారతదేశం 0-2తో హాఫ్ టైంకు చేరుకుంది. భారతదేశం మూడవ క్వార్టర్లో తిరిగి పుంజుకుంది, చాలా అవసరమైన ఆవశ్యకతను ప్రదర్శించింది. 36వ నిమిషంలో పెనాల్టీ కార్నర్ ద్వారా దిల్ప్రీత్ సింగ్ భారత ఖాతా తెరిచాడు, మరియు కేవలం రెండు నిమిషాల తర్వాత, మన్దీప్ సింగ్ చక్కటి ఫీల్డ్ గోల్తో స్కోరును సమం చేశాడు, ఇది టర్నరౌండ్ ఆశలను రేకెత్తించింది.

అయితే, చివరి క్వార్టర్ భారత రక్షణకు వినాశకరమైనదిగా నిరూపించబడింది. బెల్జియం రక్షణాత్మక లోపాలను సద్వినియోగం చేసుకుని త్వరగా నియంత్రణను తిరిగి పొందింది. రోమన్ దువెకోట్, థిబ్యూ స్టాక్బ్రోక్స్ మరియు వాన్ డోరెన్ వరుసగా మూడు ఫీల్డ్ గోల్స్ జోడించి ఆటను భారతదేశం అందుకోలేని విధంగా ఉంచారు, ఆధిక్యాన్ని 5-2కి పెంచారు.56వ నిమిషంలో పెనాల్టీ కార్నర్ను మలిచిన డిఫెండర్ అమిత్ రోహిదాస్ ద్వారా భారతదేశం ఒక గోల్ను తిరిగి సాధించగలిగింది. కానీ బెల్జియం దాదాపు వెంటనే స్పందించింది, టామ్ బూన్ 59వ నిమిషంలో గోల్ చేసి మ్యాచ్ను 6-3తో ముగించాడు. బెల్జియం ఆరు పెనాల్టీ కార్నర్ అవకాశాలను సృష్టించినప్పటికీ - తొమ్మిది - క్లిష్టమైన క్షణాల్లో భారతదేశం అమలు మరియు ప్రశాంతతతో ఇబ్బంది పడింది. ఈ తాజా ఓటమితో, భారతదేశం తొమ్మిది జట్ల స్టాండింగ్లో 15 పాయింట్లతో ఎనిమిదో స్థానంలో ఉంది, ఐదు విజయాలు మాత్రమే సాధించింది మరియు 10 ఓటములను చవిచూసింది. ఈ లెగ్లో పురుషుల జట్టు ఇప్పటికే నెదర్లాండ్స్, అర్జెంటీనా మరియు ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది మరియు యూరోపియన్ దశలో వారి చివరి మ్యాచ్ జూన్ 21 ఆదివారం బెల్జియంతో తిరిగి జరుగుతుంది. ముగింపు ఆటలో విజయం వారి క్షీణిస్తున్న టోర్నమెంట్ అవకాశాలను ప్రభావితం చేయడం కంటే వారి గర్వాన్ని కాపాడుకోవడం గురించి ఎక్కువగా ఉంటుంది.

# ఆసియా కప్ నుంచి పాకిస్తాన్ ఔట్.. ?




ఈ ఏడాది చివర్లో భారత్లో జరగాల్సిన ఆసియా కప్-2025 కోసం టోర్నీ అధికారిక ప్రసారదారు సోనీ స్పోర్ట్స్ ఓ ప్రత్యేక పోస్టర్ను విడుదల చేసింది. ఈ పోస్టర్లో భారత్, బంగ్లాదేశ్, శ్రీలంక టీ20 జట్లకు చెందిన కెప్టెన్లు సూర్యకుమార్ యాదవ్, నజ్ముల్ శాంటో, చరిత్ అసలంక మాత్రమే ఉన్నారు. ఈ పోస్టర్లో పాకిస్తాన్కు ప్రాతినిధ్యం లేకపోవడం సోషల్మీడియాలో చర్చలకు తావిచ్చింది.

ఆసియా కప్ నుంచి పాక్ వైదొలిగిందని ప్రచారం మొదలైంది. పహల్గాం ఉదంతం, తదనంతర పరిణామాల్లో (ఆపరేషన్ సిందూర్) భారత్, పాక్ మధ్య అప్పటివరకు ఉన్న తేలికపాటి సంబంధాలు కూడా తెగిపోయిన విషయం తెలిసిందే. క్రీడలు సహా అన్ని అంశాల్లో భారత్ పాక్తో సంబంధాలు తెంచుకుంది. క్రికెట్కు సంబంధించి ఆసియా కప్, ఐసీసీ టోర్నీల్లో, అదీ తటస్థ వేదికల్లో మాత్రమే భారత్ పాక్తో మ్యాచ్లు ఆడే విషయం పరిశీలనలో ఉంది. వాస్తవానికి క్రికెట్లో కూడా భారత్ పాక్తో పూర్తి స్థాయి సంబంధాలు తెంచుకోవాలని భారతీయుల నుంచి ఒత్తిడి ఉంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా పాకిస్తాన్కు చెందిన మంత్రి, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మొహిసిన్ నక్వీ ఉండటంతో భారత్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలుగుతుందని పలు నివేదికలు తెలిపాయి.

మరికొన్ని నివేదికలేమో భారత్ తమ దేశ క్రికెట్ బోర్డు (బీసీసీఐ) పరపతిని ఉపయోగించి పాకిస్తాన్నే ఆసియా కప్ నుంచి వైదొలిగేలా చేస్తుందని చెప్పాయి. తాజాగా సోనీ స్పోర్ట్స్ పాక్ ప్రాతినిధ్యం లేని పోస్టర్ను విడుదల చేయడంతో ఇదే నిజమైదేంమోనని అనిపిస్తుంది.

మొత్తానికి సోనీ స్పోర్ట్స్ విడుదల చేసిన ఆసియా కప్ పోస్టర్ భారత్, పాక్ల మధ్య మరోసారి అగ్గి రాజేసేలా ఉంది.కాగా, ఆసియా కప్ 2025పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఈ టోర్నీ యొక్క ఖచ్చితమైన వివరాలు, వేదికలు, షెడ్యూల్ గురించి ఏసీసీ ఎలాంటి సమాచారం ఇవ్వ లేదు. ఏసీసీ అధ్యక్షుడిగా పాక్కు చెందిన వ్యక్తి ఉన్నా, తమ దేశ భాగస్వామ్యంపై ఇప్పటివరకు స్పందించలేదు. కొద్ది రోజుల కిందట టోర్నీని భారత్లో కాకుండా యూఏఈలో నిర్వహిస్తారని కూడా ప్రచారం జరిగింది.

2031 వరకు ఏసీసీ ఈవెంట్స్ హక్కులను దక్కించుకున్న సోనీ స్పోర్ట్స్ సోనీ పిక్చర్స్ నెట్వర్క్ ఇండియా 2024 నుండి 2031 వరకు అన్ని ఏసీసీ టోర్నమెంట్ల మీడియా హక్కులను 170 మిలియన్ల బేస్ ధరకు దక్కించుకుంది. ఇది మునుపటి సైకిల్ కంటే 70% ఎక్కువ. ఆశ్చర్యకరంగా మీడియా హక్కుల కోసం పోటీ బిడ్డింగ్ జరగలేదు. జియోస్టార్ మధ్యలో వైదొలిగింది.

# లీడ్స్ టెస్ట్లో కచ్చితంగా ఫలితం తేలుతుంది

### కేఎల్ రాహుల్



లీడ్స్లోని హెడింగ్లీ వేదికగా ఇంగ్లాండ్, టీమ్ఇండియా జట్ల మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ పోరు దాదాపు ముగింపునకు చేరుకుంది. ఈ మ్యాచ్లో కచ్చితంగా ఫలితం తేలుతుందని నాలుగో రోజు ఆట ముగిసిన తర్వాత కేఎల్ రాహుల్ అన్నాడు. అలాగే జట్టులో తనకు విభిన్న బాధ్యతలు, పాత్రలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నాడు. తనకు సరిపోయే బ్యాటింగ్ ఆర్డర్ ఏంటో తిరిగి తెలుసుకున్నందుకు ఆనందంగా ఉందన్నాడు. 'రెండు సంవత్సరాలుగా, బ్యాటింగ్ ఆర్డర్లో నా స్థానం ఏంటి? నాకు ఏది సౌకర్యంగా ఉందో.. నేను మర్చిపోయాను! నాకు విభిన్న బాధ్యతలు, పాత్రలు ఇవ్వడం సంతోషంగా ఉంది. ఇది నాలో చాలా ఉత్తేజం నింపింది. నాకు నేను సవాలు విసురుకోవడానికి సాయపడింది. నన్ను మరింత రాటుదేలేలా చేసింది. నేను ఈ ప్రయాణాన్ని ఆస్వాదించాను' అని నాలుగో రోజు ఆట ముగిసిన అనంతరం కేఎల్ రాహుల్ అన్నాడు. అలాగే మొదటి టెస్ట్ మ్యాచ్ చివరిరోజు కచ్చితంగా ఫలితం తేలుతుందని అతడు ఆశాభావం వ్యక్తంచేశాడు. భారత బౌలర్లు ఇంగ్లాండ్ను ఆలౌట్ చేసి, సిరీస్లో 1-0 ఆధిక్యం సాధిస్తారని విశ్వాసం వ్యక్తంచేశాడు. 'మొదటి టెస్ట్ మ్యాచ్కు బ్లాక్ బస్టర్ ముగింపు రానుంది. కచ్చితంగా ఫలితం తేలుతుంది. ఇంగ్లాండ్ వాళ్లూ ఈ విషయాన్ని చెప్పారు. మా బౌలర్లు 10 వికెట్లు తీసుకొని టీమ్ఇండియాకు విజయాన్ని అందిస్తారు' అని కేఎల్ రాహుల్ విశ్లేషించాడు. భారత జట్టు రెండో ఇన్నింగ్స్లో కేఎల్ రాహుల్ 137 పరుగులు చేశాడు. రిషభ్ పంత్ (115)తో కలిసి నాలుగో వికెట్కు 195 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ ఇద్దరు బ్యాటర్లు రాణించడంతో టీమ్ఇండియా.. ఇంగ్లాండ్ ముందు 371 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచగలిగింది. నాలుగో రోజు చివర్లో 6 ఓవర్లు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 21 పరుగులు చేసింది. మరో 350 పరుగులు వెనకబడి ఉంది.

# టాప్స్లో 'లక్ష్య' నిత్య



దిల్లీ: టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం (టాప్స్)లో సీఎస్ఆర్ కార్యక్రమం 'లక్ష్య' అథ్లెట్ నిత్య గంధె (తెలంగాణ)కు చోటు దక్కింది. ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్లో భారత 4ఐ100 మీటర్ల రిలే జట్టు తరఫున రజతం సాధించిన నిత్యను కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ టాప్స్కు ఎంపిక చేసింది. మిగతా ముగ్గురు అథ్లెట్లు అభినయ రాజరాజన్, స్నేహా షానువల్లి, శ్రబాని నంద కూడా టాప్స్లో చోటు సంపాదించారు. డెకథ్లాన్ క్రీడాకారుడు తేజస్విన్ శంకర్, స్ప్రింటర్ అనిమేష్ కుజుర్, హైజంపర్ పూజ, సెర్విన్ సెబాస్టియన్ (రేస్ వాకింగ్), విథ్య రామరాజ్ (హర్డిల్స్), సచిన్ యాదవ్ (జావెలిన్ త్రో), యూనుస్ షా (మిడిల్ డిస్టేన్స్)లకు టాప్స్లో బెర్తులు దక్కాయి. ఈ పథకం కింద అత్యుత్తమ శిక్షణతో పాటు నెలకు రూ.25,000 భత్యం లభిస్తుంది. 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్కు సన్నాహాల్లో భాగంగా క్రీడా పరికరాల కొనుగోలు కోసం ఆర్చర్లు వెన్నం జ్యోతి సురేఖ, పర్ణీత్ కౌర్, ప్రియాంష్లకు టాప్స్ కింద రూ.11.90 లక్షలు మంజూరు చేశారు.

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా


# కిక్కిచ్చేలా 'డ్రాగన్'

పాన్ ఇండియా స్థాయిలో అత్యంత భారీగా తెరకెక్కుతున్న ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో మూవీ 'డ్రాగన్'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్', 'సలార్' వంటి విజయాల తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ నటిస్తున్న ఈ చిత్రం, అభిమానుల కోసం విజువల్ ఫెస్టివల్‌గా రూపొందుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రంలో మాస్, మిస్టిక్, ఎమోషన్ మిక్స్ ఉన్న కథే ప్రధాన ఆకర్షణగా నిలవనుందని సమాచారం. ఈ సినిమాకు సంబంధించి ఇటీవలే జరిగిన రషెస్ స్క్రీనింగ్ గురించి ఇప్పుడు టాక్ వైరల్ అవుతోంది. టెక్నికల్ ఎలిమెంట్స్ లేని రఫ్ కట్‌ను చూసిన రిలయబుల్ సొర్సెస్ ప్రకారం%ొ% సినిమాలో డీఐ, విజువల్ ఎఫెక్ట్స్, రీ రికార్డింగ్ లేకపోయినా పూనకాలు వచ్చే విధంగా ఔట్‌పుట్ ఉందట. అంటే.. సినిమాకు ఇంకా తుది మెరుగులు కూడా పడకముందే అందరికీ గూస్ బంప్స్ వచ్చేలా ఉందంటే, పూర్తయిన తర్వాత ఏ రేంజ్‌లో ఉంటుందో ఊహించడమే కష్టం. పైగా ఇందులోని పాత్రలు, ట్రీట్మెంట్, కథనశైలి ప్రేక్షకులను పూర్తిగా కట్టిపడేస్తాయని చెప్పుకుంటున్నారు. ఇక ఈ సినిమా టైటిల్ విషయంలో కూడా సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. 'డ్రాగన్' అనే పేరు తప్ప మరొకటి ఈ సినిమాకు సరిపోదని ఫీల్ అవుతున్నారు ఫ్యాన్స్. ఇది కేవలం సినిమా కాదు, రికార్డుల మీద రైడ్ చేసే ఓ మాస్ బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం ఏర్పడుతోంది. ప్రత్యేకంగా ఎన్టీఆర్ బాడీ లాంగ్వేజ్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో పాటు ప్రశాంత్ నీల్ యాక్షన్ బ్లాక్స్ అన్ని కలిస్తే ఈ సినిమా పదేళ్ల పాటు పాన్ ఇండియా స్థాయిలో చర్చకు వస్తుందని ఫ్యాన్స్ అంటున్నారు. ఇంతవరకూ విడుదలైన కొన్ని లుక్ ఫోటోలు, సెట్స్ లో వెలువడుతున్న అప్‌డేట్స్ ద్వారా సినిమాపై భారీ క్రేజ్ ఏర్పడింది. రష్మిక మందన్నా స్పెషల్ సాంగ్ చేయబోతున్నారనే టాక్‌తో మరింత హైప్ పెరిగింది. ప్రస్తుతం యాక్షన్ బ్లాక్స్ షూటింగ్ జోరుగా సాగుతుండగా, రవి బస్రూర్ కంపోజ్ చేస్తున్న మ్యూజిక్ కూడా స్పెషల్ హైలైట్ కానుందట.



# "తమ్ముడు" నుంచి సాంగ్ రిలీజ్

"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "తమ్ముడు" సినిమా నుంచి 'జై బగళాముఖీ..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు.

'జై బగళాముఖీ..' పాటకు జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు సాహిత్యాన్ని అందించగా, అజనీష్ లోకనాథ్ డివైన్ ట్యూన్ తో కంపోజ్ చేశారు. సింగర్ అబీ వీ ఆకట్టుకునేలా పాడారు. 'జై బగళాముఖీ..' పాట ఎలా ఉందో చూస్తే – ' జై బగళాముఖీ, జై శివనాయకీ, జై వనరూపిణీ, జై జయకారిణీ, విద్రుమ రూపిణి, విభ్రమ కారిణి, గగనఛత్ర వింధ్యాచలవాసిని, వీర విహారిణి, క్షుద్ర విదారిణి, సర్వజీవ సంరక్షిణి జననీ...' అంటూ సాగుతుందీ పాట. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి మహిమను కీర్తిస్తూ గ్రామ జాతర వేడుక సందర్భంగా 'జై బగళాముఖీ..' పాటను చిత్రీకరించారు.



# 'సయరా'లో ప్రత్యేకంగా నిలిచే నాలుగో సింగిల్

యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణంలో మోహిత్ సూరి దర్శకత్వంలో 'సయారా' చిత్రం రూపు దిద్దుకుంటున్న సంగతి తెలిసిందే. అహాన్ పాండే, అనీత్ పద్దా జంటగా తెరకెక్కిన ఈ చిత్రం నుంచి ఇప్పటికే మోస్ట్ రొమాంటిక్ సాంగ్స్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. 'సయారా' ఆల్బమ్‌లోని నాల్గవ పాట హమ్‌సఫర్‌ను తాజాగా విడుదల చేశారు. ఇప్పటివరకు ఈ చిత్రంలోని మూడు పాటలు విడుదల చేయగా అవన్నీ చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. సయారా టైటిల్ ట్రాక్, జుబిన్ నౌటియాల్ పాడిన బర్బాద్ సాంగ్, విశాల్ మిశ్రా ఆలపించిన తుమ్ హో తో పాటలు యూట్యూబ్‌ను షేక్ చేస్తున్నాయి. ఇప్పుడు సంగీత ద్వయం సచెట్–పరంపర పాడిన మరో రొమాంటిక్ పాటను రిలీజ్ చేశారు. మోహిత్ సూరి మొదటి సారిగా ఈ సంగీత ద్వయంతో కలిసి పని చేశారు. దీంతో ఈ పాట మీద సహజంగానే అంచనాలు పెరిగాయి.



అహాన్, అనీత్‌ల కెమిస్ట్రీని చాటేలా సాచెట్–పరంపర జంట అద్భుతంగా ఈ పాటను ఆలపించారు. ఇద్దరు వ్యక్తులు ఒకరినొకరు ఎలా ప్రేరేపించుకుని సంగీతం ఎలా తయారు చేసుకోవచ్చో చూడటానికి సాచెట్, పరంపర నిదర్శనంగా ఉంటారు. ఈ జంట పాడిన పాటతో అహాన్, అనీత్ కెమిస్ట్రీ కూడా మరింతగా ప్రొజెక్ట్ అయింది. సాచెట్, పరంపర మ్యూజిక్‌ను నిశితంగా పరిశీలించడానికి అహాన్, అనీత్ చాలా సమయం గడిపారు. సృజనాత్మక మనసులు ఎలా సహకరిస్తాయో, విభేదిస్తాయో, కలిసి అందమైన సంగీతాన్ని ఎలా సృష్టిస్తాయో నేర్చుకున్నారు. కాబట్టి ఈ చిత్రంలో అహాన్, అనీత్ గురించి మీరు చూసేది చాలా వరకు అది సాచెట్, పరంపర రిఫరెన్స్‌లానే ఉంటాయి. 'హమ్‌సఫర్' మా ఆల్బమ్‌లో చాలా ప్రత్యేకమైన పాట. సరైన సహచరుడు ఎదురైనప్పుడు జీవితం ఎంతో గొప్పగా ఉంటుందని చెప్పే సందర్భంలో ఈ పాట వస్తుంది. హమ్‌సఫర్ అనేది మీరు మీ జీవితంలోని ప్రేమతో ఉన్నప్పుడు మీరు పొందే చాలా సంతృప్తికరమైన అనుభూతి గురించి చెబుతుంది. అక్కడ సమస్యలు ఉండవు.. ఒకరితో ఒకరు పూర్తిగా ఉన్నట్లు భావిస్తారు.

# 'కన్నప్ప'గా విష్ణు మంచు న్యాయం చేశారు



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న రిలీజ్ కాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఎం. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో కన్నప్ప రూపొందింది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో చిత్రయూనిట్ ప్రమోషన్స్‌ను కూడా ఉవ్వెత్తున నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ మీడియాతో ఆసక్తికరమైన విషయాల్ని పంచుకున్నారు.

'మహాభారతం' సీరియల్ చాలా పెద్దది. అన్ని ఎపిసోడ్స్‌కి నేను దర్శకత్వం వహించలేదు. మరి కొంత మంది దర్శకులు కూడా ఉన్నారు. విష్ణు టీం నుంచి నాకు ఓ సారి కాల్ వచ్చింది. నాతో పాటు ఇంకా కొంత మంది కూడా ఆ సీరియల్‌కు డైరెక్ట్ చేశారు అని చెప్పాను. ఆ తరువాత చాలా రోజుల వరకు కాల్స్ ఏమీ రాలేదు. అనూప్ సింగ్ ఠాకూర్ ఆచారి అమెరికా యాత్ర సినిమాను చేశారు. ఆ టైంలో నా గురించి అనూప్,విష్ణుకి చర్చ జరిగింది. అలా నన్ను మళ్లీ అప్రోచ్ అయ్యారు.

విష్ణు నన్ను హైదరాబాద్‌కు రమ్మన్నారు. ఇక్కడకు వచ్చినప్పుడు ఓ మూడు, నాలుగు గంటలు చర్చించుకున్నాం. అప్పటి వరకు నాకు కన్నప్ప గురించి అంత పెద్దగా తెలీదు. విష్ణు ఈ కథ గురించి చెప్పిన తరువాత చాలా రీసెర్చ్ చేశాను. మళ్లీ మోహన్ బాబు గారు మరోసారి పిలిచారు. మహాభారతం సీరియల్ గురించి నాతో గంట మాట్లాడారు. అప్పుడు ఈ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చించుకున్నాం. అలా నన్ను ఈ చిత్రానికి ఫైనల్ చేశారు.

నేను ఇంత వరకు బుల్లితెరపై చేసినవన్నీ హై బడ్జెట్ ప్రాజెక్టులే. 'మహా భారతం' సీరియల్‌ను రూ. 200 కోట్లతో తీశాం. నాకు సినిమాలేమీ కొత్త కాదు. ఇది వరకు అంతర్జాతీయ సంస్థలతో కలిసి ఇంగ్లీష్ చిత్రాల్ని నిర్మించాను. నేను బుల్లితెరకు పని చేసినా, వెండితెరకు పని చేసినా ఒకే మైండ్ సెట్‌తో పని చేస్తాను.

'కన్నప్ప' కోసం ప్రతీ ఒక్కరూ అద్భుతంగా పని చేశారు. అందరూ ఎంతో అంకిత భావంతో సెట్స్ మీద వర్క్ చేశారు. వారి వల్లే నా పని చాలా ఈజీగా మారిపోయింది. అక్షయ్ సర్, మోహన్‌లాల్ సర్, ప్రభాస్ సర్, మోహన్ బాబు గారు, విష్ణు గారు, బ్రహ్మానందం గారు ఇలా అందరితో పని చేయడం మరిచిపోలేని అనుభూతి. మోహన్ బాబు ఈ వయసులోనూ ఎంతో ప్యాషనేట్‌గా పని చేశారు. నిర్మాతగా ఒకలా ఉండేవారు.. నటించేటప్పుడు ఇంకోలా అనిపించేవారు.

'కన్నప్ప' మీద ఇంత వరకు వచ్చిన చిత్రాలన్నీ చేశాను. కన్నడ, తెలుగు, హిందీలో వచ్చిన చిత్రాలన్నీ చూశాను. అన్నింటినీ గమనించాను. వారిలానే నేను కూడా న్యాయం చేయాలని అనుకున్నాను. విష్ణు గారు కన్నప్ప పాత్రకు వంద శాతం న్యాయం చేశారు. చివరి గంట అద్భుతంగా ఉంటుంది.

# డైరెక్టర్ గోపీనాథ్ రెడ్డి, యూజీ ప్రొడక్షన్స్ నెం.2 అనౌన్స్ మెంట్




రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది "సమ్మతమే" సినిమా. గోపీనాథ్ రెడ్డి దర్శకత్వంలో యూజీ ప్రొడక్షన్స్ నిర్మించిన సినిమా రిలీజై ఈ రోజుకు సరిగ్గా మూడేళ్లవుతోంది. 2022, జూన్ 24న "సమ్మతమే" ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ ప్రత్యేక సందర్భాన్ని సెలబ్రేట్ చేసుకుంటూ మూవీ టీమ్ క్రేజీ అనౌన్స్ మెంట్ ఇచ్చింది. గోపీనాథ్ రెడ్డి దర్శకత్వంలో యూజీ ప్రొడక్షన్స్ తమ సంస్థలో ప్రొడక్షన్ నెం. 2గా కొత్త చిత్రాన్ని నిర్మించబోతోంది. ఈ ప్రాజెక్ట్ కు సంబంధించిన అనౌన్స్ మెంట్ రేపు ఉదయం 11.11 నిమిషాలకు చేయబోతున్నారు. ఈ సినిమా హీరో హీరోయిన్స్, ఇతర వివరాలు రేపటి ప్రకటనలో మేకర్స్ వెల్లడించనున్నారు.

# నవీన్ చంద్ర 'షోటైం' ట్రైలర్

అనిల్ సుంకర ప్రొడ్లీ ప్రెజెంట్.. స్కై లైన్ మూవీస్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కిషోర్ గరికిపాటి నిర్మాతగా మదన్ దక్షిణామూర్తి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం షో టైం. ఈ రోజు ట్రయిలర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరుపుకుంది. నవీన్ చంద్ర హీరోగా కామాక్షి భాస్కర్ల హీరోయిన్ గా నటిస్తున్న వినూత్నమైన థ్రిల్లర్ చిత్రం జూలై 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు రంగం సిద్ధమైంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర ప్రజెంట్ చేస్తున్నారు. ట్రైలర్ చాలా ఆసక్తికరంగా సాగుతోంది. ముఖ్యంగా ఒక మర్డర్ చుట్టు అల్లుకున్న కథ అని ట్రయిలర్ చూస్తే అర్థం అవుతుంది. ఈ చిత్రం థ్రిల్ను పంచడంతో పాటు ఆద్యంతం కామెడీతో అలరించబోతుందని అర్థం అవుతుంది. ఇక కోర్ట్ రూమ్ డ్రామా, పోలీస్ ఇన్వెస్టిగేషన్ సీన్లతో ఊపిరి బిగపట్టి చూసే ఆసక్తికరమైన సన్నివేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ట్రయిలర్ విడుదల కార్యక్రమంలో అతిథులు పాల్గొని మాట్లాడారు. హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ.. చాలా మంచి సినిమా చేసినప్పుడు ఆసక్తితో పాటు ఉత్సాహం, భయం కూడా ఉంటుందన్నారు. డైరెక్టర్ మదన్ తో పని చేయడం చాలా బాగా అనిపించిందని అన్నారు. ఎడిటర్ శరత్, డీఓపీ వినోద్ శ్రమ ఎంతో ఉందన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్రతో పని చేయడం చాలా మంచి అనుభూతి అని చెప్పారు. ప్రొడక్షన్ డిజైనర్ సుప్రియ ఎంతో కష్టపడి, ఇష్టపడి పని చేశారు అన్నారు. రాజరవీంద్ర తో పని చేయడం చాలా కొత్తగా ఉందన్నారు. ఆయన కూడా చాలా కష్టపడ్డారు అని చెప్పారు. నరేష్ తో పని చేయడం కూడా చాలా బాగా అనిపించింది అన్నారు. ఆయనతో చాలా సరదగా పనిచేశామన్నారు. సినిమాలో పని చేసిన పిల్లలు కూడా చాలా బాగా చేశారు అన్నారు. ఈ సినిమాను ప్రెజెంట్ చేస్తున్న ప్రొడ్యూసర్ అనిల్ సుంకరకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# తిరుమలలో శ్రీవారి సన్నిధిలో నిర్మాత ఎన్.కె.లోహిత్



ప్రముఖ చలనచిత్ర నిర్మాత కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ నిర్మాతల్లో ఒకరైన ఎన్.కె.లోహిత్ శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమల చేరుకున్నారు. కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సినిమాలు నిర్మిస్తున్న లోహిత్, ఈ ఉదయం విఐపి బ్రేక్ సమయంలో స్వామివారి సన్నిధిలో విశేష పూజలు జరిపారు. భక్తిశ్రద్ధలతో తన మొక్కులు చెల్లించుకుని, శ్రీవారి దర్శనం పూర్తి చేసుకున్నారు. అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదమంత్రాలతో ఆయనను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు లోహిత్‌ను పట్టు వస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితో పాటు లోహిత్ సన్నిహితులు కూడా పాల్గొన్నారు. స్వామివారి దర్శనం తనకు అపార ఆధ్యాత్మిక శాంతిని, ఆనందాన్ని కలిగించిందని లోహిత్ తెలిపారు. తన రాబోయే చిత్ర ప్రాజెక్టుల విజయం కోసం స్వామి ఆశీస్సులు కోరినట్లు సమాచారం. తిరుమల దర్శనం తన జీవితంలో మరపురాని క్షణంగా నిలిచిపోతుందని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన సినీ ప్రస్థానంలో శ్రీవారి కృపతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.